నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక


**మంచిమాట**
బాధ కలిగినా, సంతోషం కలిగినా మనల్ని మనం కౌగిలించుకోలేం, మన భుజాలమీదపడి మనం ఏడవనూలేం. ఏ ఫీలింగ్స్‌కి అయినా 'మన' అనేవారు ఉండాలి. అందుకే ఆత్మీయుల్ని ఎప్పుడూ దూరం చేసుకోకూడదు.

**విలేకరులు కావలెను**
ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.
సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 28 సంచిక : 81 మంగళవారం, డిసెంబర్ 16, 2025 , పేజీలు - 12 వెల : 2/-

# జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోడీ

- ఘనంగా స్వాగతించిన భారత సంతతి ప్రజలు



**అమ్మాన్,డిసెంబర్ 15 :** భారతీయ సంతతి భారత్-జోర్డాన్ సంబంధాలకు గణనీయమైన కృషి చేస్తున్నారని భారత ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ప్రధాని మోదీకి జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో భారతీయ సంతతి నుంచి అపూర్వ స్వాగతం లభించింది. మూడు దేశాల పర్యటనలో భాగంగా సోమవారం మొదటి జోర్డాన్‌కు చేరుకున్న ప్రధాని మోదీని హోటల్ వద్ద జోర్డాన్ లోని భారత సంతతికి చెందిన వారు భారత జాతీయ జెండాను చేతబట్టి ప్రధాని మోదీకి నమస్కరించి స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాని వారిని ప్రేమతో పలుకరించారు. యోగ క్షేమాలు అడిగి మిగతా2లో...




# బిజెపి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్

పార్టీ కార్యాలయంలో బాధ్యత స్వీకరణ


**న్యూఢిల్లీ,డిసెంబర్ 15 :** బీజేపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన బీహార్ మంత్రి నితిన్ నబిన్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఇతర పార్టీ మిగతా2లో...

# ముగిసిన మూడోదశ పోలింగ్ ప్రచారం

**17న పోలింగ్... మూడ్రోజులపాటు మద్యం బంద్**

**ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్**

**హైదరాబాద్,డిసెంబర్ 15 :** రాష్ట్రంలో తుది విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగిసింది. సోమవారం సాయంత్రంతో ప్రచారం ముగియగా, బుధవారం ఎన్నికలు జరుగనున్నాయి. డిసెంబర్ 11న తొలి విడత, 14న రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరిగాయి. తుది విడత ఎన్నికలు డిసెంబర్ 17న జరగనున్నాయి. దీంతో అభ్యర్థుల ఎన్నికల ప్రచారం సోమవారం ముగిసింది. ఇన్ని రోజులు గ్రామాల్లో హోరెత్తించిన మైకులు మూగబోయ్యాయి. డిసెంబర్ 17న 182 మండలాలు 4157 గ్రామ పంచాయతీలు,28, 406 వార్డుల్లో పోలింగ్ జరగనుంది. తుది విడతలో 394 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. తుది విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 53 లక్షల 6వేల 401 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకో నున్నారు. ఇందులో 26 లక్షల 1861 పురుష




ఓటర్లు, 27 లక్షల 4 వేల 394 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలానే146 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. తుది విడత పంచాయతీ ఎన్నికల కోసం 36 వేల 483 పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఎన్నికలు జరుగనున్న గ్రామాల్లో సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి బుధవారం సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తుది విడత మిగతా2లో...




# ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా మంత్రి నారా లోకేష్

**పలువురు కేంద్ర మంత్రులను కలిసిన మంత్రి**

**అశ్వినీ వైష్ణవ్‌తో భేటీలో ఎఐ సెంటర్ ఏర్పాటుపై చర్చ**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 15 :** ఢిల్లీ పర్యటనలో మంత్రి నారా లోకేష్ బిజీబిజీగా ఉన్నారు. పలువురు కేంద్రమంత్రులను కలుస్తూ రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చిస్తున్నారు. అలాగే కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. వివిధ ప్రాజెక్టులపై చర్చించారు. ఏపీలో నైపుణ్య గణనకు సహకారం అందించాలని కేంద్రమంత్రిని కోరారు. రాష్ట్రంలో నైపుణ్య గణన కోసం అత్యాధునిక ఏఐ టెక్నాలజీతో మిగతా2లో...

# ఓట్ చోరీ వ్యవహారం కాంగ్రెస్‌దే




# గాయకుడు బాలు అందరివాడు

**● మన తెలుగవాడు కావడం గర్వకారణం ● స్వరసరస్వతిని స్మరించుకోవడం అదృష్టం ● బాలు విగ్రహావిష్కరణలో వెంకయ్యనాయుడు**



**హైదరాబాద్,డిసెంబర్ 15 :** ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో ఆనందదాయకమని, బాలును అభిమానింగా గౌరవించుకోవడం తెలుగువారిగా మనకంతా గర్వకారణమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. రవీంద్ర భారతి ప్రాంగణంలో ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి శ్రీధర్ బాబు, వివిధ రంగాలకు మిగతా2లో...




# ఉపాధిహామీని దెబ్బతీసే కుట్ర

- పేదలను, రాష్ట్రాలను వంచిస్తున్న కేంద్రం
- కొత్త చట్టాన్ని వెంటనే ఉపసంహరించాలి: సీతక్క

**హైదరాబాద్,డిసెంబర్ 15 :** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మిగతా2లో...

# జీహెచ్‌ఎంసీలో డివిజన్ల పెంపుపై సవాలు

**● హైకోర్టులో రాంనగర్ వాసి పిటిషన్ ● నేడు విచారణ జరపనున్న హైకోర్టు**



**హైదరాబాద్,డిసెంబర్ 15 :** జీహెచ్‌ఎంసీలో డివిజన్ల పెంపును సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైదరాబాద్‌లోని రాంనగర్‌కు చెందిన వినయ్ కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. దీన్ని అత్యవసరంగా విచారించాలని న్యాయస్థానాన్ని విజ్ఞప్తి చేశారు. డివిజన్ల పునర్విభజనలో అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని వినయ్‌కుమార్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. రాంనగర్ డివిజన్‌పై తన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణను జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి ధర్మాసనం మంగళశారం వాయిదా వేసింది. ఇదిలా ఉంటే.. జీహెచ్‌ఎంసీ మిగతా2లో...



# కొత్త సర్పంచ్‌లను ఇబ్బంది పెడితే సహించం


**వారికి అండగా జిల్లాల్లో ప్రత్యేక న్యాయ విభాగం ఏర్పాటు**

**నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో కెటిఆర్**

**రాజన్నసిరిసిల్ల,డిసెంబర్ 15 :** రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని, వారి రక్షణ కోసం ప్రతి జిల్లాలో బీఆర్‌ఎస్ పార్టీ తరపున ప్రత్యేక న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి గెలుపొందిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులను అభినందిస్తూ, వారికి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్‌ఎస్ మద్దతుదారులు మిగతా2లో...

# ఉత్తరాదిలో పెరిగిన చలి

**- ఢిల్లీలో పొగమంచుతో విమానాల ఆలస్యం**



**న్యూఢిల్లీ,డిసెంబర్ 15 :** ఉత్తర భారతదేశాన్ని చలి గడగడలాడిస్తుంది. రాజధాని ఢిల్లీని పొగమంచు కప్పేసింది. దీంతో విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఢిల్లీ సహా పంజాబ్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఉత్తర్ ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పడిపోవడంతో విపరీతమైన పొంగ మంచు కమ్ముకోవడంతో చలి తీవ్రత పెరిగిపోయింది. ఉదయం పూట హైవే పై దట్టంగా పొగమంచు కమ్ముకోవడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని. దీంతో వాహనదారులు ఎంతో ఇబ్బందిపడుతున్నారు. ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో పొగమంచి విపరీతంగా కమ్మేసింది. దీంతో విమాన, రైలు రాకపోకలపై ప్రభావం పడింది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ ఒకేసారి 100కు మిగతా2లో...

## ముగిసిన మూడోదశ పోలింగ్ ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామ పంచాయతీ పోలింగ్ జరగనుంది. 2గంటల నుంచి కౌంటింగ్ జరిగిప ఫలితాలు ప్రకటిస్తారు. ఇక రెండో విడత పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ దుమ్మురేపింది. మొత్తం 4,333 స్థానాల్లో సగాని కంటే ఎక్కువ గెలిచి ఆధిక్యాన్ని చాటారు. సిద్దిపేట, కుమురం భీం, జనగామ, నిర్మల్ జిల్లాల మినహా మిగిలిన జిల్లాల్లో కాంగ్రెస్ బలపరిచిన వారే మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్నారు. తొలి విడత మాదిరిగానే రెండో విడతలోనూ ప్రతిపక్ష బీఆర్ఎస్ గట్టి పోటీ ఇచ్చి రెండో స్థానంలో నిలిచింది. బీజేపీ మద్దతుదారులకు నిర్మల్ జిల్లాలో మెజారిటీ స్థానాలు వచ్చాయి. మూడో విడతలో మొత్తం 394 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. పోలింగ్‌ను దృష్టిలో ఉంచుకుని, పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే..

ఇప్పటి వరకు జరిగిన రెండు విడతల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతోంది. రెండో స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయాలు సాధిస్తుండగా.. మూడో స్థానంలో బీజేపీ అభ్యర్థులు గెలుపొందుతున్నారు. అంతేకాకుండా.. కొన్ని కొన్ని చోట్ల ఓట్లు సమంగా రావడంతో అభ్యర్థులు చివరకు టాస్ తో విజయం సాధిస్తున్నారు.

## జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపుపై సవాలు

(మొదటి పేజీ తరువాయి)

డివిజన్ల విభజన అశాస్త్రీయంగా జరిగిందని ఆరోపిస్తూ కమిషనర్‌కు బీఆర్ఎస్ వినతి పత్రం అందజేశారు. వార్డుల విభజనను పునఃపరిశీలించాలని కోరారు. జీహెచ్ఎంసీలో డివిజన్ల పునర్విభజనకు ఆదేశాలిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నగరాన్ని 300 డివిజన్లుగా విభజించారు. ఆయా డివిజన్లకు హద్దులను ప్రకటిస్తూ కొన్నిరోజుల క్రితం ప్రభుత్వం గెజిట్ ప్రచురించింది. గతంలోని డివిజన్లతో పోలిస్తే పాత జీహెచ్ఎంసీలోని డివిజన్ల సంఖ్య దాదాపు రెట్టింపయ్యింది. దీంతో జీహెచ్ఎంసీలో పునర్విభజన ప్రక్రియపై అభ్యంతరాలు పోటెత్తుతున్నాయి. అధికార పార్టీ నేతల నుంచి విపక్షాలు, కాలనీ సంఘాలు, స్థానికులు ఇలా అన్ని వర్గాలు తీవ్రంగా సర్కారును తీరును ఎండగడుతున్నాయి. వార్డులోని ఓటర్ల సంఖ్య, భౌగోళిక స్వరూపం, సరిహద్దులను సమన్వయం చేసుకుని చేపట్టాల్సిన వార్డుల విభజనలో శాస్త్రీయత ఏ మాత్రం పాటించలేదంటూ భగ్గుమంటున్నాయి. 300 వార్డులను విభజించిన అధికారులు గందరగోళ పరిస్థితుల్లోకి తీసుకువచ్చారని, ఇంత హడావుడిగా విలీనం, వికేంద్రీకరణ ప్రక్రియను చేపట్టాల్సిన అవసరం ఏం వచ్చిందంటూ మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే డీలిమిటేషన్ పై అభ్యంతరాలు, సలహాల స్వీకరణ వారం వ్యవధి గడువు తుది దశకు చేరింది. బీఆర్ఎస్, ఎంఐఎం ఎమ్మెల్యేలు, బీజేపీ కార్పొరేటర్లు పెద్ద ఎత్తున పునర్విభజన జరుగుతున్న తీరుపై విమర్శించారు. రెండు రోజుల్లో అభ్యంతరాల గడువు ముగియనున్నది. ఇప్పటి వరకు 1328 మంది అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ప్రధానంగా అభ్యంతరాలను 25 వేల ఓటర్లకు మించకుండా వార్డులను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న వార్డుల పేర్లను మార్చాలని అభ్యంతరాలను వ్యక్తం చేస్తుండడం గమనార్హం. జీహెచ్ఎంసీలోకి 27 పట్టణ స్థానిక సంస్థల విలీనం, వార్డుల డీలిమిటేషన్ పై ఈ నెల 16న జరగనున్న కౌన్సిల్‌లో బలంగా గళం విన్పించేందుకు బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు సిద్ధమయ్యారు.. వార్డుల పునర్విభజనపై జీహెచ్ఎంసీ అభ్యంతరాలు, సలహాలు స్వీకరిస్తుండగా, ఇప్పటికే పలువురు మేయర్‌ను కలిసి పునర్విభజన అశాస్త్రీయంగా, ఒక వర్గానికి రాజకీయ ప్రయోజనాన్ని చేకూర్చేలా జరుగుతున్నదని ఆరోపించారు. ఈ క్రమంలోనే కౌన్సిల్ సమావేశంలో కూడా పునర్విభజనపై నిరసనలు చేపట్టేందుకు సిద్ధమైన వేళ మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశం సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## ఉపాధిహామీని దెబ్బతీసే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. పథకం పేరునే కాకుండా దాని ఆత్మను, అమలు విధానాన్ని మార్చేలా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్రం తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలన్న మహాత్మాగాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలను ఆమె తప్పుబట్టారు. కేంద్ర విధానం పేదలను, రాష్ట్రాలను శిక్షించే విధంగా ఉందని ఆక్షేపించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును ' వికసిత్ భారత్- గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్' గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లును ఆమె తప్పుబట్టారు. గతంలో వంద శాతం నిధులు వెచ్చించి.. పథకాన్ని అమలు చేసిన కేంద్రం ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయమని మంత్రి సీతక్క అన్నారు. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపే నిర్ణయమని, కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని విమర్శించారు. పథకం పేరు నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా గాంధీజీ ఆలోచనలు, విలువల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని సీతక్క ఆరోపించారు.

## గాయకుడు బాలు అందరివాడు

(మొదటి పేజీ తరువాయి)

చెందిన ప్రముఖులతోపాటు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు హాజరయ్యారు. అనంతరం రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లా డుతూ.. భావితరాల కోసమే రవీంద్రభారతి లో బాల సుబ్రహ్మణ్యం విగ్రహం ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. స్వర సార్వభౌమత్వానికి బాల సుబ్రహ్మణ్యం నిలువెత్తు నిదర్శనమని అభివర్ణించారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. నెల్లూరులోని తన ఇంటిని వేద పాఠశాలకు బాలు ఇచ్చేశారని గుర్తు చేశారు. బాలు మన మధ్య లేకున్నా.. పాట రూపంలో మనతోనే ఉన్నారని చెప్పారు. ప్రతిఒక్కరి మనస్సులో బాలసుబ్రహ్మణ్యం చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. తన తండ్రి, ప్రముఖ గాయకుడు బాల సుబ్రహ్మణ్యం రాజకీయాలకు అతీతంగా ఉండేవారని ఎస్పీ చరణ్ (ఉాఖ అఠజీసజీని) గుర్తుచేసుకున్నారు. ఆయనకు అందరూ ఒకటే అని పేర్కొన్నారు. రవీంద్ర భారతి ఆవరణలో ఎస్పీ బాలు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో చరణ్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం, తెలుగు ప్రజలు, బాలు విగ్రహం ఏర్పాటుకు నాలుగేళ్లుగా కృషి చేసిన బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి అందరితో ఎంత స్నేహపూర్వకంగా ఉండేవారన్న దానికి ఈ కార్యక్రమం ఓ నిదర్శనమన్నారు.మరోవైపు.. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడాన్ని తెలంగాణ వాదులు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో పాటు ఉద్యమకారుడు పృథ్వీరాజ్ తీవ్రంగా వ్యతిరేకించారు. విగ్రహ ఆవిష్కరణ సమయంలో నిరసన తెలిపే ందుకు సిద్ధమైన తెలంగాణ వాదులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. రవీంద్ర భారతితో పాటు ఆ పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరించారు.

## ఉత్తరాదిలో పెరిగిన చలి

(మొదటి పేజీ తరువాయి)

పైగా విమానాలను రద్దు చేసినట్లు తెలుస్తుంది. అంతేకాదు 300 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు సమాచారం. మరోవైపు పొగమంచు కారణంగా సుమారు వంద రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఢిల్లీలో పొగమంచు పరిస్థిసి నేపథ్యంలో ఢిల్లీ ఎయిర్ పోర్ట్ ప్రయాణికులకు కీలక సూచన జారీ చేసింది. ప్రయాణికులు ఎప్పటికప్పుడు తమ విమానాల స్టేటస్ చెక్ చేసుకోవాలని తెలిపింది. ఎయిర్‌లైన్ సిబ్బంది వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని, ఢిల్లీ విమానాశ్రయ ఆధికారులతో సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపింది. భద్రతా ప్రోటోకాల్ కు అనుగుణంగా పనిచేస్తున్నాయని ఎయిర్‌లైన్స్ పేర్కొంది. మరోవైపు ఇండిగో, ఎయిర్ ఇండియా వాతావరణ పరిస్థితిలు దృష్ట్యా పలు విమానాలు రద్దు కాగా, మరికొన్ని విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని తెలిపింది. విమానాల స్టేటస్ గురించి తెలుసుకోవాలంటే వెబ్ సైట్స్ కి వెళ్లి చెక్ చేసుకోవాల్సిందిగా సూచించింది.

## కొత్త సర్పంచ్‌లను ఇబ్బంది పెడితే సహించం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడవద్దని కేటీఆర్ భరోసా ఇచ్చారు. 'మిమ్మల్ని సస్పెండ్ చేస్తాం, ఇబ్బంది పెడతాం అని ఎవరైనా అధికారులు గానీ, పాలకపక్ష నేతలు గానీ బెదిరిస్తే ఒక్క క్షణం కూడా ఆలోచించకండి. వెంటనే పార్టీని సంప్రదించండి. మీ కోసం ప్రతి జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. అరగంటలో పార్టీ యంత్రాంగం మీకు అండగా నిలుస్తుంది, కోర్టు ద్వారా మన హక్కుల కోసం కొట్లాడుదాం' అని కేటీఆర్ స్పష్టం చేశారు. రాజ్యాంగ బద్ధంగా గ్రామాలకు రావాల్సిన కమిషన్ నిధులను ఎవరూ ఆపలేరని, ఆ నిధులు సాధించుకునే బాధ్యత తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు. కేవలం రెండేళ్ల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. రైతుబంధు, రుణమాఫీ, పెన్షన్లు, మహిళలకు తులం బంగారం వంటి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 40 నుండి 70 శాతం స్థానాల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు గెలవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. సూర్యాపేట జిల్లాలో మల్లయ్య యాదవ్ హత్య, తిప్పర్తిలో కిడ్నాప్ వంటి ఘటనలను ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం చేసిన ప్రజల వ్యతిరేకత నుంచి కాంగ్రెస్‌ని కాపాడలేకపోయారని కేటీఆర్ అన్నారు. మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలకు బెదరకుండా భయపడకుండా ప్రజలు మా పార్టీ నేతలు నిలబడ్డారని.. అందుకే అత్యధిక స్థానాల్లో ప్రతిపక్షంలో ఉన్న మా పార్టీని గెలిపించారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల నెలకొన్న తీవ్రమైన అసంతృప్తికి వ్యతిరేకతకు పంచాయతీరాజ్ ఎన్నికల ఫలితాలు నిదర్శనం అన్నారు.సర్పంచులు కేవలం పదవులను అలంకారప్రాయంగా కాకుండా, గ్రామ అభివృద్ధికి సాధనంగా వాడుకోవాలని కేటీఆర్ సూచించారు. సూర్యాపేట జిల్లాలోని 'ఏపూర్' గ్రామాన్ని ఉదాహరణగా తీసుకుంటూ.. అక్కడ చెక్ డ్యాంలు, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం వంటి నిర్మాణాలతో ఆ గ్రామం దేశంలోనే ఉత్తమ పంచాయతీగా అవార్డు పొందిందని గుర్తుచేశారు. ఐదేళ్ల తర్వాత ప్రజలు మనల్ని గుర్తుపెట్టుకోవాలంటే, మనం చేసిన పనే మనకు శ్రీరామరక్ష అని హితవు పలికారు. పల్లె ప్రగతి ద్వారా ప్రతి ఊరిలో నర్సరీ, డంప్ యార్డ్, ట్రాక్టర్, వైకుంఠధామం వంటివి ఏర్పాటు చేసి గ్రామాల రూపురేఖలు మార్చామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తయిన వెంటనే, గెలిచిన సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు పంచాయతీ రాజ్ చట్టం, విధులు, హక్కులపై అవగాహన కల్పించేందుకు నిపుణులతో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహిస్తామని కేటీఆర్ వెల్లడించారు. మిగిలిన విడత ఎన్నికల్లోనూ పార్టీ శ్రేణులు కష్టపడి గులాబీ జెండా ఎగురవేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. దేశ జనాభాలో కేవలం 3 శాతం ఉన్న తెలంగాణ, కేంద్రం ప్రకటించిన ఉత్తమ పంచాయతీ అవార్డుల్లో 30 శాతం కైవసం చేసుకుందని, ఇది కేసీఆర్ పాలన దక్షతకు నిదర్శనమని కేటీఆర్ పేర్కొన్నారు.

## జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

తెలుసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ డిసెంబర్ 15 నుంచి 18 వరకు జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ మూడు దేశాల్లో పర్యటిస్తారు. ఈ పర్యటన ద్వారా ఆయా దేశాలతో పురాతన సంస్కృతిక సంబంధాలతో పాటు ఆధునిక ద్వైపాక్షిక భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేయాలన్నది ప్రధాని పర్యటన ప్రధాన లక్ష్యం. ప్రధాని మోదీ.. జోర్డాన్ సందర్శన భారత్-జోర్డాన్ దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుతోంది. ఈ పర్యటనలో ప్రధాని మోదీ.. జోర్డాన్ రాజు అబ్దుల్లా ఎఎ ఇబ్న్ అల్ హుస్సేన్, ఆ దేశ ప్రధాని జాఫర్ హసన్‌లతో భేటీ కానున్నారు. జోర్డాన్ పర్యటన ప్రధాని మోదీ ఇథియోపియా, ఒమన్ దేశాల్లో పర్యటిస్తారు.

## బిజెపి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్

(మొదటి పేజీ తరువాయి)

నాయకుల సమక్షంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. బీజేపీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్న తర్వాత నితిన్ నబిన్‌కు ఘన స్వాగతం లభించింది. అమిత్ షా, నడ్డా, పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, రవిశంకర్ ప్రసాద్, ఢిల్లీ సీఎం రేఖ గుప్తా సహా వివిధ నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం చెప్పారు. అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి నబిన్ మాట్లాడుతూ.. నాలాంటి చిన్న కార్యకర్తకు పార్టీ చాలా పెద్ద బాధ్యత అప్పగించిందన్నారు. కార్యకర్తల నిబద్ధత, కృషిని పార్టీ గుర్తిస్తుందనడానికి ఇదే నిదర్శమని చెప్పారు. దివంగత నవీన్ కిశోర్ ప్రసాద్ సిన్హా కొడుకే నితిన్ నబీన్. కాయస్త కమ్యూనిటీకి చెందిన ఆయన.. ఇప్పటివరకూ ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2006లో ఆయన తండ్రి నవీన్ కిశోర్ మరణంతో పాట్నా వెస్ట్ అసెంబ్లీ సీటుకు ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికకు బీజేపీ అధిష్టానం నితిన్‌ను నిలబెట్టింది. అప్పటి నుంచి గత రెండు దశాబ్దాల్లో ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇటీవల ముగిసిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం బంకీపూర్ నియోజకవర్గానికి ఆయన ప్రాతినిధ్యం వహిస్తోన్న నబిన్ బీహార్ ప్రజా పనుల శాఖ మంత్రిగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలోనే బీజేపీ పార్లమెంటరీ బోర్డు పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్?గా నితిన్ నబిన్?ను నియమించింది. త్వరలోనే బీజేపీ జాతీయ అధ్యక్షుడిగానూ ఆయనకు బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉన్నట్లు బీజేపీ వర్గాల సమాచారం.

## ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా మంత్రి నారా లోకేష్

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించిన నైపుణ్యం పోర్టల్ గురించి కేంద్రమంత్రికి వివరించారు. మంగళగిరిలో నిర్వహించిన పైలెట్ ప్రాజెక్ట్, అందులో ఎదుర్కొన్న సమస్యలు అధిగమించడానికి ఏఐ ఆధారిత ఇంటర్వ్యూ విధానం తీసుకొచ్చామని తెలిపారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే నైపుణ్య గణనకు కేంద్ర సహాయం కావాలని లోకేష్ కోరారు. దీనిపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. అలాగే రాష్ట్రంలో యువ పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక వ్యవస్థాపకులకు అద్భుతమైన వేదికగా ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు ఓ।తిబిజ స్టార్టప్ హబ్ మద్దతుగా నిలవాలని కేంద్రమంత్రిని విజ్ఞప్తి చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుకు సహకారం అందించాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మిషన్ కింద రాష్ట్రంలో ఏఐ విస్తృతి వేగవంతానికి మద్దతుగా నిలవాలని కేంద్రమంత్రిని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్ వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎంపీలు ఉన్నారు. అలాగే కేంద్రమంత్రి జయంత్ చౌదరితో ఆయన భేటీ అయ్యారు. విశాఖలో జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ ఏర్పాటు చేయాలని కోరారు. అంతకుముందు తెదేపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఎంపీలతో లోకేశ్ సమావేశమయ్యారు.

## ఓట్ చోరీ వ్యవహారం కాంగ్రెస్‌దే

- ఇండియా కటమికి దానితో సంబంధం లేదు
- కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్య

**శ్రీనగర్,డిసెంబర్ 15 :** ఓట్ల చోరీ ఆరోపణలతో విపక్ష పార్టీలు కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దీన్ని ప్రధాన అస్త్రంగా మలచుకున్నారు. ఈ క్రమంలోనే ప్రతిపక్ష 'ఇండియా' కూటమిలోని ఎన్‌సీ నేత, జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. ఓట్ల చోరీ అంశాన్ని కాంగ్రెస్ లేవనెత్తుతోందని, దీనికి 'ఇండియా' కూటమికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఆరోపిస్తున్న ఓట్ల చోరీ, ఎన్నికల్లో అక్రమాలపై సీఎం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. ఇండియా కూటమికి ఈ వ్యవహా రంతో ఎటువంటి సంబంధం లేదు. ప్రతి పార్టీకి తన సొంత అజెండాను నిర్దేశిరచుకునే స్వేచ్ఛ ఉంది. ఓట్ల చోరీ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లను హస్తం పార్టీ తన ప్రధాన అంశాలుగా చేసుకుంది. ఏం చేయాలో వాళ్లకి మనం చెప్పలేం కదా అని అన్నారు. ఈ అంశంపై కాంగ్రెస్ దిల్లీలో 'ఓట్ చోర్... గద్దీ ఛోడ్' బహిరంగ సభ నిర్వహించిన మరుసటి రోజే ఆయన స్పందించారు.'ఇండియా' కూటమి పరిస్థితి వెంటిలేటర్‌పై ఉన్నట్లుందని ఒమర్ అబ్దుల్లా ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. బిహార్ ఎన్నికల విషయంలో విపక్ష కూటమి పట్టింపు లేనట్లుగా వ్యవహరించిందని ఆరోపించారు. మరోవైపు.. దిల్లీ సభలో రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ.. కేంద్రం లోని మోదీ సర్కారును గద్దె దించేందుకు కాంగ్రెస్ కంకణం కట్టుకుందని, సత్యం.. అహింసా మార్గ ంలోనే దానిని సాధిస్తామన్నారు. భాజపా కోసం ఎన్నికల సంఘం పనిచేస్తోందని ఆరోపించారు.

## బిజెపి నుంచి కూతురు సర్పంచ్

### - బిఆర్ఎస్ నుంచి తండ్రి ఉప సర్పంచ్




**జనగామ,డిసెంబర్ 15 (:** రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో పలు ఆసక్తికర ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా జనగామ జిల్లా వెంకిర్యాల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. వెంకిర్యాలలో బీజేపీ బలపరిచిన గొల్లపల్లి అలేఖ్య సర్పంచ్‌గా విజయం సాధించగా, ఆమె తండ్రి గొల్లపల్లి పర్శయ్య ఉప సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఉప సర్పంచ్ ఎన్నికల్లో వార్డు సభ్యులు బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు సమానంగా మద్దతు పలక డంతో సర్పంచ్ అలేఖ్య తన ఓటును బీఆర్ఎస్ మద్దతుదారుడైన తన తండ్రి గొల్లపల్లి పర్శయ్యకు వేయడంతో బీఆర్ఎస్ ఉప సర్పంచ్‌గా తండ్రి, సర్పంచ్‌గా కుమారై గెలుపొందడం విశేషం.

## మేడిపల్లి ఒపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ వద్ద పులి సంచారం




**చర్చ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక ప్రతినిధి:** పెద్దపల్లి జిల్లా సింగరేణి సంస్థ మూసివేసిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ సమీపంలో పులి సంచరిస్తున్నట్లు పెద్దపల్లి ఫారెస్ట్ అధికారులు నిర్ధారించారు. ఈ మేరకు పెద్దపల్లి ఫారెస్ట్ ఆఫీసర్ శివయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ప్రాజెక్టు పరిసరాలతో పాటు గోదావరి నది తీరప్రాంతంతో పాటు, లింగాపూర్ గ్రామ పరిసరాలలో పులి అడుగు జాడల కోసం తనిఖీలు నిర్వహించారు. మంచిర్యాల మీదుగా పెద్దపల్లి జిల్లా సింగరేణి మేడిపల్లి ప్రాజెక్టు గోదావరి నది సమీపంలో పులి సంచరించిన అడుగులను అధికారులు గుర్తించారు. దీంతో పులి సంచరించిన ప్రాంతాలను ఫారెస్ట్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఆదిలాబాద్ తడోబా అడవుల నుంచి గత వారం రోజుల నుంచి పెద్దపులి, మంచిర్యాల మీదుగా రామగుండం పారిశ్రామిక ప్రాంతం చేరినట్లు, అనంతరం పెద్దపల్లి, మంథని, భూపాలపల్లి వైపు పులి వెళ్లే అవకాశం ఉందని జిల్లా ఫారెస్ట్ అధికారి శివయ్య తెలిపారు. గోదావరి తీరప్రాంతం, పరిసర ప్రాంతాలలో ఉన్న రైతులు, గ్రామస్తులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. గ్రామస్థులు ఒంటరిగా వెళ్లకుండా గుంపులుగా వెళ్లాలని ఆయన సూచించారు.

## సత్తుపల్లి నుంచి శబరిమలైకు సైకిల్ యాత్ర



**చర్చ, సత్తుపల్లి:** 41 రోజులు అయ్యప్ప స్వామి దీక్ష ను అత్యంత నిష్టాభరిష్టలతో పూర్తి చేసి, సత్తుపల్లి నుంచి శబరిమలై వరకు సైకిల్ పై యాత్ర చేయడం పరిసర ప్రాంత ప్రజలను ఆకర్షించింది. పట్టణానికి చెందిన బేతిని శేషగిరిరావు ఇప్పటికే 5 సార్లు సైకిల్ యాత్ర చేసి 6 వ సారి సోమవారం అయ్యప్ప స్వామి గుడిలో ఇరుముడి ధరించి తనతో పాటు మొండ్రు క్రాంతి కుమార్ తో కలిసి సైకిల్ యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతోనే ఆరోసారి కూడా సైకిల్ యాత్రను ప్రారంభించినట్లు తెలిపారు. ఎన్ని విఘ్నాలు ఎదురైనా నిర్విఘ్నంగా ఆరవ సారి సైకిల్ యాత్రను చేపడుతున్నట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హరి హరాత్మజ అయ్యప్ప స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు నిర్వహకులు ద్రోణం రాజు మల్లిఖార్జున శర్మ, బొంతు శ్రీను, క్రాంతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా

- వేంసూర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఫక్రుద్దీన్




**చర్చ, సత్తుపల్లి :** ఖమ్మం జిల్లా వేంసూరు మండలం వేంసూరు గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న ఫక్రుద్దీన్ తనదైన శైలిలో ప్రచారంలో ముందుకు దూసుకు వెళుతున్నారు. తన రాజకీయ గురువులైన మట్ట దయానంద్, రాగమయి దంపతుల ఆశీస్సులతో వేంస ూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేసే అవకాశం కలిగిందని, వేంసూ రులో సామాన్య పౌరుడిగా ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ దగ్గర నుండి సుమారు రెండున్నర కోట్ల నిధులు వచ్చానని గ్రామాభివృద్ధికి తీసుకు వచ్చానని, ఇప్పుడు సర్పంచిగా గెలిపిస్తే గ్రామంలో ఏ విధమైన టువంటి గ్రామంలో ఏ విధమైనటువంటి చూపకుండా పక్షపాతం చూపకుండా గ్రామ అభివృద్ధికి పాటుపడతానని, అలానే వేంసూర్ గ్రామ పంచాయతీని రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని, ఓటర్లను వేడు కొంటూ ప్రచారంలో ముందుకు దూసుకు వెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నా యకులు, కార్యకర్తలు, మైనార్టీ నాయకులు, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న బేతుపల్లి సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి...




**చర్చ, సత్తుపల్లి :** సత్తుపల్లి మండలం బేతపల్లి గ్రామపంచాయతీ పరిధిలో స్వతంత్ర అభ్యర్థిగా దొడ్డ రాజేంద్రప్రసాద్ ( అమ్ములు) ప్రచారంలో దూసుకు పోతు న్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రజాభిమానంతో, ప్రజా ఆశీస్సులతో బేతుపల్లి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తూ స్వతంత్రులుగా 12 మంది వార్డు సభ్యులను పోటీలో నిలిపి,గ్రామంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని ప్రజలకు ఏ కష్టం వచ్చినా తీర్చడానికి ముందుండి నడుస్తానని పార్టీ గుర్తులు కాకుండా పనిచేసే తమకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడుగుతూ తనదైన శైలిలో ప్రచారంలో ఓటర్లను ఆకర్షిస్తాలను ఆకర్షిస్తూ ముందుకు సాగుతున్నారు.

## స్వేచ్ఛాయుత పోలింగ్‌కు ప్రజల సహకరించాలి పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి వెల్లడి



**చర్చ,పెద్దపల్లి:** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి రూరల్ పరిధిలోని రాఘవాపూర్, అప్పన్నపేట, పెద్ద కల్వల, సుల్తానాబాద్ మండలం, ఎలిగేడు మరియు పోత్కపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను పరిశీలించి, పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలతో మాట్లాడి శాంతి యుత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని కోరారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకారించాలని ప్రజాప్రతినిధి లు, ప్రజలను కోరారు. పోలింగ్ రోజున ప్రతి ఒక్కరు స్వేచ్చగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్, ఎన్నికల అధికారులకు పూర్తి సహకారం అందించాలన్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంతంగా సాగేందుకు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులుగా చేరడం, గొడవలు సృష్టించడం , ఓటర్లను భయపెట్టడం, ప్రభావితం చేయడం లేదా ఓటు హక్కును అడ్డుకోవడం నేరమని అలాంటి చర్యలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ శ్రీ జి. కృష్ణ, సీఐ శ్రీ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు

- 5 గురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడటంపై నిషేధం
- కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని 5 మండలాల్లో నిషేధాజ్ఞలు అమలు

**చర్చ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక ప్రతినిధి:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 17న జరగనున్న మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతిభద్రతల పరిరక్షణ మరియు ఎన్నికల ప్రశాంత నిర్వహణ కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని వీణవంక , ఈల్లందకుంట , జమ్మికుంట , హుజురాబాద్, సైదాపూర్ మండలాల పరిధిలో ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయన్నారు. ఈ మండలాల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం లేదా సమావేశం కావడం పూర్తిగా నిషేధించబడినట్లు సీపీ తెలిపారు. ఈ ఉత్తర్వులు నేటి సోమవారం సాయంత్రం 5:00 గంటల నుండి తేదీ: 17-12-2025 బుధవారం రాత్రి 11:59 గంటల వరకు అమలులో ఉంటాయని, ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు: 5 గురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడటంపై నిషేధం

- కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని 5 మండలాల్లో నిషేధాజ్ఞలు అమలు



**చర్చ:- కరీంనగర్ :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 17, 2025న బుధవారంనాడు జరగనున్న మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, శాంతిభద్రతల పరిరక్షణ మరియు ఎన్నికల ప్రశాంత నిర్వహణ కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం, ఐ.పి.ఎస్., భారతీయ నాగరిక్ సురక్ష సంహిత లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని వీణవంక , ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్ మరియు వి. సైదాపూర్ ఐదు మండలాల పరిధిలో ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయి. ఈ మండలాల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడటం లేదా సమావేశం కావడం పూర్తిగా నిషేధించబడింది.

ఈ ఉత్తర్వులు 15-12-2025 సోమవారం సాయంత్రం 5:00 గంటల (17:00 నుండి తేదీ: 17-12-2025 బుధవారం రాత్రి 11:59 గంటల వరకు అమలులో ఉంటాయి.

ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## కిసాన్ నగర్ లో రోడ్లు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని బిజెపి నేత సోమిడి వేణు ప్రసాద్ "పొర్లు దండాలు "

- మూడో డివిజన్లోని సమస్యలు పరిష్కరించాలని ఎన్నోమార్లు వినతిపత్రం ఇచ్చిన చలనం లేదు..
- మా కిసాన్ నగర్ అభివృద్ధి లో వెనుకబడిపోయింది.
- తక్షణం రోడ్లు మురికి కాలువల సమస్య పరిష్కరించాలి...
- బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్...




**చర్చ :- కరీంనగర్ :** కరీంనగర్ స్మార్ట్ సిటీ పరిధిలోని మూడో డివిజన్ కిసాన్ నగర్ ప్రాంత అభివృద్ధి కోసం, డివిజన్ పరిధిలోని రోడ్లు ,డ్రైనేజీ ల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున స్థానిక బిజెపి నేత , కంటెస్టెడ్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ నిరసన కార్యక్రమం చేపట్టారు. కిసాన్ నగర్ బీడీ కంపెనీ నుండి మీ సేవ వరకు సోమిడి వేణు మా ప్రాంతాన్ని అభివృద్ధి చేయండి అని పొర్లు దండాలు పెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమిడి వేణు మాట్లాడుతూ కిసాన్ నగర్ ప్రాంత అభివృద్ధి విషయంలో గత ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. జిల్లా అధికారులకు, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అనేకమార్లు ఇక్కడి ప్రాంత అభివృద్ధి కోసం వినతి పత్రాలు సమర్పించిన సమస్యలను పరిష్కరించుదామన్న ఆలోచన చేయలేదన్నారు. డివిజన్ ప్రాంత ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. డివిజన్లో కనీస మౌలిక వసతులైన రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించకపోవడం దారుణం అన్నారు. వర్షాకాలంలో ఇక్కడి ప్రాంతంలోని రోడ్లు, మురికి కాలువల పరిస్థితి దారుణంగా మారి, రోడ్లన్నీ అస్తవ్యస్తంగా తయారవుతున్నాయన్నారు. ఎన్నోమార్లు వినతి పత్రాలు సమర్పించిన ఫలితం లేకపోవడంతోనే , బిజెపి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు తీవ్రం గా ఇక్కడి ప్రాంతంలో ఎదుర్కొంటున్న ప్రధాన రోడ్లు, డ్రైనేజీ సమస్యలను ఇప్పటికైనా పరిష్కరించి డివిజన్ ప్రజలకు న్యాయం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి నాయకులు మెంగని రాజయ్య, బండిపల్లి సంజీవ్,గాలి సురేష్, కళ్యాణ్,సుమన్ చాడ ఆనంద్ మేకల సాయి, , కార్యకర్తలు, స్థానిక డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.


## 19వ తారీకు నుండి నిరవధిక సమ్మె

- ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోటరామాంజనేయులు వెల్లడి




**చర్చ, సత్తుపల్లి:** గత ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న కల్లూరు మున్సిపల్ ఉద్యోగుల జీతాలను 18వ తారీకు వరకు చెల్లించిన యెడల ఈనెల 19వ తారీఖు నుండి నెరవధిక సమ్మె చేయనున్నట్లు ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు వెల్లడించారు. ఆరు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు.. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా రామాంజనేయులు హాజరై మాట్లాడుతూ 27 మే 2025వ తేదీన మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న కల్లూరు తో పాటు మరో ఏడు గ్రామాల్లో చేర్చుకొని మున్సిపాలిటీగా నూతనంగా మార్చారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇదే సందర్భంలో ఖమ్మం పక్కన ఉన్న గ్రామపంచాయతీని కూడా మున్సిపాలిటీగా మార్చారని మున్సిపాలిటీ అయిన రెండు నెలలకే వారికి జీతం విడుదలైందని కానీ ఆరు నెలలు కావస్తున్న కల్లూరు మున్సిపల్ ఉద్యోగులకు జీతాలు ఎందుకు విడుదల కావడం లేదో అర్థం కావడం లేదన్నారు. కేవలం అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇలా జరిగిందని తాము భావిస్తున్నామని ఈనెల 18వ తేదీ వరకు జీతాలు మంజూరు చేయని వెడల 19వ తారీకు ఉదయం తెల్లవారుజామున 5 గంటల నుండి నిరవధిక సమ్మె నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఇందుకు సంబంధించిన నోటీసును డిసెంబర్ రెండవ తేదీనే మున్సిపల్ కమిషనర్ కు అందించామని , ఈనెల 10వ తేదీన తాసిల్దార్ దృష్టి కూడా తీసుకువెళ్లినట్లు ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఇంతవరకు అధికారుల్లో ఎటువంటి స్పందన కనపడలేదని తద్వారానే నిరవధిక సమ్మె చేయనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.. ఈ రెండు రోజుల వ్యవధి లో అధికారుల స్పందించి జీతాల విడుదల చేయడానికి కృషి చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, జిల్లా నాయకులు దామాల దయాకర్, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ కల్లూరు మున్సిపాలిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ వజీర్ మియా, ఓడల కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శులు చింతపల్లి శీను, సుధాకర్, యశోద, ఉపాధ్యక్షులు నల్లగట్ల చిన్నా , వేము చార్లెస్, మోదుగు సీతమ్మ, లక్కినేని ప్రవీణ్ ,అంజలి , కోశాధికారి కంభంపాటి ప్రకాష్, సోషల్ మీడియా ఇన్చార్జ్ జినుగు మణిరాజ్, సభ్యులు జగదీష్, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## కౌజు పిట్టలు, నాటు కోళ్ల పెంపకం తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం ఇస్తుంది జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**చర్చ:- దమ్మపేట :** దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన లక్కీ పౌల్ట్రీ ఫార్మ్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతు నాయుడు ప్రసాద్ దంపతులు నిర్వహిస్తున్న కౌజు పిట్టలు, నాటు కోళ్ల పెంపకం యూనిట్లుతో పాటు ఇంక్యులేటర్ (గుడ్ల నుంచి పిల్లల ఉత్పత్తి) వ్యవస్థను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు.

ఫార్మ్ లో కౌజు పిట్టలు, నాటు కోళ్ల పెంపకానికి అనుసరిస్తున్న ఆధునిక పద్ధతులు, మేత తయారీ, ఆరోగ్య సంరక్షణ, శుభ్రత ప్రమాణాలు, ఉత్పత్తి సామర్థ్యం, మార్కెటింగ్ విధానాలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇంక్యులేటర్ ద్వారా గుడ్ల నుంచి పిల్లల ఉత్పత్తి ప్రక్రియ, ఉష్ణోగ్రత నియంత్రణ, తేమ స్థాయి, హ్యాచింగ్ శాతం తదితర అంశాలపై నిర్వాహకులతో చర్చించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు కలెక్టర్ కు వివరిస్తూ, ఈ పౌల్ట్రీ ఫార్మ్ ద్వారా సుమారు 30 వేల కౌజు పిట్టల గుడ్లు, అలాగే వెయ్యి నాటు కోడి గుడ్ల ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు. ఇంక్యులేటర్ సహాయంతో గుడ్ల నుంచి ఆరోగ్యకరమైన పిల్లలను ఉత్పత్తి చేసి, మహిళా స్వయం సహాయక సంఘాలకు, చిన్న రైతులకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందే రంగంగా కౌజు పిట్టలు, నాటు కోళ్ల పెంపకం నిలుస్తుందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ యూనిట్ ను మరింత విస్తరించి ఇంక్యులేటర్ సామర్థ్యాన్ని పెంచాలని, తద్వారా ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని సూచించారు.

విద్యుత్ ఖర్చును తగ్గించేందుకు సోలార్ విద్యుత్ వినియోగం దిశగా చర్యలు తీసుకోవాలని, పౌల్ట్రీ రంగంలో ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ సూచించారు. ఇలాంటి నమూనా పౌల్ట్రీ యూనిట్లు జిల్లాలో మరిన్ని ఏర్పాటయ్యేలా రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక



# సిపిఐతోనే గ్రామీణాభివృద్ధి, సమస్యల పరిష్కారం

- అభివృద్ధి చేశా..మరింత అభివృద్ధికి ప్రోత్సహించండి
- మంజూరైన నిధులు వారి వ్యక్తిగత సొత్తుకాదు
- రాజకీయ పరిపక్వతలేనివారి మాటలు హాస్యాస్పదం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని
- లక్ష్మీదేవిపల్లి మండలంలో కూనంనేని విస్తృత పర్యటన



**చర్చ, లక్ష్మీదేవిపల్లి :** కమ్యూనిస్టు పార్టీ ప్రజా ప్రతినిధులతోని గ్రామీణాభివృద్ధి, సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని అశోక్ నగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, సీతారాంపురం, వేపలగడ్డ, లాలుతండా, రేగళ్ల, గ్రామపంచాయతీలో అయన విస్తృతంగా పర్యటించారు. గ్రామ సెంటర్లలో జరిగిన సమావేశాల్లో అయన మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని ప్రజా సమస్యలను ముందస్తుగానే గుర్తించి పరిష్కరించామని, ప్రధానంగా వివిధ పథకాల్లో రోడ్లు, డ్రైన్లు, అంగన్వాడీ, పంచాయతీల భవనాలు నిర్మాణాలు పూర్తిచేశామని, మరికొన్ని ప్రతిపాదనలు సిద్ధం చేసి అధికారులకు అందించామన్నారు. ఓట్లకోసం కొందరు వ్యక్తులు ప్రజలను తప్పుదోవపట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని, వీరి మాటల్లో రాజకీయ పరిపక్వత లేదన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి నిధులు వారి వ్యక్తిగత సొత్తుకాదని, తమ ఇంటి ఖజానానుంచి నిధులు మంజూరు చేయలేదని గుర్తుంచుకోవాలన్నారు. రెండో దఫా గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు సిపిఐని ఆదరించారని, ఇది నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి, సంక్షేమ పథకాల అమలుకు నిదర్శనమని, మూడో దఫాలో లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాల్లో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించి మరింత అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, దీటి లక్ష్మీపతి, దారా శ్రీనివాస్, నూనావత్ గోవిందు, సపావట్ రవి, పరుపర్తి, రాజు, కంటెం సత్యనారాయణ, శేఖర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి అండగా ఉంటా పని చేయండి

### నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సూచన



**చర్చ,గోదావరిఖని:** రామగుండం నియోజకవర్గంలో రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో పాలకుర్తి మరియు అంతర్గాం మండలాలలోని వివిధ గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులను ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ గోదావరిఖని క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సర్పంచ్‌లుగా గెలుపొందిన వారు గ్రామాల అభివృద్ధికి ఐక్యంగా పనిచేయాలని సూచించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులందరూ కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

గ్రామాల అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని, గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని సూచించారు.

# జీనుగు శ్రీనివాసరావుని గెలిపించండి

- మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య







**చర్చ, సత్తుపల్లి:** కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. బీఆర్ఎస్, సీపీఎం మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జినుగు శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను రాజకీయాలకు ముడిపెట్టవద్దని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే, పంచాయతీ నిధులను సక్రమంగావినియోగించి గ్రామాభివృద్ధికి కృషి చేసే వ్యక్తిని ఎన్నుకోవాలని కోరారు. గత పదిహేనేళ్లుగా నియోజకవర్గాన్ని ప్రశాంతంగా ఉంచిన విషయాన్ని గుర్తు చేశారు. సత్తుపల్లి కాంగ్రెస్ నాయకుల వ్యవహార శైలి రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. మాకు ఓటేయకపోతే ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు రావు అంటూ బెదిరింపులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.

తాము అధికారంలో ఉన్న సమయంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందరికీ అందించామని, కల్యాణలక్ష్మి పథకంతో పాటు చీరలను కూడా ఇచ్చామని తెలిపారు. కల్లూరు మండలంలో రోడ్ల అభివృద్ధి, చెన్నూరు గ్రామ అభివృద్ధి కోసం సింగరేణి నిధులను వినియోగించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని చెప్పారు. చెన్నూరు గ్రామ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా వివాద రహితుడైన జినుగు శ్రీనివాసరావును సీపీఎం మద్దతుతో బరిలో నిలబెట్టినట్లు తెలిపారు. గ్రామ భవిష్యత్తు కోసం ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి శ్రీనివాసరావును అఖండ మెజారిటీతో గెలిపించాలని సండ్ర వెంకట వీరయ్య ప్రజలను కోరారు.

## యదేచ్ఛగా పశువుల అక్రమ రవాణా

- మూగజీవాలను బలి చేస్తున్న బడా వ్యాపారి



**చర్చములుగు జిల్లా బ్యూరో డిసెంబర్ 15 (ఏటూరు నాగారం) :** ఏటూరు నగరం మండల పరిధిలో అక్రమంగా తరలిస్తున్న గోభక్షక వాహనాలు నిత్యం పదుల సంఖ్యలో వెళుతు న్నాయి. 500 రూపాయలు ఇస్తే చాలు ఎలాంటి పత్రాలు లేకున్నా చెక్పోస్ట్ దాటవచ్చు అన్న చందంగా అక్రమ పశువుల రవాణా దందా సాగుతోంది. దాదాపు కొన్ని నెలలుగా సాగుతున్న పశువుల దందా మూడు పూలు ఆరు కాయలుగా సాగుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములుగు జిల్లా నుండి హైదరాబాద్ కు రోజుకు పది చిన్న వాహనాల లో గోవుల వ్యాపారుల కనుసన్నల్లో చెక్పోస్టుల వద్దకు వెళుతుంటాయి. వీటిని పట్టించుకునే నాధుడే లేడు. భద్రాద్రి కొత్తగూడెం చర్ల నుండి ములుగు వరకు దాదాపు 6 పోలీస్ స్టేషన్లు నాలుగు ఫారెస్ట్ చెక్ పోస్ట్ లు ఉన్నప్పటికీ నిర్భయంగా గోభక్షకులు గోవధ శాలలకు తరలిస్తున్నారు. ఏటూరు నాగారం మండల కేంద్రం రామన్నగూడెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి రోజుకు పది వాహనాలను దాటిస్తూ అధికారులకు నెలవారి మామూలు ఇస్తున్నట్టు సమాచారం. ఎవరైనా ఇదేంటి అని ప్రశ్నిస్తే నాకు అధికారుల అండ ఉంది అంటూ పట్టా పగలే పశువుల వాహనాలు దాటిస్తున్నట్టు సమాచారం? అసలు పశువులని వాహనాలు ఎక్కించాలంటే కొన్ని షరతులు వర్తిస్తాయి. సదరు వాహనదారుడు పశువులను కొనుగోలు చేసిన తర్వాత గ్రామపంచాయతీ నుంచి రహదారి అంటూ సదరు కార్యదర్శి నుంచి సంతకం తీసుకుంటూ పత్రం ధృవీకరించుకోవాలి. తదుపరి అట్టి పశువులు పనికి నిమిత్తము వాడబడతాయో లేదో తెలుసుకోవడం కొరకు గువ్వలు కొనుగోలు చేసిన ఊరు నుండి వెటర్నరీ డాక్టర్ నుంచి ఆరోగ్యంగా ఉన్నాయా లేదంటూ సర్టిఫికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. తదుపరి గోవులు తీసుకువచ్చే వాహనంలో పశువుల మేత మరియు నీరు ఏర్పాటు చేసి సంబంధిత వాహనంలో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇవేమీ లేనప్పటికీ చెక్పోస్టులు మరియు పోలీస్ స్టేషన్లో దాటుకుంటూ దాదాపు 350 కిలోమీటర్ల గోవధకు వెళ్తున్న పశువులను పట్టుకుని నాధుడు లేకపోయే.. దీనిపై ములుగు జిల్లా ప్రజలు పశువువదని అరికట్టి మూగజీవులను కాపాడాలని, హిందూ సంప్రదాయాన్ని బ్రతికించాలని సంబంధిత అధికారులను స్థానిక ప్రజలు తెలుపుతున్నారు.

# కరీంనగర్లో 20 లో 11 మంది సర్పంచులను గెలిపించడం గ్రేట్..

- ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెలిచాల రాజేందర్ రావుకు కితాబు..
- ఇదే స్ఫూర్తితో స్థానిక ఎన్నికల్లో కష్టపడి పని చేయండి..
- గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తాం..
- ఏ అవసరం ఉన్నా సంప్రదించండి..
- ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..
- వెలిచాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సలహాదారు, ఇన్చార్జి మంత్రిని కలిసిన కరీంనగర్ నియోజకవర్గంలోని సర్పంచులు, ఉప సర్పంచులు..





**చర్చ :- కరీంనగర్ :** కరీంనగర్ నియోజకవర్గంలో 20 గ్రామాలు ఉండగా అత్యధికంగా, 11 మంది కాంగ్రెస్ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించిన కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ను ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. కరీంనగర్ రూరల్ మండలం, కొత్తపల్లి మండలంలో 11 మంది కాంగ్రెస్ అభ్యర్థులు సర్పంచులుగా గెలిపించడంలో కీలక పాత్ర పోషించిన రాజేందర్ రావును శభాష్ అని వారు అభినందనలు తెలిపారు. కరీంనగర్ నియోజకవర్గంలోని కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాల్లో గెలిచిన 11మంది కాంగ్రెస్ సర్పంచ్‌లు, ఉప సర్పంచులు వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో హైదరాబాదులో సోమవారం ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఘనవిజయం సాధించిన సర్పంచులు ఉప సర్పంచులకు వేం నరేందర్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సర్పంచులు ఉప సర్పంచ్ లు గ్రామాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకంతో సర్పంచులుగా ఉప సర్పంచులుగా గెలిపించారని వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అండగా నిలవాలని పేర్కొన్నారు. ఎన్నికల్లో తమరి గెలుపునకు ప్రత్యేకంగా రాజేంద్రరావు కృషి చేయడం అభినందనీయమన్నారు. అభ్యర్థులు విజయం సాధించే వరకు వెన్నంటే ఉండి గెలిపించే వరకు రాజేందర్ రావు వెన్నుదన్నుగా నిలవడం హర్షనీ యమన్నారు. గ్రామాల్లో దగ్గరుండి అందర్నీ సర్పంచులుగా గెలిపించిన రాజేంద్ర రావు పేరును నిలబెట్టాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని నిధులు మంజూరుకు పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు. గ్రామాల్లో అత్యుత్తమంగా పనిచేస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా సర్పంచులను ఉపసర్పంచులను ముఖ్యమంత్రి సలహాదారు ఇంచార్జ్ మంత్రి కి రాజేంద్ర రావు పరిచయం చేశారు. 20 రోజులపాటు కరీంనగర్ నియోజకవర్గంలో గ్రౌండ్లో ఉండి 11 మంది సర్పంచులుగా గెలిపించేందుకు అహర్నిశలు కృషి చేశానని రాజేందర్ రావు వారికి వివరించారు. గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుకు మంచి స్పందన లభించిందని పార్టీ గ్రాఫ్ పెంచేందుకు తన శక్తుల కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోను ఇదే స్ఫూర్తిగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తామని వారికి రాజేందర్ రావు వివరించారు ఈ కార్యక్రమంలో ఎలగందుల సర్పంచ్ నిమ్మల అంజయ్య, ఉపసర్పంచ్ గసికంటి కుమార్, చేగుర్తి సర్పంచ్ భాషవేణి సరోజన మల్లేష్ యాదవ్, ఉప సర్పంచ్ గాలిపెల్లి రవీందర్, నల్లగుంటపల్లి సర్పంచ్ వడ్లూరీ అంజయ్య, చర్లబుత్కూర్ సర్పంచ్ కూర నరేష్ రెడ్డి, దుబ్బపెల్లి సర్పంచ్ మోతే ప్రశాంత్ రెడ్డి, శ్రావణపల్లి సర్పంచ్ బోగొండ ఐలయ్య, ఫకీర్ పేట సర్పంచ్ బొద్దుల విజయ లక్ష్మీనారాయణ, జూబ్లీ నగర్ సర్పంచ్ సుద్దాల కమలాకర్ ఎలబోతారం సర్పంచ్ తిప్పట్ల రాజు, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు మహాసభలను విజయవంతం చేయండి

- నాయకులు ,కార్యకర్తలకు సిఐటియు నేత మెండె శ్రీనివాస్ పిలుపు





**చర్చ,గోదావరిఖని:** సిఐటియు 18 వ అఖిల భారత మహాసభలను జయప్రదయాలని సోమవారం గోదావరిఖని ఆర్జీవన్ ఏరియాలో అన్ని గనులు, డిపార్ట్మెంట్స్, ఆఫీసులు కార్మిక నాయకుల ఇండ్లపై సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు మెండె శ్రీనివాస్ మాట్లాడుతూ.. సిఐటియు 18వ అఖిల భారత మహాసభలు 2025 డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకూ విశాఖపట్నంలో జరగనున్నాయని ఇందుకోసం సిఐటియు తెలంగాణ రాష్ట్ర మహాసభ పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు., సిఐటియు పిలుపుమేరకు నాయకులు కార్యకర్తల వారి ఇండ్లపై జెండా ఎగురవేశారన్నారు. అలాగే ఆర్జీవన్ బ్రాంచ్ లోని జీడీకే వన్, 2, 2%ూ%, 11, సీఎస్పీ 1, ఓసిపి 5, ఏరియా వర్క్ షాపులో సిఐటియు నాయకులు కార్యకర్తలు పలుచోట్ల సిఐటియు జెండాలను ఎగురవేసినట్లు తెలిపారు. అఖిల భారత మహాసభల జయప్రదానికై కార్మికులు, పెద్ద ఎత్తున బహిరంగసభలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మేదరి సారయ్య, ఆర్జీవన్ కార్యదర్శి మెండె శ్రీనివాస్, ఈ సాయ రెడ్డి, పి రాజేశ్వర చారి, యం రాజేశ్వరరావు, జెల్లా గజేంద్ర, ఉపాధ్యక్షులు సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి, ఎస్కే గౌస్, పుప్పాల శ్రీనివాసరావు, బూరుగుల రాములు, పెద్దపల్లి శశికిరణ్, ఈ సాగర్, అనబోయిన శంకరన్న, పెండెం సమ్మయ్య, వంగల శివరాం రెడ్డి, జి దుర్గాప్ర సాద్, కొమ్ము రమేష్, ఈద వెంకట ేశ్వర్లు, ఎస్ శ్రీనివాస్, నంది నారాయణ, జంగ ిపల్లి మల్లేష్, పాటు తదితరులు పాల్గొన్నారు.

# నాపై నమ్మకంతో గెలిపించారు

- గ్రామాల అభివృద్ధికీ మరింత కృషి చేస్తా
- జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**చర్చ, జగిత్యాల:** తనపై నమ్మకం తో నేను నిలిపిన 70 మంది సర్పంచ్ లను గెలిపించిన మీ అందరికి రుణపడి ఉంటానని గ్రామాల అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల పట్టణ పొన్నాల గార్డెన్స్ లో జగిత్యాల నియోజకవర్గం లో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ బలపరిచిన 70 మంది సర్పంచులు, ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందగా 65 మంది గ్రామ పంచాయతీ సర్పంచ్ ,ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులను శాలువాతో ఎమ్మెల్యే సత్కరించి అభినందించారు. అనంతరం మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నన్ను నమ్మి అభివృద్ది నీ కాంక్షించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం రేషన్ కార్డులు ఉచిత కరెంట్ ఉచిత బస్సు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పండగలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతోఇందిరమ్మ రాజ్యం నడుస్తుందన్నారు.

ప్రతి పక్షాలు అసత్య ఆరోపణలు చేసిన జగిత్యాల ప్రజలు అభివృద్ధి వైపు నిలిచారని కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను భారీ మెజారిటీలతో గెలిపించారన్నారు. నా పై నమ్మకంతో నేను బలపరిచిన 70 మంది సర్పంచులు వారి పాలకవర్గ సభ్యులు నాతో కలిసి నడవడానికి ముందుకు వచ్చారు వారందరికి నా శుభాకాంక్షలని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ది కి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మద్దతుతో గ్రామాల అభివృద్ధి కోసం ప్రజలు ఆలోచన చేస్తున్నారని అందులో భాగంగానే కాంగ్రెస్ మద్దతుదారుల గెలుపే సాక్ష్యం అని అన్నారు. గిరిజన గ్రామాలు తండా లకు నిధుల కోసం జిల్లా మంత్రిని కోరడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో గొప్ప పాత్ర పోషించిన మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ కు ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ముఖ్య మంత్రి, జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సహకారం తో జగిత్యాల నియోజకవర్గాన్ని అభివృద్ది చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్, మోర హనుమండ్లు, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి,

మండల నాయకులు రవీందర్ రావు, కోల శ్రీనివాస్, బాల ముకుందం, నక్కల రవీందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, సురేందర్ రావు, రౌతు గంగాధర్, గోడిసెల గంగాధర్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో మూడో విడత ఎలక్షన్ నిర్వహించాలి



**చర్చ:- హుస్నాబాద్:** ఈనెల 17వ తేదీన జిల్లాలోని అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ, ధూల్మిట్ట, మద్దూర్, చేర్యాల, కొమురవెల్లి, కొండపాక మరియు కుకునూరుపల్లి మండలాల పరిధిలోని గ్రామాలలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల 3వ విడత ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు సంబంధిత 09 మండలాలలోని గ్రామాల పరిధిలోగల ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కార్యాలయాలు, విద్యాసంస్థలకు ప్రభుత్వ సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కే.హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలలో ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు మరియు ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని కావున ఈ అవకాశాన్ని ఆయా మండలాల్లోని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకొని 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో పాల్గొని తమ ఓటు హక్కును తప్పకుండా వినియో గించుక ోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

# తుది విడత పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో తుది విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జూలూరుపాడు, సుజాతనగర్, లక్ష్మీదేవిపల్లి, ఇల్లందు, అల్లపల్లి, గుండాల, టేకులపల్లి మండలాల్లో ఎన్నికలు పూర్తిస్థాయిలో, ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జనరల్ అబ్జర్వర్ సర్వేశ్వర్ రెడ్డి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లావణ్య, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పోలీసు అధికారులు, ఎన్నికల సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఈ మేరకు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మొదటి మరియు రెండవ విడత పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించిన అధికారులు, సిబ్బందిని అభినందించారు. గత విడతల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని తుది విడతలో ఎటువంటి లోపాలకు తావు లేకుండా ఖచ్చితమైన ప్రణాళికతో ఎన్నికలు నిర్వహించాలని స్పష్టం చేశారు.రేపు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి పంపిణీ జరగనున్న నేపథ్యంలో జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అల్లపల్లి మండలానికి మండల ప్రజా పరిషత్ కార్యాలయం, గుండాల మండలానికి టిటిడబ్ల్యూఆర్‌జేసీ బాలుర పాఠశాల, జూలూరుపాడు మండలానికి జెడ్పిహెచ్‌ఎస్, లక్ష్మీదేవిపల్లి మండలానికి ప్రశాంత్‌నగర్ జీపీ పరిధిలోని శ్రీరామ చంద్ర డిగ్రీ కాలేజ్ వద్ద, సుజాతనగర్ మండలానికి జిల్లా పరిషత్ హై స్కూల్, సుజాతనగర్ వద్ద, టేకులపల్లి మండలానికి గోల్యా తండా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ హై స్కూల్, టేకులపల్లి వద్ద, అలాగే ఎల్లందు మండలానికి ఎస్‌సీసీఎల్ హై స్కూల్, ఎల్లందు వద్ద డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా రేపు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఓటర్ రిజిస్టర్లు, ఎన్నికల స్టేషనరీ తదితర సామాగ్రిని ఎన్నికల సిబ్బందికి క్రమబద్ధంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి తాగునీరు, భోజనం, విద్యుత్, స్ట్రాంగ్ రూమ్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. సామాగ్రి తరలింపుకు అవసరమైన వాహనాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి, ఎటువంటి ఆలస్యం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల్లో రద్దీ ఏర్పడకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ రిజిస్టర్‌ను కచ్చితంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రతి ఓటరును రిజిస్టర్‌తో సరిపోల్చి ధృవీకరించిన అనంతరమే ఓటు వేయడానికి అనుమతించాలని, దొంగ ఓట్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌ను తప్పనిసరిగా అమలు చేసి, వీడియో కెమెరాల ద్వారా బ్యాలెట్ బాక్సులను నిరంతరం పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను కౌంటింగ్ కేంద్రాలకు తరలించేందుకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధంగా ఉంచి, నిర్ణీత రూట్ మ్యాప్ ప్రకారం సురక్షితంగా తరలించాలని ఆదేశించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ పేపర్లను స్ట్రాంగ్ రూమ్లో మాత్రమే భద్రపరచాలని, ఎటువంటి నిర్లక్ష్యం వ్యవహరించిన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు, రెండు వేలకుపైగా ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని మోహరించాలని సూచించారు. కౌంటింగ్ హాళ్లలో అవసరమైనన్ని టేబుళ్లు ఏర్పాటు చేసి, కౌంటింగ్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అలాగే ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి భోజనం, తాగునీరు, రవాణా తదితర అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సంబంధిత శాఖలకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తుది విడత పంచాయతీ ఎన్నికలు పూర్తిగా విజయవంతమయ్యేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు.

# బర్త్ డే పార్టీ దువ్వాడ మాధురి శ్రీనివాస్ బంధువుకు నోటీసులు



**హైదరాబాద్, డిసెంబరు 15 :** వైసీపీ నుంచి సస్పెన్షన్‌కు గురైన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ సమీపంలో ఉన్న ఓ ఫాంహౌస్‌లో అనుమతి లేకుండా నిర్వహించిన బర్త్ డే పార్టీలో పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ విషయం రాజేంద్రనగర్ స్పెషల్ ఆపరేషన్ టీమ్ పోలీసులకు తెలియడంతో దాడి చేసి 10 విదేశీ మద్యం బాటిళ్లు, ఐదు హుక్కాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ పార్టీకి హాజరైన దువ్వాడ శ్రీనివాస్‌తో పాటు మాధురి, ఆమె బంధువు అమలాపురం ప్రాంతానికి చెందిన పార్థసారథిలను అదుపులోకి తీసుకుని విచారించారు. అయితే ఈ పార్టీలో వీరితో పాటు మరో 26 మంది పాల్గొన్నారని పోలీసులు తెలిపారు. అయితే ఈ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది.ఈ బర్త్ డే పార్టీపై మొయినాబాద్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి మాధురి బంధువు పార్థసారథికి నోటీసు ఇచ్చారు పోలీసులు. కోర్ట్ కేస్ విచారణ ఉన్నప్పుడు రావాలని నోటీసులో పేర్కొన్నారు పోలీసులు. అయితే ఈ ఈవెంట్ నిర్వహించింది పార్థసారధి కావడంతో ఆయనపై మాత్రమే కేస్ నమోదు చేశారు. అనుమతి లేకుండా పార్టీలో విదేశీ, మద్యం హుక్కా వాడారని నోటీసులో పోలీసులు పేర్కొన్నారు.

# ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ వేళ ఉద్రిక్తత




**హైదరాబాద్, డిసెంబరు 15 :** రవీంద్రభారతిలో ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఆవిష్కరణ సోమవారం జరగనుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాలసుబ్రహ్మ ణ్యం విగ్రహావిష్కరణ ఈరోజు మధ్యాహ్నం 3గంటలకు చేయనున్నారు. అయితే, బాలసుబ్రమణ్యం విగ్రహ ఏర్పాటును తెలంగాణ వాదులు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, ఉద్యమకారుడు పృథ్వీరాజ్ వ్యతిరేకిస్తున్నారు. ఈనేపథ్యంలోనే విగ్రహ ఏర్పాటుకు వ్యతిరేకంగా నిరసన తెలిపేందుకు తెలంగాణవాదులు సిద్ధమయ్యారు. నిరసన తెలిపేందుకు సిద్ధమైన వారిని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. రవీంద్ర భారతితో పాటు పరిసర ప్రాంతాల్లో భారీగా మోహరించారు పోలీసులు. తెలంగాణ కళాకారుల విగ్రహాలు ఏర్పాటు చేయాలంటూ పట్టుబట్టారు. తెలంగాణ రాష్ట్రీయ గీతాన్ని పాడటానికినిరాకరించినబాలసుబ్రమణ్యంవిగ్రహాన్నిచేయవద్దంటూ పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రతిపక్షం వాళ్లను గెలిపిస్తే నా గేటు కూడా తాకనివ్వను



**వనపర్తి జిల్లా:** పంచాయతీ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీ మద్దతు తెలిపిన వారిని గెలిపిస్తే అలా విజయం సాధించిన వారిని గేటులోకి రానివ్వనని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మేఘారెడ్డి వనపర్తి జిల్లాలోని గోపాల్‌పేట మండలం చెన్నారంలో ఇటీవల పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను కాకుండా ప్రతిపక్ష పార్టీ మద్దతు తెలిపిన వారిని గెలిపిస్తే వారు సీసీ రహదారులకు, మురుగు కాల్వలకు, రేషన్ కార్డుల కోసం లేఖ తీసుకుని నా వద్దకు (వనపర్తికి) రావాల్సిందే. అక్కడికి వస్తే గేటు బయటకు మెడ పట్టి తోస్తా' అని చేసిన కామెంట్స్? సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇంకా మూడు సంవత్సరాలు అధికారంలో ఉంటామని, కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిన సర్పంచి అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు.ప్రత్యర్థులు నా వ్యాఖ్యలను వక్రీకరించారు : సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వ్యాఖ్యలపై మేఘారెడ్డి వివరణ ఇచ్చారు. ప్రత్యర్థులు తన వ్యాఖ్యలను వక్రీకరించారని అన్నారు. ఎన్నికల్లో గెలిచినా ఎమ్మెల్యే వద్దకే వెళ్తామని, పనులు చేయిస్తామని ప్రత్యర్థి వర్గం వారు హామీలు ఇస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించారని తెలిపారు. అలాంటి వారిని ఉద్దేశించి మాత్రమే ప్రచార సందర్భంగా వ్యాఖ్యలు చేశానని వివరించారు.120 ఓట్ల మెజార్టీతో సర్పంచి పదవి : మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి స్వగ్రామంలో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుకు చుక్కెదురైంది. చిన్నచింతకుంట మండలం దమగ్నాపూర్‌లో బీఆర్‌ఎస్ మద్దతుదారు ఎన్మనగండ్ల పావని 120 ఓట్ల మెజార్టీతో సర్పంచి పదవిని కైవసం చేసుకున్నారు.స్వతంత్ర అభ్యర్థి సంపత్ విజయం : మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణ స్వగ్రామం అయిన పచ్చునూర్‌లో బీఆర్‌ఎస్ బలపర్చిన అభ్యర్థి కేశవ్ విజయం సాధించారు. సీపీఐ జాతీయ కార్యవర్గ మాజీ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి స్వగ్రామం అయిన రేకొండలో స్వతంత్ర అభ్యర్థి సంపత్ సర్పంచి పదవిని కైవసం చేసుకున్నారు. లెక్కింపులో వివాదాలు, ఉద్రిక్తతలు : ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని జుజ్జులరావుపేట, చేగొమ్మలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రహసనంగా మారింది. ఉద్రిక్తత, ఆందోళనల నడుమ రెండు చోట్లా బీఆర్?ఎస్? బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించినట్లు అధికారులు తెలిపారు.చేగొమ్మలో కూసుమంచి మండలంలోని చేగొమ్మలో బీఆర్?ఎస్, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులిద్దరికీ 947 చొప్పున సమానంగా ఓట్లు వచ్చాయి. దీంతో టాస్ వేశారు. టాస్ బీఆర్?ఎస్?కు అనుకూలంగా రావటంతో ఆ పార్టీ బలపరిచిన అభ్యర్థి బత్తుల వీరస్వామిని విజేతగా అధికారులు ప్రకటించారు. ఇది చెల్లదంటూ కాంగ్రెస్ నేతలు లెక్కింపు కేంద్రం వద్ద ఆందోళనకు దిగారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఏసీపీ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పోలీసులు గ్రామంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసు కమిషనర్ సునీల్‌దత్ గ్రామాన్ని సందర్శించారు. కాంగ్రెస్ నేతలతో చర్చలు జరుపుతున్నారు. జుజ్జులరావుపేటలో ఒక్క ఓటు వ్యత్యాసం : జుజ్జులరావుపేటలో బీఆర్?ఎస్? మద్దతుదారు దాట్ల సతీశ్ తొలుత 6 ఓట్ల ఆధిక్యంతో గెలిచినట్లు ప్రకటించారు. రీకౌంటింగ్‌కు కాంగ్రెస్ నేతలు పట్టుబట్టడంతో రెండు సార్లు తిరిగి లెక్కించారు. మూడోసారి ఒక్క ఓటు వ్యత్యాసంతో సతీశ్ గెలిచినట్టు అధికారులు ప్రకటించారు. వెంకట నారాయణను విజేత : తిరుమలాయపాలెం మండలం తాళ్లచెర్వు పంచాయతీ పీఠాన్ని ఒక్క ఓటు ఆధిక్యంతో గడిపూడి వెంకటనారాయణ కైవసం చేసుకున్నారు. బీఆర్?ఎస్? బలపరిచిన అభ్యర్థిగా బరిలో దిగిన ఈయనకు 312 ఓట్లు వచ్చాయి. కాగా కాంగ్రెస్ పార్టీ మద్దతుదారు గడిపూడి వీరభద్రానికి 311 ఓట్లు పోలయ్యాయి. రీకౌంటింగ్‌లోనూ అదే ఫలితం రావటంతో వెంకట నారాయణను విజేతగా పేర్కొన్నారు.

# చాకలి ఐలమ్మ వర్సిటీలో లైంగిక వేధింపులపై ప్రిన్సిపాల్ ఏమన్నారంటే



**హైదరాబాద్, డిసెంబర్ 15:** కోఠిలోని చాకలి ఐలమ్మ యూనివర్సిటీలో లైంగిక వేధింపుల ఆరోపణలపై వర్సిటీ ప్రిన్సిపాల్ లోక పావని స్పందించారు. సోమవారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులపై వేధింపులు జరిగాయని స్థానిక పోలీసులు నిన్న సమాచారం అందించారని.. వేధింపులపై హాస్టల్ వార్డెన్‌కు, ప్రిన్సిపాల్‌కు విద్యార్థులు గతంలో ఎలాంటి ఫిర్యాదులు చేయలేదని తెలిపారు. మెస్ ఇంచార్జ్ వినోద్‌పై గతంలో ఎలాంటి ఆరోపణలు లేవని అన్నారు. లైంగిక వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన ఫిర్యాదు చేసిన విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోని టార్గెట్ చెయ్యమని స్పష్టం చేశారు. విద్యార్థులకు సమస్యలుంటే మొదటగా తమకు చెప్పాలని కోరారు. మెస్ ఇంచార్జ్ వినోద్ తప్పు చేస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసులతో పాటు యూనివర్సిటీ నుంచి ప్రత్యేక కమిటీని వేసి విచారిస్తున్నామన్నారు. విద్యార్థులు అభద్రతా భావానికి గురి కావద్దని సూచించారు.యూనివర్సిటీ, హాస్టల్ మెస్‌లో విద్యార్థుల వసతులకు సంబంధించి కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. హాస్టల్‌లో తక్కువ స్థలంలో ఎక్కువ మంది విద్యార్థులు వసతి ఉంటున్నారని తెలిపారు. సీసీ కెమెరాలు కొరత వేధిస్తోందని చెప్పారు. ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా వర్సిటీ ప్రిన్సిపాల్ లోక పావని కోరారు.

# నా సొంతూరోళ్లే నన్ను ఓడించి నా గుండెల మీద కొట్టారు



**జడ్చర్ల :** తెలంగాణలో మొదటి, రెండో విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలు అధికార కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ స్థానాలను తెచ్చిపెట్టినప్పటికీ.. పలువురు ఎమ్మెల్యేల స్వగ్రామాల్లో మాత్రం అనూహ్య ఫలితాలు నమోదై సంచలనం సృష్టించాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తన సొంతూరులో ఎదురైన ఓటమిపై తీవ్ర భావోద్వేగంతో స్పందించారు. సొంతూరిలోనే ఓటమి.ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్వగ్రామం రంగారెడ్డిగూడ లో సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోవడం ఎమ్మెల్యేకు పెద్ద షాక్‌గా మారింది. గ్రామంలో పోలైన 972 ఓట్లలో, బీజేపీ అభ్యర్థి 'కాటేపాగ రేవతి'కి 490 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి అంజలికి 459 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో రేవతి 31 ఓట్ల స్వల్ప మెజారిటీతో విజయం సాధించారు. ఈ ఓటమిపై స్పందించిన అనిరుధ్ రెడ్డి.. "సొంత ఊరు రంగారెడ్డిగూడ అని చెప్పి ఊరును డెవలప్ చేయాలనే ఉద్దేశంతో రూ.1.50 కోట్లు నా చేతులతోనే మంజూరు చేశాను. కానీ, నన్ను అందరు కలిసి నమ్మించి సొంత ఊరోళ్లే సర్పంచ్ ఎన్నికల్లో నా గుండెల మీద కొట్టారు," అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తన అభ్యర్థి ఓటమికి బయటి నుంచి వేరే పార్టీ నాయకులు రంగారెడ్డిగూడకు వచ్చి కుట్రలు చేశారని ఆయన ఆరోపించారు.పవన్ కళ్యాణ్ కౌంటర్ ప్రభావం ఏమైనా ఉందా..?జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఇటీవల కాలంలో ప్రముఖ సినీ నటుడు, రాజకీయ నాయకుడు అయిన పవన్ కళ్యాణ్‌కు రాజకీయంగా గట్టి కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో.. సొంతూరిలోనే వచ్చిన ఈ అనూహ్య ఓటమి వెనుక ఆ వివాదం ప్రభావం ఏమైనా ఉండే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.రాజకీయాల్లో ఒక ప్రముఖ నాయకుడిని విమర్శించినప్పుడు.. ప్రత్యర్థి పార్టీలు ఆ విమర్శలను ఆయుధంగా మార్చుకొని.. నాయకుడి సొంత నియోజకవర్గంలోనే ఓటమిని చవిచూసేలా వ్యూహాలు పన్నుతుంటాయి. రంగారెడ్డిగూడలో విజయం సాధించింది బీజేపీ అభ్యర్థి కావడం ఇక్కడ గమనించాల్సిన విషయం. బీజేపీ నాయకులు ఈ వివాదాన్ని స్థానిక ఎన్నికల్లో అనిరుధ్ రెడ్డిపై ప్రతిష్టాత్మక పోరాటంగా మలిచి, ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేసి ఉండవచ్చు. సాధారణంగా సొంతూరిలో ఎమ్మెల్యేలు బలంగా ఉంటారు. అనిరుధ్ రెడ్డి అంతటి ఖర్చు చేసి అభివృద్ధి చేసినప్పటికీ.. ఓటమి పాలు కావడం, కేవలం ప్రతిపక్ష పార్టీల కుట్రల కంటే.. పవన్ కళ్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలు.. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ప్రచారం రంగారెడ్డిగూడ ప్రజల మనసుల్లో ఏదో ఒక స్థాయిలో వ్యతిరేకతను పెంచి ఉండవచ్చని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.రెండో విడత ఫలితాలు.. కాంగ్రెస్ హవా.మొత్తం 3,911 పంచాయతీలకు రెండో విడతలో ఎన్నికలు జరగ్గా.. 85.86 శాతం పోలింగ్ నమోదైంది.వీటిలో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు 2,112 మంది గెలుపొందగా.. బీఆర్‌ఎస్ బలర్చిన అభ్యర్థులు1,025 మంది సర్పంచ్‌లుగా గెలుపొందారు. ఇక బీజేపీ బీజేపీ 225, ఇతరులు/స్వతంత్రులు 549 సర్పంచ్ లు గెలిచారు. మహబూబ్‌నగర్ లోని నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి స్వగ్రామం ధన్వాడలోనూ బీజేపీ విజయం సాధించడం గమనార్హం.

# నాలుగవ రోజు ప్రభాకర్ రావు కస్టడీ విచారణ



**హైదరాబాద్, డిసెంబర్ 15:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టడీ విచారణ కొనసాగుతోంది. నాలుగవ రోజు ప్రభాకర్ రావు కస్టడీ విచారణ ప్రారంభమైంది. ఇప్పటికే మూడు రోజుల పాటు ఎస్ఐబీ మాజీ చీఫ్‌ను పలు అంశాలపై సిట్ విచారించిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలను ముందు ఉంచి మరీ ప్రభాకర్ రావును సిట్ అధికారులు విచారిస్తున్నారు. అయితే అనేక ప్రశ్నలకు ఆయన నోరు మెదపనట్లు తెలుస్తోంది.ప్రభాకర్‌రావు వినియోగించిన ఐక్లౌడ్, జీ మెయిల్ ఖాతాల కేంద్రంగా విచారణ కొనసాగుతోంది. ఐ క్లౌడ్, జీ మెయిల్ అకౌంట్ ఖాతాల్లోని సమాచారంపై సిట్ ప్రధానంగా దృష్టిసారించింది. ప్రభాకర్ రావు ఎరేజ్ చేసిన డేటా కోసం యాపిల్, జీ మెయిల్ సంస్థలకు సిట్ ఇప్పటికే లేఖలు రాసింది. వారిచ్చే సమాచారంతో కీలక విషయాలు వెలుగు చూస్తాయని సిట్ భావిస్తోంది.అమెరికాలో ఉన్న డివైస్‌లో ఐ క్లౌడ్ ఖాతాతో ప్రభాకర్ రావు లాగిన్ అయినట్లు సిట్ గుర్తించింది. అయితే ఆ డివైస్‌ను అమెరికాలోనే వదిలేసి వచ్చారు ప్రభాకర్ రావు. ఈ క్రమంలో అసలు ఆ ఖాతాలో ఎందుకు లాగిన్ అయ్యారు అన్న కోణంలో సిట్ విచారణ సాగుతోంది.

# ఈ నెల 17న తెలంగాణ భవన్‌లో అయ్యప్ప మహాపడిపూజ




**హైదరాబాద్:** బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు ఈ నెల 17వ తేదీన హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో అయ్యప్ప మహాపడిపూజ నిర్వహించనున్నట్లు బీఆర్‌ఎస్ నేత తలసాని సాయికిరణ్ యాదవ్ తెలిపారు. సాయంత్రం 6.30 గంటలకు నిర్వహించనున్న ఈ మహా పడిపూజకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతారని పేర్కొన్నారు.మంచి సంకేతం ఇవ్వాలని అయ్యప్ప పూజ చేస్తున్నామని.. ఈ పూజకు అందర్నీ ఆహ్వానిస్తున్నామని చెప్పారు.తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో తలసాని సాయి కిరణ్ యాదవ్ మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ బలం నిరూపితమైందని తెలిపారు. 50 శాతం పంచాయతీలను కాంగ్రెస్ గెలుచుకోలేకపోయిందని అన్నారు. పాలన గాలికొదిలేసి ఫుట్‌బాల్ మ్యాచ్‌లపై ద ృష్టి పెడితే ప్రజలు ఇలాంటి తీర్పునే ఇస్తారని వ్యాఖ్యానించారు.రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి అదుతే విజయాలు వచ్చాయని బీఆర్‌ఎస్ నేత చిరుమళ్ల రాకేశ్ కుమార్ తెలిపారు. రెండు విడతల్లో సగం స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి లేదని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజలు వ్యతిరేకంగా తీర్పును ఇచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల స్వగ్రామాల్లోనూ అధికార పార్టీని ప్రజలు ఓడించారని అన్నారు. బీఆర్‌ఎస్, ప్రకటించారని మండిపడ్డారు. ఓటు చోరీ జరిగిందని ఒకవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపిస్తున్నారని.. కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మోరీల్లో బ్యాలెట్ పేపర్లు దొరుకుతున్నాయని అన్నారు.

# ముగిసిన భవానీ దీక్షా విరమణలు



**విజయవాడ, డిసెంబరు 15 :** విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానానికి భవానీలు భారీగా తరలి వస్తున్నారు. ఇంద్రకీలాద్రిపై పూర్ణాహుతితో భవానీ దీక్షా విరమణలు (సోమవారం) ముగిశాయి. ఐదు రోజుల పాటు దుర్గమ్మను ఐదులక్షల మందికి పైగా భవానీలు దర్శించుకున్నారు. శని, ఆదివారాలు వారాంతం కావడంతో పెద్ద సంఖ్యలో దుర్గమ్మ సన్నిధికి భవానీలు, సామాన్య భక్తులు తరలివచ్చారు. జై దుర్గా జై జై దుర్గా నామస్మరణతో ఇంద్రకీలాద్రి మార్మోగుతోంది.తెల్లవారుజాము నుంచే భవానీలు విజయవాడకు తరలివచ్చి అమ్మను దర్శించుకుని దీక్షను విరమిస్తున్నారు. ముందుగా గిరి ప్రదక్షిణ చేసుకుని ఆపై కనక దుర్గమ్మ దర్శనం కోసం క్యూలైన్లలో భవానీలు వేచి ఉన్నారు. అయితే, మరో రెండు రోజుల పాటు భవానీలు వచ్చే అవకాశం ఉంది. భవానీల రద్దీ దృష్ట్యా ఇసోమవారం , (మంగళవారం) దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని దర్శించుకోవడానికి భవానీలు భారీగా తరలి వస్తారని అధికారులు చెబుతున్నారు.ఈ క్రమంలో అన్ని ఆర్జిత సేవలతో పాటు వీఐపీ ప్రోటోకాల్ సేవలు రద్దు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శీనానాయక్, ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ మీడియాతో మాట్లాడారు. భవానీలకు ఇబ్బందులు తలెత్తకుండా అన్నీ ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఐదురోజుల పాటు అమ్మవారిని ఐదు లక్షల మందికి పైగా దర్శించుకున్నారని వివరించారు. భవానీల రద్దీ ఉంటుందని వెల్లడించారు. గురు భవానీల సమక్షంలో మాల విరమణకు ఏర్పాట్లు చేశామని చెప్పుకొచ్చారు. వీఐపీలు ఎవరు వచ్చినా ఈ రెండు రోజుల పాటు దర్శనాలు కల్పించలేమని పేర్కొన్నారు. ఈ విషయాన్ని వీఐపీ భక్తులు గమనించాలని సూచించారు.

## మెడికల్ కాలేజీలపై మంత్రి డోలా కీలక వ్యాఖ్యలు



**ప్రకాశం, డిసెంబర్ 15:** వైసీపీ నాయకులు కోటి సంతకాలు ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదని మంత్రి బాలవీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం నాడు మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలో మెడికల్ కాలేజీల నిర్మాణానికి రూ.8,500 కోట్లు ఇస్తే.. రూ.1500 కోట్లు కూడా ఖర్చు చెయ్యలేదని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో 18 శాతం నిర్మాణం కూడా పూర్తి చెయ్యలేదన్నారు. మెడికల్ కాలేజీలకు ప్రభుత్వ వైద్య కళాశాల అనే పేరు తాము పెడుతున్నామని స్పష్టం చేశారు.మెడికల్ కాలేజీలను ఎవరికీ దారాదత్తం చెయ్యడం లేదని వెల్లడించారు. వైసీపీ 64 మందికి సీట్లు ఇస్తే... తాము 75 మందికి సీట్లు ఇస్తున్నామని చెప్పారు. ఎక్కువ మంది విద్యార్థులకు ఉచిత సీట్లు ఇస్తున్నామన్నారు. వైసీపీ చేసిన పాప ఫలితంగా రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండేళ్లలో రాష్ట్రంలో మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేస్తామని మరోసారి స్పష్టం చేశారు.పులివెందులలో కూడా జగన్ మెడికల్ కాలేజీ కట్టలేకపోయారని వ్యాఖ్యలు చేశారు. 11 సీట్లకే పరిమితమైన జగన్‌ను వైసీపీ కార్యకర్తలు ఛీత్కరిస్తున్నారని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు.

## కల్తీ నెయ్యి కేసు వైవీ సుబ్బారెడ్డి పీఏకు హైకోర్టులో ఎదురుదెబ్బ




**అమరావతి, డిసెంబర్ 15:** వైసీపీ రాజ్యసభ సభ్యుడు, టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పర్సనల్ అసిస్టెంట్ చిన్న అపన్నకు ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. శ్రీవారి లడ్డూ తయారీకి నకిలీ నెయ్యి సరఫరా కేసులో పీఏ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీకి ఉపయోగించే కల్తీ నెయ్యి వ్యవహారంలో చిన్న అప్పన్న డెయిరీల నుంచి డబ్బులు తీసుకున్నాడని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై సీబీఐ ఆధ్వర్యంలో సిట్ విచారణ జరిపి చిన్న అప్పన్నను అరెస్ట్ చేసింది.ఈ క్రమంలో తనకు బెయిల్ ఇవ్వాలంటూ ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై వాద ప్రతివాదనలు పూర్తి అయిన తర్వాత (సోమవారం) ధర్మాసనం తీర్పు ఇచ్చింది. చిన్న అప్పన్నకు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. టీటీడీ తరఫున, సీబీఐ తరఫున చేసిన వాదనలతో హైకోర్టు ఏకీభవించింది. వారం క్రితం చిన్న అప్పన్న హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. ఆయన తరఫున సీనియర్ లాయర్లు వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం.. చిన్న అప్పన్న బెయిల్ పిటిషన్‌ను తిరస్కరిస్తూ తీర్పు వెలువరించింది.

## వైసీపీ బైక్ ర్యాలీ రెండు వర్గాల మధ్య ఘర్షణ



**అనంతపురం, డిసెంబర్ 15:** రాష్ట్రంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనంతపురంలో వైసీపీ నేతలు బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ బైక్ ర్యాలీలో ఒక వర్గం వారు ముందుకు వెళ్లాంటే.. మరో వర్గం వారు ముందుకు వెళ్లాలంటూ ప్రయత్నిం చడంతో ఈ ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో ఒకరికి గాయాలయ్యాయి. పోలీసులు జోక్యం చేసుకుని.. ఈ ఘర్షణలో గాయపడిన వ్యక్తిని సమీపంలోని ఆసుపత్రికి తరలి ంచారు. ఇరు వర్గాల వారికి పోలీసులు సర్ది చెప్పారు. నగరంలోని వైసీపీ కార్యాలయం నుంచి క్లాక్ టవర్, సప్తగిరి సర్కిల్, పాతూరు మీదుగా బుక్కరాయసముద్రం వరకు ఈ ర్యాలీ సాగిం ది.ఆంధ్రప్రదేశ్‌లో వైద్య కళాశాలలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అనంతపురంలో వైసీపీ నేతలు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ ముగింపు కార్యక్రమంలో భాగంగా సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ నేతలు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు విశ్వేశ్వర్ రెడ్డితోపాటు కేతిరెడ్డి పెద్దారెడ్డి పాల్గొన్నారు.

# ఆధునాతనంగా మోడల్ పోలీస్‌స్టేషన్‌ల నిర్మాణం



**అమరావతి, డిసెంబరు 15 :** చాలా మోడల్ పోలీస్టేషన్‌లను 2019కు ముందు తాము కట్టామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. గత జగన్ ప్రభు త్వంలో మోడల్ పోలీస్టేషన్‌లను పట్టించుకోలేదని విమర్శిం చారు. తమను అరెస్టు చేసి ఇదే మోడల్ పోలీస్టేషన్‌లో కూర్చో పెట్టారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికార ంలోకి వచ్చాక మళ్లీ మోడల్ స్టేషన్లు నిర్మాణం చేస్తున్నామని పేర్కొన్నారు. కొత్త జిల్లాలు ఏర్పడిన వాటిలో కార్యాలయాలు లేవని.. నిర్మాణాలు చేయాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా కళ్యాణం శివ శ్రీనివాస్ (కేకే) (సోమవారం) బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కళ్యాణం శ్రీనివా స్‌కు ధన్యవాదాలు తెలిపారు హోంమంత్రి అనిత. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హోంమంత్రి హాజర య్యారు. ఈ కార్యక్రమంలో జనసేన ఎమ్మెల్సీ పిడుగు హరిప్ర సాద్, చిల్లపల్లి శ్రీనివాసరావు, చక్రవర్తి, పలువురు కూటమి పార్టీల నేతలు, కార్పొరేషన్ ఎండీ రవిప్రకాష్, జనరల్ ఫైనాన్స్ మేనేజర్ సీతారామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు హోంమంత్రి అనిత. ఏపీ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ తరపున అనేక మంచి కార్యక్రమాలు జరుగుతున్నా యని వ్యాఖ్యానించారు హోంమంత్రి అనిత.ఎండీ రవి ప్రకాశ్ సారథ్యంలో పలు నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.509కోట్లతో అనేక భవనాల నిర్మాణం చేశామని వివరించారు. ఉమ్మడి ఏపీలో చర్లపల్లి, విశాఖపట్నం, జైళ్లు, ఆక్టోపస్, పోలీసు అకాడమీ వంటి అనేక నిర్మాణాలు ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ తరపున జరిగాయని తెలిపారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో అనేక మోడల్ పోలీస్టేషన్‌ల నిర్మాణం చేపట్టామని చెప్పుకొచ్చారు. రూ.179 కోట్లతో కొత్తగా నిర్మాణాలు చేపట్టబోతున్నామని వెల్లడించారు. రూ.412 కోట్లతో గ్రేహౌండ్స్ నిర్మాణం త్వరలోనే ప్రారంభం అవుతుందని వివరించారు హోంమంత్రి అనిత.రూ. 300 కోట్లతో ఏపీ పోలీసు అకాడమీ నిర్మాణం చేసుకోవాలని సూచించారు. నేడు పోలీసు హౌసింగ్ చేతిలో రూ. 1000 కోట్ల ప్రాజెక్టులు సిద్ధంగా ఉన్నాయిని తెలిపారు. ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ రవిప్రకాశ్‌ల సారథ్యంలో ఈ నిర్మాణాలు విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల ఆశీర్వాదంతో తమకు పదవులు లభించాయని చెప్పుకొచ్చారు. కళ్యాణం శివ శ్రీనివాస్ తన మార్కుతో మంచి ఫలితాలు సాధించాలని కోరుకుంటున్నామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.రెండేళ్లలో ఆ పనులు పూర్తి చేస్తాం: కళ్యాణం శ్రీనివాస్‌గత జగన్ ప్రభుత్వంలో పోలీసు గృహ నిర్మాణ సంస్థలో ఎలాంటి నిర్మాణాలు చేయలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శ్రీనివాస్ విమర్శించారు. తాను పోలీసు అవ్వాలని అనుకున్నా సాధ్యం కాలేదని చెప్పుకొచ్చారు. నేడు బాధ్యతలు స్వీకరించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.తనకు ఈ అవకాశం ఇచ్చిన అధినేతలకు ధన్యవాదాలు తెలిపారు. పోలీసు హౌసింగ్ తరపున రూ. 1200 కోట్ల నిర్మాణాలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. పదవి అంటే కుర్చీలో కూర్చోవడం కాదని... తన మార్కు పనితనం చూపిస్తానని వెల్లడించారు. హోంమంత్రి అనిత, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాతో పాటు అధికారులు, సిబ్బంది సహకారంతో నిర్మాణాలు పూర్తి చేస్తామని చెప్పుకొచ్చారు. తనకు ఇచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకుని రెండేళ్లలో పనులు పూర్తి చేస్తామని తెలిపారు. తప్పకుండా అన్ని ప్రాజెక్టులను నాణ్యతతో పూర్తి చేసి పోలీసు గృహ నిర్మాణ సంస్థకు మరింత పేరు తీసుకువస్తానని కళ్యాణం శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ ఏడాది ముప్పై ఫైర్ స్టేషన్ల నిర్మాణం చేపట్టాం: రవి ప్రకాశ్‌పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ తరపున పోలీస్టేషన్ భవనాల నిర్మాణం, ఫైర్ స్టేషన్లు నిర్మాణం చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ రవి ప్రకాశ్ వ్యాఖ్యానించారు. ఈ ఏడాది ముప్పై ఫైర్ స్టేషన్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. చైర్మన్‌గా కళ్యాణం శ్రీనివాసరావు ఇవాళ బాధ్యతలు చేపట్టారని వివరించారు. అందరం కలిసి ఈ సంస్థ ద్వారా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని రవి ప్రకాశ్ పేర్కొన్నారు.

# పొట్టి శ్రీరాములు త్యాగం అందరికీ స్ఫూర్తి



**అమరావతి, డిసెంబర్ 15:** అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నివాళులర్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా సీఎం స్పందిస్తూ.. తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే దృఢ నిశ్చయంతో పోరాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ప్రాణాలను కూడా లెక్క చేయ కుండా ప్రత్యేక రాష్ట్రం పోరాడారని అన్నారు. ఉప్పు సత్యాగ్ర హంలో పాల్గొన్న ధీరోదాత్తుడు పొట్టి శ్రీరాములు అని సీఎం తెలిపారు. ఆ మహనీయుడు ప్రాణ త్యాగ ఫలమే ఈ రోజు మనకున్న భాషాప్రయుక్త రాష్ట్రాలు అని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు.చంద్రబాబు ట్వీట్.'అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పిస్తున్నాను. మహాత్మా గాంధీ సిద్ధాంతాల ప్రభావంతో భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని ఉప్పు సత్యాగ్రహంలో, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న ధీరోదాత్తుడు ఆయన. తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే దృఢ నిశ్చయంతో పోరాడి లక్ష్యం సాధించిన మహనీయుడు ఆయన. తన ప్రాణాలను కూడా లెక్కచేయని ఆయన త్యాగం మనలో స్ఫూర్తి నింపాలి. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు తన ప్రాణత్యాగంతో నాంది పలికిన ఆ మహనీయునికి శిరస్సు వంచి నమస్కరిస్తూ మరొక్కమారు నివాళి అర్పిస్తున్నాను' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు.ఆ మహనీయుని ప్రాణ త్యాగ ఫలమే: డిప్యూటీ సీఎం పవన్తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే సంకల్పంతో దీక్ష చేపట్టి ఆత్మార్పణ చేసిన పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా అమరజీవికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నివాళులర్పించారు. ఆ మహనీయుని ప్రాణ త్యాగ ఫలమే ఈ రోజు మనకున్న భాషాప్రయుక్త రాష్ట్రాలని తెలిపారు. మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడిచి సమసమాజ స్థాపన కోసం తపించారని తెలిపారు. గాంధీజీతో పొట్టి శ్రీరాములుకు ఉన్న అనుబంధాన్ని ఆంధ్ర ఉద్యమం గురించి ప్రచురితమైన అధ్యయన పత్రాల్లో పేర్కొన్నారని చెప్పారు. లక్ష్య సాధన కోసం అమరజీవి చేసిన దీక్షను భావితరాలు తెలుసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ వెల్లడించారు.

# విశాఖలో జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ ఏర్పాటు చేయాలి



**ఢిల్లీ, డిసెంబరు 15 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పలు కార్యక్రమా ల్లో పాల్గొంటున్నారు. ఈమేరకు మంత్రి లోకేశ్ పర్యటన షెడ్యూ ల్ బిజీ బిజీగా ఉంది. ఈ సందర్భంగా కేంద్ర స్కిల్ డెవ లప్‌మెంట్ శాఖ మంత్రి జయంత్ చౌదరితో సమావేశం అయ్యా రు. విశాఖపట్నంలో జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ (నేషనల్ స్కిల్స్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్) ఏర్పాటు చేయాలని ఈ సందర్భం గా జయంత్ చౌదరిని విజ్ఞప్తి చేశారు మంత్రి నారా లోకేశ్. విశాఖపట్నం జిల్లా పెదగంట్యాడలోని ఐదు ఎకరాల స్థలాన్ని జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ స్థాపన కోసం ఏపీ ప్రభుత్వం ముందస్తుగా గుర్తించిన విషయాన్ని జయంత్ చౌదరి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సంస్థ ఏర్పాటు ద్వారా అధ్యాపక అభివృద్ధి, పరిశ్రమ అనుసంధానిత నైపుణ్య శిక్షణ, గ్రీన్ స్కిల్స్, డిజిటల్ రూపాంతరం కోసం ప్రాంతీయ కేంద్రంగా సేవలందించడమే కాకుండా జాతీయ నైపుణ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని వివరించారు. అదేవిధంగా ఏపీలో ప్రస్తుతం అమల్లో ఉన్న పరిమితిని మంచి ద్వారా అర్హతలను పెద్దఎత్తున స్వీకరి ంచేందుకు ప్రత్యేక అనుమతి మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ వెంట కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు పాల్గొన్నారు.ఎంపీలతో మంత్రి నారా లోకేశ్ భేటీ.మరోవైపు.. పార్లమెంట్‌కు మంత్రి నారా లోకేశ్ వెళ్లారు. పార్లమెంట్‌లో మంత్రి లోకేశ్‌కు స్వాగతం పలి కారు ఎంపీలు, మంత్రులు. తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఎంపీలతో భేటీ అయ్యారు. మరికాసేపట్లో కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్‌లతో సమావేశం కానున్నారు మంత్రి లోకేశ్. విద్య, ఐటీ శాఖలకు సంబంధించిన అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు మంత్రి లోకేశ్.

# వైసీపీ మాజీ ఎమ్మెల్యేకు బిగుస్తున్న ఉచ్చు



**అమరావతి, డిసెంబర్ 15:** వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్‌కు ఉచ్చు బిగుస్తోంది. హాఫీజ్ ఖాన్‌పై విచారణకు ఎస్సీ కమిషన్ సోమవారం ఆదేశాలు జారీ చేసింది. ఐదు రోజుల్లో ఆయనపై విచారణ జరిపి నివేదిక అందజేయాలని జిల్లా ఎస్పీని ఎస్సీ కమిషన్ ఆదేశించింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తనకు డిప్యూటీ మేయర్ పదవి ఇస్తానని అప్పటి కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ మోసం చేశారంటూ ఫ్యాషన్ డిజైనర్ శోభారాణి డిసెంబర్ 13వ తేదీన ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేసింది.డిప్యూటీ మేయర్ పదవికి తనను రూ. 25 కోట్లు డిమాండ్ చేశారని ఎస్సీ కమిషన్‌కు ఇచ్చిన ఫిర్యాదులో ఆమె పేర్కొంది. తాను అప్పు చేసి రూ. 3.7 కోట్లు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్‌కు ఇచ్చినట్లు శోభారాణి వెల్లడించింది. హాఫీజ్ ఖాన్ తనపై లైంగిక దాడికి పాల్పడ్డడమే కాకుండా.. తనపై హత్యాయత్నం సైతం చేశాడని శోభారాణి ఆరోపించారు. తనకు, తన కుటుంబ సభ్యులకు హాఫీజ్ ఖాన్ నుంచి ప్రాణ హాని ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేసింది.ఈ నేపథ్యంలో తమకు రక్షణ కల్పించి.. న్యాయం చేయాలని మహిళా కమిషన్‌ను శోభారాణి ఆశ్రయించిన సంగతి తెలిసిందే. హాఫీజ్‌ఖాన్‌పై తగిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఏపీ మహిళా కమిషన్ సైతం ఆదేశించింది. ఇదే విషయంపై గతంలో పోలీసులకు ఆమె ఫిర్యాదు చేసిన విషయం విదితమే. శోభారాణికి రక్షణ కల్పించి.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి ఇప్పటికే మహిళ కమీషన్ ఆదేశాలు జారీ చేసింది.

# టీటీడీ స్థానిక ఆలయాల్లో యూపీఐ చెల్లింపులకు కియోస్క్ మిషన్లు



**తిరుపతి :** దేశవ్యాప్తంగా ఉన్న 60 టీటీడీ ఆలయాల్లో భక్తులు సులభతరంగా యూపీఐ పేమెంట్లు చేసేందుకు వీలుగా కియోస్క్ మిషన్లు , క్యూఆర్ కోడ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌ఆదేశించారు. తిరుపతి లోని టీటీడీ పరిపాలనా భవనంలో నిర్వహించిన సమీక్షా సమా వేశంలో ఆయన మాట్లాడారు.వెనుకబడిన ప్రాంతాల్లో టీటీడీ నిర్మించదలచిన ఆలయాలకు అవసరమైన రెండు, మూడు డిజైన్లు సిద్ధం చేయాలని సీఈని ఆదేశించారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణ ప్రక్రియ వేగవంతమవుతుందని తెలిపారు. తిరుపతిలోని వినాయక నగర్ వద్ద ఉన్న టీటీడీ స్టాఫ్ క్వార్టర్స్ ఆధునీకరణ పనులను త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ ప్రాంతంలో సీసీ కెమెరాల ఏర్పాటు పనులను కూడా వేగవంతం చేయాలన్నారు. కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లుల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలన్నారు.శ్రీవారి ఆలయం లో ఉన్న కదిలే వంతెన మరమ్మతు పనులను వైకుంఠ ఏకాదశిలోపు పూర్తి చేయాలని సూచించారు. ముంబైలోని బాంద్రా ఆలయంలో జేఈవో, చీఫ్ ఇంజనీర్,సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక

మంగళవారం,
డిసెంబర్ 16, 2025



# నేటితో ముగియనున్న మెస్సి భారత పర్యటన చివరి రోజు విశేషాలివే



**న్యూఢిల్లీ:** ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సి మూడు రోజులుగా భారత్‌లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. 13వ తేదీన ఆయన ఇండియాకు వచ్చారు. మొదటగా కోల్‌కతాలో పర్యటించారు. తన విగ్రహాన్ని వర్చువల్‌గా ఆవిష్కరించారు. అదే రోజు సాయంత్రం హైదరాబాద్‌కు వచ్చారు. రాత్రి 7 గంటల ప్రాంతంలో ఉప్పల్ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫుట్‌బాల్ ఆడారు. కాంగ్రెస్ కీలక నేత రాహుల్ గాంధీతో కొన్ని నిమిషాల పాటు ముచ్చటించారు. మరుసటి రోజు.. 14వ తేదీన ముంబైలో పర్యటించారు. చివరి రోజు పర్యటనలో భాగంగా (సోమవారం) ఢిల్లీ వచ్చారు. ఈ రోజు ఢిల్లీలో జరగబోయే పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.భారత ప్రధాని నరేంద్ర మోదీని ఆయన కలవనున్నారు. ఈ ఉదయం 11 గంటల సమయంలో మోదీని మెస్సి కలవనున్నారు. మోదీతో సమావేశం తర్వాత మెస్సి భారత పర్యటన ముగియనుంది. ఆయన తన సొంత దేశానికి వెళ్లిపోతారు. కాగా, మెస్సి మూడు రోజుల పర్యటనలో భాగంగా నాలుగు నగరాల్లో పర్యటించారు. కోల్‌కతా పర్యటన సందర్భంగా అనుకోని సంఘటన చోటుచేసుకుంది. మెస్సి ఫ్యాన్స్ సాల్ట్ లేక్ స్టేడియంలో రచ్చ రచ్చ చేశారు. మెస్సిని చూడ్డానికి ఆయన ఫ్యాన్స్ పెద్ద సంఖ్యలో వచ్చారు. ఆయన గేమ్ ఆడతాడేమోనని అనుకున్నారు. మెస్సి స్టేడియంలో 10 నిమిషాలు కూడా ఉండలేదు. వెంటనే అక్కడినుంచి వెళ్లిపోయారు.దీంతో ఫ్యాన్స్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. స్టేడియంలో విధ్వంసం సృష్టించారు. కుర్చీలు విరగ్గొట్టారు. వాటిని స్టేడియంలోని ట్రాక్‌పై పడేశారు. ఈ సంఘటన దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. స్టేడియంలో జరిగిన సంఘటనపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. మెస్సితో పాటు ఆయన ఫ్యాన్స్‌కు క్షమాపణలు చెప్పారు. నిర్వహణ లోపం కారణంగా ఆ తప్పు జరిగిందని అన్నారు. సంఘటనపై దర్యాప్తుకు ఆదేశించారు. ఈ మేరకు 13వ తేదీన తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు.

# పహల్గాం దాడి కేసు చార్జ్‌షీట్ దాఖలు చేయనున్న ఎన్ఐఏ




**జమ్మూ కాశ్మీర్:** పహల్గాం ఉగ్రదాడి కేసులో దర్యాప్తు చేస్తున్న నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ నేడు చార్జ్‌షీట్‌ను దాఖలు చేయనుంది. జమ్మూలోని ప్రత్యేక కోర్టులో ఎన్ఐఏ అధికారులు చార్జ్‌షీటును దాఖలు చేస్తారు. ఈ కేసు దర్యాప్తును కేంద్ర ప్రభుత్వం ఎన్ఐఏకు అప్పగించిన విషయం తెలిసిందే ఈ కేసులో ఎన్ఐఏ ఇప్పటికే బాట్‌కోట్‌కు చెందిన పర్వేయిజ్ అహ్మద్ జోథార్, పహల్గాంలోకి హిల్‌పార్క్‌కు చెందిన బషీర్ అహ్మద్ జోథార్‌ను అరెస్టు చేసింది. విచారణ సందర్భంగా వారు ఉగ్రదాడికి పాల్పడ్డ టెర్రరిస్టుల వివరాలను వెల్లడించారు. వీరికి సంబంధించి అనేక ఆధారాలను ఎన్ఐఏ సేకరించింది. పహల్గాం దాడిలో పాలుపం చుకున్న ముగ్గురు ఉగ్రవాదుల వివరాలను నిందితులు చెప్పినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. పర్వేయి జ్, బషీర్‌లు.. ముగ్గురు సాయుధులైన ఉగ్రవాదులకు ఆశ్రయమి చ్చినట్టు దర్యాప్తులో వెల్లడైంది. వారికి ఆహారం, నివాసంతో పాటు రవాణా సౌకర్యాన్ని కూడా కల్పించారు. ఉపా చట్టం సెక్షన్ 19 కింద ఎన్ఐఏ నిందితులను అరెస్టు చేసింది.పహల్గాం దాడికి తామే బాధ్యులమని ఎల్ఈటీ అనుబంధ ఉగ్రసంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించుకున్న విషయం తెలిసిందే. సులేమాన్ అలియాస్ ఫైజల్ జాట్, హమ్జా అఫ్ఘానీ, జిబ్రాన్ అనే ఉగ్రవా దులు ఈ మారణహోమానికి దిగారు. ఈ దాడులో 26 మంది అమాయకులు కన్నుమూయగా, 16 మంది గాయప డ్డారు. మహాదేవ్‌ను ప్రారంభించి ఉగ్రవాదు లను మట్టుపెట్టింది. ముగ్గురు ఉగ్రవాదులు ఎల్ఈటీకి చెందిన కేటగిరీ ఏ కమాండర్లుగా అధికారులు గుర్తించారు.ఈ ఉగ్రవా దులను ఉసిగొల్పిన పాక్‌కు బుద్ధి చెప్పేందుకు భారత్ ఆపరేషన్ సిందూర్‌ను మే 7న ప్రారంభించింది. పాక్ భూభా గంలోని ఉగ్రస్థావరాలే టార్గెట్‌గా భారత్ విరుచుకుపడింది. ఆపరేషన్ సిందూర్‌తో పాక్ ద్వంద్వ వైఖరి మరోసారి బయటపడిందని హోమ్ మంత్రి షా కూడా వ్యాఖ్యానించారు.

# ఐపీఎస్ పూరన్ కేసు- హరియాణా డీజీపీపై ప్రభుత్వం వేటు



**చండీగఢ్ :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఐపీఎస్ పూరన్ ఆత్మహత్య కేసులో హరియాణా డీజీపీపై ప్రభుత్వం వేటు వేసింది. రెండు నెలలగా సెలవులో ఉన్న డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను పదవి నుంచి తొలగిస్తూ హరియాణా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పూర్తి స్థాయి డీజీపీ నియమించే వరకు ఐపీఎస్ ఓపీ సింగ్‌కు హరియాణా డీజీపీగా అదనపు బాధ్యతలను నిర్వర్తించనున్నారు. 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన ఓపీ సింగ్ డిసెంబర్ 31న పదవీ విరమణ చేయనున్నారు. ఈ క్రమంలోనే కొత్త డీజీపీ ఎంపిక కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు పలువురు సీనియర్ అధికారుల పేర్లను పంపనుంది ప్రభుత్వం.అంతకుముందు హరియాణా డీజీపీని ఆ పదవి నుంచి తొలగించాలంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి వచ్చింది. ఒకవైపు విపక్ష నేతలు, మరోవైపు హరియాణా, చండీగఢ్‌లోని వాల్మీకి సమాజానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, దళిత సంఘాల నాయకులు సత్వర చర్యల కోసం డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో ఉద్యోగాలకు రాజీనామా చేస్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే ఆయనను పదవి నుంచి తొలగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 1990 బ్యాచ్?కు చెందిన ఐపీఎస్ అధికారి కపూర్ ప్రస్తుతం పంచకులలోని హరియాణా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ అయిన కపూర్‌ను ఆగస్టు 2023లో రాష్ట్ర పోలీసు అధిపతిగా నియమించింది ప్రభుత్వం. 2001 ఐపీఎస్ బ్యాచ్ హరియాణా క్యాడర్‌కు చెందిన 52 ఏళ్ల పూరన్ కుమార్ స్వరాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఇటీవల ఆయన అధికారుల హక్కుల గురించి మాట్లాడటం చర్చనీయాంశంగా మారింది. దీంతో ఆయనను పోలీస్ ట్రైనింగ్ కళాశాల ఐజీగా బదిలీ చేశారు. ఆ తర్వాత కొద్ది రోజులకే చండీగఢ్‌లోని తన నివాసంలో గన్‌తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నారు ఐపీఎస్ పూరన్ కుమార్. కుల వివక్ష, వేధింపులు, అవమానాలతోనే బలవన్మరణానికి పాల్పడుతున్నట్లు ఆయన సూసైడ్ నోట్‌లో పేర్కొన్నారు. ఇందులో ఎనిమిది మంది అధికారుల పేర్లను కూడా ప్రస్తావించారు. పూరన్ మృతికి కారణమైనవారిపై చర్యలు తీసుకుంటేనే శవపరీక్షకు అంగీకరిస్తామని, ఆయన కుటుంబ సభ్యులు పోస్టుమార్టంనకు అంగీకారం తెలపలేదు. దాదాపు 10 రోజుల తర్వాత శవపరీక్ష నిర్వహించారు. ఈ క్రమంలోనే కేసుకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను హరియాణా సర్కార్ సెలవుపై పంపింది. ఆయన స్థానంలో ఐపీఎస్ ఓపీ సింగ్‌కు హరియాణా డీజీపీగా అదనపు బాధ్యతలను అప్పగించింది. మరో ఉన్నతాధికారి రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాపై బదిలీ వేటు వేసింది. ఆరుగురు సభ్యులతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి ఈ కేసు దర్యాప్తు చేపట్టారు. కాగా, ఆయన భార్య అమ్నీత్ పి కుమార్ కూడా ఐఏఎస్ అధికారిణి. ఆత్మహత్య సమయంలో సీఎంతో కలిసి అధికార పర్యటనలో భాగంగా జపాన్ పర్యటనలో ఉన్నారు.

# రాహుల్ ఖర్గే పార్లమెంటులో క్షమాపణలు చెప్పాలి



**న్యూఢిల్లీ:** ప్రధాని మోదీ ప్రాణాలకు హాని తలపెడతామంటూ కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు హెచ్చరికలు చేసినందుకు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే క్షమాపణలు చెప్పాలని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. ఆదివారం రోజు ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ర్యాలీలో కొందరు కార్యకర్తలు ప్రధాని మోదీ కోసం సమాధిని తవ్వుతామని బహిరంగంగా వ్యాఖ్యానించడం అత్యంత దురదృష్టకరం, విషాదకరమన్నారు. భారత ప్రజాస్వా మ్యంలో ఇలాంటి వాటికి తావు లేదని ఆయన పేర్కొన్నారు. సోమవారం అత్యవసరంగా నిర్వహించిన మీడియా సమావే శంలో ఈవివరాలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. కార్యకర్తల తప్పుడు చేష్టను కాంగ్రెస్ నేతలు నామమాత్రంగా ఖండించి వదిలేస్తే సరిపోదన్నారు. దీనిపై పార్లమెంటు వేదికగా లోక్‌సభ విపక్ష నేత రాహుల్, కాంగ్రెస్ చీఫ్ ఖర్గే క్షమాపణ చెప్పాల్సిందేనన్నారు. కాంగ్రెస్ నేతల్లో మానవత్వం మిగిలి ఉంటే, దేశ ప్రజలపై గౌరవం ఉంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా పార్లమెంటు ఉభయసభల్లో క్షమాపణ చెబుతూ ప్రకటన చేయాలని కేంద్ర మంత్రి సూచించారు. విపక్ష నేతలను రాజకీయ ప్రత్యర్థులుగా చూస్తానే తప్ప, శత్రువులుగా చూడనని ప్రధాని మోదీ నిత్యం చెబుతుంటారని ఆయన గుర్తుచేశారు.కాంగ్రెస్, బీజేపీ నేతలు శత్రువులు కాదు"కాంగ్రెస్, బీజేపీలకు చెందిన కార్యకర్తలు, నేతలు రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే. వాళ్లు శత్రువులు కాదు. రాజకీయ పార్టీల సైద్ధాంతిక భావజాలాలు వేరు. అయినప్పటికీ ప్రధాని మోదీ కలలు కంటున్న వికసిత భారత్ కోసం మేం కలిసికట్టుగా పనిచేస్తున్నాం. రాజకీయ ఘర్షణలు ఉన్నప్పటికీ, ప్రజల సమక్షంలో నేతలు ఒకరినొకరు పలకరించుకుంటారు. నేతలు రాజకీయ విమర్శలు చేసుకోవడం అనేది మరో ప్రత్యేక అంశం. మేం విమర్శించుకుంటాం, కానీ ఒకరినొకరు చంపుకోవాలని ఎన్నడూ ఆలోచించం. కనీసం అలాంటి విషయాలను అస్సలు మాట్లాడం. నేరుగా ప్రధాని మోదీకే ప్రాణహాని తలపెడతామని బెదిరిస్తున్నారంటే వాళ్ల మానసిక స్థితి ఎలా ఉంది రాజకీయ ప్రత్యర్థులను చంపుతామని బహిరంగంగా బెదిరించడం సరైన చర్యేనా " అని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రశ్నించారు.ఆ ఫ్రస్ట్రేషన్‌లోనే ఇలాంటి వ్యాఖ్యలు"140 కోట్ల మంది భారతీయులకు నరేంద్రమోదీ ప్రధాన మంత్రి. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశానికి ఆయన సారథ్యం వహిస్తున్నారు. యావత్ ప్రపంచం మోదీని గౌరవిస్తోంది. కానీ కాంగ్రెస్ కార్యకర్తలు మాత్రం మోదీ ప్రాణాలకు హానిని తలపెడతామని అంటున్నారు. ఇదే వాళ్ల సంస్కృతి, వాళ్ల భాష. ఇదే సంస్కృతితో దేశాన్ని పాలించాలని కాంగ్రెస్ పార్టీ కలలు కంటోంది. ప్రజల విశ్వాసాన్ని ఎలా గెలుచుకోవాలి అనే దానిపై విపక్షాలకు గతంలో ప్రధాని మోదీ టిప్స్ కూడా ఇచ్చారు. అయినా ప్రజలు వాళ్లను నమ్మడం లేదు. ఆ ఫ్రస్ట్రేషన్‌లోనే రాజకీయాలతో సంబంధం లేని వ్యాఖ్యలను, విమర్శలను విపక్ష పార్టీలు చేస్తున్నాయి. రాజకీయ విమర్శలకు ఒక పరిమితి అనేది ఉంటుంది. అవి ఆ పరిమితిని దాటితే మన రాజకీయాలకు చేటు జరుగుతుంది" అని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు.అన్ని అంశాలపై చర్చించేందుకు రెడీ "మేం పార్లమెంటులో అన్ని అంశాలపై చర్చించేందుకు రెడీగా ఉన్నాం. విపక్షాలే చర్చ నుంచి తప్పించుకుంటున్నాయి. ప్రధానిపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తే దేశానికి ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ తన తప్పును గుర్తించాలి. లోక్‌సభ, రాజ్యసభలకు క్షమాపణ చెప్పాలి" అని కిరణ్ రిజిజు తెలిపారు.

# సిడ్నీ బీచ్‌లో మారణకాండ ఆ ఇద్దరు ఉగ్రవాదులు పాకిస్తాన్ వారే



**సిడ్నీ:** సిడ్నీ నగరంలోని ప్రఖ్యాత బోండి బీచ్‌లో ఇద్దరు ఉగ్రవాదులు మారణహోమం సృష్టించిన సంగతి తెలిసిందే. 'హనూకా' వేడుకల్లో పాల్గొన్న వందలాది మంది యూదులపై నలుపురంగు దుస్తులు ధరించిన దుండగులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 16 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. మరికొంతమ ంది తీవ్రంగా గాయపడ్డారు. సుమారు ఏడు నిమిషాలపాటు మారణహోమం జరిగింది. ఈ క్రమంలో ఓ వ్యక్తి ధైర్యంగా ఓ ఉగ్రవాదితో కలబడి తుపాకీ లాక్కున్నాడు. లేదంటే మరింత మంది ప్రాణాలు పోయేవి. బోండి బీచ్‌లో జరిగింది ఉగ్రదాడేనని న్యూసౌత్‌వేల్స్ పోలీస్ కమిషనర్ మాల్ లన్యన్ ప్రకటించారు. తనిఖీల్లో ఉగ్రవాదులకు చెందిన కారులో ఒక బాంబు, పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.తండ్రీ కొడుకులది పాకిస్తాన్ ?.బోండి బీచ్‌లో మారణకాండకు పాల్పడ్డ ఆ దుర్మార్గులను తండ్రీ కొడుకులుగా గుర్తించారు. 50 ఏళ్ల సాజిద్ అక్రమ్, 24 ఏళ్ల నవీద్ అక్రమ్‌లు ఈ దాడికి పాల్పడ్డారు. సాజిద్ పోలీసుల కాల్పుల్లో అక్కడికక్కడే చనిపోయాడు. నవీద్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని మాల్ లాన్‌యాన్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అంతర్జాతీయ మీడియా సంస్థ సీబీఎస్ కథనం ప్రకారం.. ఆ ఇద్దరు పాకిస్తాన్ మూలాలు కలిగిన వ్యక్తులుగా తెలుస్తోంది. నవీద్ అక్రమ్‌కు సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్ పోలీసులకు లభించింది. అందులో నవీద్ డేట్ ఆఫ్ 2001, ఆగస్టు 12వ తేదీ అని ఉంది. అంతేకాదు.. డ్రైవింగ్ లైసెన్స్ కోసం ఇచ్చిన ఫొటోలో అతడు పాకిస్తాన్ క్రికెట్ టీమ్ ధరించే టీషర్ట్‌ను పోలివున్న టీషర్ట్ ధరించాడు.అతి క్రూరంగా కాల్పులు.ఇద్దరు దుర్మార్గులు అత్యంత క్రూరంగా బీచ్‌లోని వారిపై దాడులకు పాల్పడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఓ వీడియోలో నవీద్ ఎంతో స్పీడుగా తుపాకీని ఆపరేట్ చేస్తూ కాల్పులకు పాల్పడుతూ ఉన్నాడు.

# శబరిమలకు రికార్డు స్థాయిలో భక్తులు 25 లక్షలు దాటిన సంఖ్య



**కేరళ :** కేరళ లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శబరిమల కు భక్తులు పోటెత్తుతున్నారు. ఈ ఏడాది మండల- మకరవిళక్కు) వేడుకలు గత నెల 17వ తేదీ నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. దీంతో అయ్యప్ప దర్శనానికి కేరళ, తమిళనాడు సహా దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఈ క్రమంలో ఈ సీజన్‌లో ఇప్పటి వరకూ 25 లక్షల మందికిపైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అధికారులు తాజాగా వెల్లడించారు.గతేడాదితో పోలిస్తే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. గతేడాది ఈ సమయానికి సుమారు 21 లక్షల మంది భక్తులు అయ్యప్ప ఆలయాన్ని సందర్శించారు. ప్రస్తుత సీజన్‌లో ఆ సంఖ్య 25 లక్షలు దాటినట్లు శబరిమల చీఫ్ పోలీస్ కోఆర్డినేటర్ ఎడీజీపీ ఎస్ శ్రీజిత్ తెలిపారు. డిసెంబర్ చివరినాటికి రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. సాగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.


# ఢిల్లీని కమ్మేసిన పొగమంచు 500కి చేరిన గాలి నాణ్యత



**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో అల్లాడుతోంది. గత కొన్ని రోజులుగా రాజధాని నగరంలో కాలుష్యం ప్రమాదకరస్థాయిలో కొనసాగుతోంది. కూడా గాలి నాణ్యత సూచిక తీవ్ర స్థాయిలో నమోదైంది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 450 మార్క్‌ను దాటింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం.. సోమవారం ఉదయం అత్యధికంగా అశోక్ విహార్‌లో ఏక్యూఐ 500గా నమోదైంది. ఆనంద్ విహార్, అక్షర్‌దామ్ ప్రాంతాల్లో ఏక్యూఐ లెవెల్స్ 493గా నమోదయ్యాయి. ద్వారకా ప్రాంతంలో 469, నోయిడాలో 454గా గాలి నాణ్యత సూచిక నమోదైంది.రాత్రి ఉష్ణోగ్రతలు 8.2 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయినట్లు భారత వాతావరణ శాఖ (తెలిపింది. ఈ మేరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మరోవైపు ఇవాళ ఉదయం నగరాన్ని దట్టమైన పొగమంచు కమ్మేసింది. దీంతో దృశ్యమానత పడిపోయింది. కొన్ని మీటర్ల దూరంలో వెళ్తున్న వాహనాలు కూడా కనిపించని పరిస్థితి ఏర్పడింది. ఈ పొగమంచు విమాన, రైలు రాకపోకలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో ప్రయాణికులకు ఢిల్లీ ఎయిర్‌పోర్టు కీలక అడ్వైజరీ జారీ చేసింది. ప్రయాణికులు తమ విమాన స్టేటస్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని సూచించింది. దట్టమైన పొగమంచు కారణంగా ఉత్తర భారతంలో రైలు ప్రయాణాలపై తీవ్ర ప్రభావం పడింది. దాదాపు 60 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి.గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.

# విపాసన ధ్యానాన్ని ఎగతాళి చేయడం సరికాదు





**న్యూఢిల్లీ:** దేశ రాజధానిలో గాలి నాణ్యత రోజు రోజుకు దిగజారుతున్నది. వాయు కాలుష్యంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా దీని గురించి మాట్లాడారు. మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై ఈ సందర్భంగా ఆమె మండిపడ్డారు. 'ఢిల్లీలో నివసిస్తున్నప్పుడు, పనిచేస్తున్నప్పుడు ఢిల్లీ కాలుష్య సమస్యకు పరిష్కారాలు కనుగొంటున్నాం. ఢిల్లీని, విధులను వదిలి దగ్గు నయం కోసం ప్రతి ఆరు నెలలకు విపాసన కేంద్రానికి పారిపోయే వాళ్లం కాదు' అని ఆమె అన్నారు.కాగా, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ దీనిపై స్పందించారు. బుద్ధుడు బోధించిన దైవిక ధ్యాన అభ్యాసాన్ని ఎగతాళి చేయడం ముఖ్యమంత్రి రేఖా గుప్తాకు తగదని విమర్శించారు. 'రాజకీయ శత్రుత్వం ఉన్నప్పటికీ విపాసనను ఎగతాళి చేయడం సీఎంకు తగదు' అని అన్నారు.అలాగే విపాసన సాధన చేయాలని సీఎం రేఖా గుప్తాకు అరవింద్ కేజ్రీవాల్ సూచించారు. 'అది అపారమైన శాంతిని అందిస్తుంది. విపాసన చేయడం అంటే 'పారిపోవడం' కాదు. అదృష్టవంతులకు మాత్రమే ఆ ఆశీర్వాదం దక్కుతుంది' అని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు.

# దీపథూన్ హిందువుల స్తంభం కాదు



**చెన్నై:** తమిళనాడు తిరుప్పరంకుండ్రంలోని కొండపై ఉన్న దీపథూన్ రాతి స్తంభం హిందువులకు సంబంధించినది కాదని తమిళనాడు ప్రభుత్వం తెలిపింది. జైన సన్యాసులు దీనిని వినియోగించినట్లు కోర్టుకు వెల్లడించింది. సుబ్రమణ్య స్వామి ఆలయం సమీపంలోని దర్గా వద్ద ఉన్న 'దీపథూన్' రాతి స్తంభంపై వివాదం నెలకొనడంతో హిందూ మత, ధార్మిక దేవాదాయ శాఖ తరుపున సీనియర్ న్యాయవాది ఎన్ జోతి శుక్రవారం కోర్టులో వాదనలు వినిపించారు. 'దీపథూన్' రాతి స్తంభం హిందువులకు చెందినది కాదని, కార్తీక దీపం వెలిగించడానికి ఉద్దేశించినది కాదని తెలిపారు. జనానికి దూరంగా కొండల్లో నివసించిన దిగంబర జైన సాధువులు రాత్రిపూట సమావేశం కావడం కోసం కాంతి వనరుగా దీనిని వినియోగించినట్లు చెప్పారు. పురావస్తు పండితుడు రాసిన పాత పుస్తకంలో ఈ విషయం ఉన్నట్లు వివరించారు.

# సత్యభామసమేత వేణుగోపాల స్వామి ఆలయం ప్రత్యేకత



కార్వేటి నగరం ఆలయ ముఖద్వారం

**లోకంలో దీపాలకాంతులు వెలగడానికి దుష్టసంహారం రూపంలో చీకట్లు పారదోలే గొప్ప ప్రయత్నం జరిగింది. ఆ ప్రయత్నంలో ప్రధాన భూమిక సత్యభామదే. అందుకే... దీపావళి పండుగలో ప్రధాన పాత్ర సత్యభామదే. ఈ కథనంలో కృష్ణుడి సపోర్టింగ్ పాత్ర మాత్రమే. నరకాసుర వధ జరిగిన సందర్భాన్ని పురస్కరించుకుని దీపకాంతులతో ఆనందంగా నిర్వహించుకునే ఈ వేడుక అందరికీ తెలిసిందే. అయితే అంత గొప్ప మహిళకు ఆలయం ఎక్కడైనా ఉందా?... ఉంది.**



రాణి మహల్



స్కంద పుష్కరిణి



రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల ఆలయం

అనంతపురం జిల్లా మడకశిర సమీపాన కృష్ణుని విగ్రహంతోపాటు సత్యభామ విగ్రహం కూడా ఉంది. ఇక్కడ కృష్ణాష్టమి వేడుకల కంటే మిన్నగా దీపావళి వేడుకలు జరుగుతాయి. అలాగే చిత్తూరు జిల్లా కార్వేటి నగరంలో కృష్ణుడితోపాటు సత్యభామ పూజలందుకుంటోంది. ధీర వనిత సత్యభామను పూజలందుకునే పౌరాణిక పాత్రగా గౌరవించింది మన సంస్కృతి. ఈ పండుగలో సత్యభామది నాయిక పాత్ర అయితే ప్రతినాయక పాత్ర నరకాసురుడిది. నరకాసురుడికి ఆలయం లేదు కానీ, అస్సాంలో నరకాసురుడు కట్టించిన ఆలయం ఉంది. అది గువాహటిలోని కామాఖ్య ఆలయం. చిత్తూరు జిల్లా, కార్వేటి నగరంలో సత్యభామసమేత వేణుగోపాల స్వామి ఆలయానికి ఓ విశిష్టత ఉంది. తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారితో పూజలందుకొంటున్న రుక్మిణి, సత్యభామ, వేణుగోపాలస్వామి మూర్తులను కార్వేటి నగరానికి తెప్పించి వైఖానసులచే ప్రతిష్టించినట్లు పురాణ కథనం. ఆకాశరాజు వంశానికి చెందిన నారాయణరాజుకు సంతానం లేకపోవడంతో తపస్సు చేసినట్లు, అదే వంశానికి చెందిన వెంకట పెరుమాళ రాజు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు స్థలపురాణం. ఈ ఆలయంలో శిల్పనైపుణ్యం అద్భుతంగా ఉంటుంది. ఆలయంలో మకరతోరణం, రుక్మిణి, సత్యభామ సమేత వేణుగో పాలస్వామి విగ్రహాలను ఏకశిలతో రూపొందించడం విశేషం. గాలి గోపురానికి ఎదురుగా ఉన్న 105 అడుగుల ధ్వజస్తంభం ఏకశిల నిర్మితం.

### 14 ఎకరాల పుష్కరిణి

ఈ ప్రాంతాన్ని 19వ శతాబ్దంలో తీవ్రమైన కరువుపీడించింది. అప్పుడు ప్రజలను కాపాడేందుకు కార్వేటినగరం సంస్థానధీశుడు వెంకట పెరుమాళ్ రాజు 14 ఎకరాల విస్తీర్ణంలో స్కంధపుష్కరిణిని నిర్మించాడు. ఏ దిక్కు నుంచి చూసినా నీటి మట్టం సమాంతరంగా కనిపించడం దీని నిర్మాణ విశిష్టత. పుష్కరిణి మెట్ల మీద దేవతామూర్తులు, సర్పాలు, శృంగార శిల్పాలు నాటి శిల్పకళకు ప్రతిబింబిస్తున్నాయి. పుష్కరిణి కోసం పని చేసిన వారికి వెంకట పెరుమాళ్ రాజు స్వయంగా దోసిళ్లతో నాణేలను ఇచ్చారని స్థానిక కథనం. ఇక్కడి చెరువుకు ఓ ప్రత్యేకత ఉంది. ఈ చెరువు నుంచి ఏడు బావులకు నీరు సరఫరా అవుతుంది. ఏడు బావుల నుంచి స్కంద పుష్కరిణికి చేరుతుంది. కార్వేటి నగరంలో చూసి తీరాల్సిన మరో నిర్మాణం రాణి మహల్ (అద్దాల మహల్). ఈ మహల్ నిర్మాణంలో కోడిగుడ్డు సొన ఉపయోగించిన కారణంగా ఇప్పటికీ పటిష్టంగా ఉండడంతోపాటు నీటితో తుడిస్తే గోడలు అద్దంలా మెరుస్తుంటాయి. అందుకే దీనికి అద్దాల మహల్ అనే పేరు వచ్చింది. ఏపీ టూరిజం నిర్వహించే ప్యాకేజ్ టూర్‌లో తిరుమలతోపాటు చంద్రగిరి, నారాయణవనం, నాగులాపురం, కార్వేటి నగరం ఉంటాయి.



ఏకశిల ధ్వజస్తంభం

## బరువు తగ్గాలని బ్రేక్‌ఫాస్ట్ మానేస్తున్నారా.. అయితే..

***ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడంతోపాటు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల తీవ్రమైన అనారోగ్య పరిస్థితులు తలెత్తే ప్రమాదం తగ్గుతుంది. అధిక బరువు... టైప్ 2 డయాబెటిస్, కొన్ని క్యాన్సర్లు, గుండె జబ్బులు వంటి అనారోగ్య పరిస్థితులకు దారితీస్తుంది.***




అలాగే, తక్కువ బరువు ఉండటం కూడా ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. కాబట్టి ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారం తీసుకోవడం తగినంత బరువుతో ఆరోగ్యకరంగా జీవించడానికి సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లను ఎంత చిన్న వయసులో ఆరంభిస్తే అంత మంచిది. అయితే, అలా ఆరంభించలేకపోయినందుకు విచారించవద్దు. మీరు ఇప్పుడు నలభైలలో ఉన్నారనుకోండి, ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లను, జీవన శైలిని ఇప్పటినుంచి ఆరంభించినా, కనీసం అయిదారేళ్లకుపైగా జీవితకాలాన్ని పొడిగించుకోవచ్చు. అదే అరవైలలో అయితే నాలుగయిదేళ్లు అదనంగా ఆరోగ్యకరంగా జీవించవచ్చు. అన్నిటికన్నా ముఖ్యంగా గుర్తుంచుకోవలసిన విషయం ఆరోగ్యకరమైన ఆహారంతోపాటు ఆరోగ్యకరమైన ఆలోచనలు కూడా అలవరచుకోవాలి. సానుకూలమైన ఆలోచనలు, స్వచ్ఛమైన గాలి, నీరు, వాతావరణం కూడా అవసరం. కనీసం ఇప్పుడైనా, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకుంటే జీవిత కాలాన్ని పొడిగించుకుని ఆరోగ్యంగా... ఆనందంగా జీవించవచ్చు.

అల్పాహారం మానద్దు కొంతమంది అల్పాహారం తినడం తగ్గిస్తే బరువు తగ్గుతామని భావిస్తారు. కానీ ఫైబర్ అధికంగా ఉండే ఆరోగ్యకరమైన అల్పాహారం సమతుల్య ఆహారంలో భాగం అవుతుంది. మంచి ఆరోగ్యానికి అవసరమైన పోషకాలను పొందడానికి సహాయపడుతుంది కాబట్టి బ్రేక్‌ఫాస్ట్‌కు బ్రేక్ వేయకూడదు.

తక్కువ ఉప్పు... తక్కువ ముప్పు! ఎక్కువ ఉప్పు తినడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. అధిక రక్తపోటు గుండె వ్యాధులకు దారితీస్తుంది కాబట్టి రుచి కోసం అదనపు ఉప్పును తీసుకోవడం తగ్గించాలి.

## ఈ నౌకకు ఇంధనం అక్కరలేదట! కేవలం గాలితోనే...

చిన్న చిన్న పడవలైతే గాలివాలుకు అలా ముందుకు సాగిపోతాయి గాని, భారీ నౌకలు సముద్రంలో ముందుకు సాగాలంటే ఇంధనం కావాలి కదా! కేవలం గాలితో ఇంత పెద్ద నౌక సముద్రంలో ఎలా ప్రయాణం సాగించగలుగుతుందనేగా మీ అనుమానం? ఇందులో అణుమాత్రమైనా అనుమానానికి ఆస్కారం లేదు. ఫొటోలో కనిపిస్తున్న ఈ నౌక పూర్తిగా గాలి ఆధారంగానే నడుస్తుంది. కెనడాకు చెందిన 'కేఫ్ విలియమ్' తన అంతర్జాతీయ కాఫీ రవాణా కోసం ప్రత్యేకంగా తయారు చేయించుకున్న ఈ నౌక పూర్తిగా పవనశక్తినే ఇంధనంగా మార్చుకుని, సముద్రంలో ప్రయాణిస్తుంది. 'కేఫ్ విలియమ్' కోసం 'సెయిల్ కార్గో' సంస్థ ఈ నౌకను ప్రత్యేకంగా రూపొందించింది. ఈ నౌక 2023లో తొలి సముద్రయానం చేయనుంది.




## ప్రకృతే నేస్తం.. ప్రకృతే పరమాత్మ..!

**చిన్న..చిన్న మొక్కలే ఓ పెద్ద వనం అవుతుంది. మనం నాటిన మొక్కే మనకు నీడను ఇస్తుంది, ప్రాణ వాయువు ఇస్తుంది. మానవ జీవితంలో మనం చేయాల్సిన ముఖ్య విధానం ప్రకృతి పరిరక్షణ. ప్రకృతి అనేది భగవంతుడే ఏర్పరచిన ఓ అద్భుత సంపద. దాన్ని వినాశనానికి గురి చేయకుండా ప్రకృతి పట్ల అర్థవంతంగా నడచుకో అనే సందేశాన్ని ప్రతి వారు గ్రహించాలి. అప్పుడే ప్రకృతికి పరమార్థం ఇచ్చినట్లు అవుతుంది.**




ఈ ప్రకృతి ఏర్పడటమే ఓ విచిత్రం. చెట్లు, చేమలు, వివిధ జంతువులు, విహంగాలు, నదులు, పర్వతాలు... ఇవన్నీ ఎవరి సృష్టి అని ప్రశ్నించుకుంటే ఆశ్చర్యం అనిపిస్తుంది. సృష్టికర్త ఆజ్ఞ వలన ఈ సృష్టి ఏర్పడింది. సృష్టిని నిర్మించింది ఆ పరమాత్మనే అనే మాట వినిపిస్తుంది. పరమాత్మ ప్రకృతికి ప్రాణం పోస్తే, పరమాత్మ ద్వారా సృష్టించబడిన మానవుడు నేడు ప్రకృతి వినాశనానికి కారకుడు అవుతున్నాడు. స్వేచ్ఛగా చెట్లు నరకడం, అనువుగాని చోట్ల నిర్మాణాలు చేయడం, పర్యావరణానికి విఘాతం కలిగించే కలుషిత కర్మాగారాలు స్థాపించడం వంటి వాటి వలన ప్రకృతి పాడవుతున్నది. మానవుడు తన స్వలాభాలను చూసుకుంటున్నాడే గాని పదిమందికి ఉపయోగపడే ప్రకృతికి ప్రాణం పోయాలి అనే విషయం మరచి నట్లు ఉన్నాడు. విచ్చలవిడిగా వ్యర్థ పదార్థాలను ధరణిపై వేసి ప్రకృతి నిరోధానికి పరోక్షంగా కారకుడు అవుతున్నాడు. ప్రకృతి అనేది ఓ దైవం అనే మాటను విస్మరిస్తున్నాడు. పచ్చని ప్రకృతిని ఓ క్షణం పరిశీలిస్తే మనసు ఆనందంతో నిండిపోతుంది. ప్రకృతిలోని పక్షుల కిల.. కిల రావాలు, పారే సెలయేర్లు, శబ్దం చేసే పాల పొంగులాంటి జలపాతాలు, అందంగా పేర్చినట్లు ఉండే పర్వత శ్రేణులు చూస్తుంటేనే ఓ మధురానుభూతికి లోనవుతాం. రోజు కొంత సేపు ప్రకృతిలో విహరిస్తే మనం పొందే అనుభూతే వేరు. అయితే నేడు చాలామంది వాకింగ్ వంకతో ప్రకృతిని ఆస్వాదిస్తామంటారే కానీ వాళ్ళు ఆస్వాదించేది అంతా వాళ్ళ చెవులలో పెట్టుకుని వినే పాటలే. ఈరోజుల్లో ఎక్కడ చూసినా ఇయర్ ఫోన్లు పెట్టుకునే వారే కనిపిస్తారు. వాళ్ళు ఏమి ఆస్వాదిస్తున్నారో, ఏమి వింటున్నారో అర్థం కాదు. మనం ప్రయాణిస్తున్నప్పుడు కనపడే చెట్టు, చేమ చూడటం వలన ఓ ఆనందం కలుగుతుంది. ఈ విశ్వంలో జరిగే కార్యాలు అన్నీ ప్రకృతి వల్లనే జరుగుతూ ఉంటాయి. కానీ అహంకారం, గర్వం కారణం మూలంగా మనిషి మాత్రం తానే అన్నిటికీ కర్తనని, మూలం తానేననీ, తన ప్రయోజకత్వం వల్లనే అన్ని కార్యాలు జరుగుతున్నాయని భావిస్తూ ఉంటాడు. ఏ వ్యక్తి అయినా 'నేను చేస్తున్నాను' అనుకోకపోతే ఏ పనినీ చేయలేడు. చిక్కు అంతా ఎక్కడ వస్తుందీ... అంటే సమస్తం నేను చేస్తున్నాను. నా వల్లే అన్నీ జరుగుతున్నాయి అని అహంకార పూరితుడిగా మారినప్పుడే. అప్పుడే వ్యక్తి పతనపు అంచులకు ప్రయాణం సాగిస్తున్నాడని తెలుసుకోవాలి. ఇటువంటి అహంకారం మానవుణ్ణి కిందకు లాగుతుంది. సత్వ రజస్తమోగుణాలతో కూడిన ఈ ప్రకృతిని అధిగమించడం కష్టం. ఈ సువిశాల విశ్వమంతా చాలా వరకు అన్ని కార్యాలు ప్రకృతి పర్యవేక్షణలోనే జరిగిపోతూ ఉంటాయి. భూమిలో విత్తనం వేసి నీళ్ళు పోయాడమే మనం చేయగలిగేది. కాని ఆ విత్తనం నుండి మొలక రావడం, మొక్క పెరగడం, అది కిరణ జన్య సంయోగ క్రియ ద్వారా సూర్యుని నుండి ఆహారం స్వీకరించడం మొదలగు అన్ని క్రియలలో వ్యక్తి ఏమి చేయగలుగుతున్నాడో అని బేరీజు వేసుకుంటే విశ్వంలో జరిగే ప్రతి క్రియలో ప్రకృతి పాత్ర మిక్కుటం. తల్లి గర్భంలో ఫలదీకరణ చెందిన జీవి ఎన్ని మార్పులకు గురవుతుందో సరిగ్గా ఆచి తూచగలిగే జ్ఞానం, విజ్ఞానం మనకు ఇప్పటికీ అందుబాటులో లేదు. ఇది కేవలం ప్రకృతి ద్వారానే సాధ్యం. ఇంతటి మహత్తర కార్యం ప్రకృతి వలననే జరుగుతుండగా మనిషి 'నేనే కర్తను' అని అహంకరించడం ఏ మాత్రం సబబు? ఎప్పుడైతే నేనే అని అనుకుంటున్నాడో అప్పుడే నాది... నాదే అనే మమకారం మొదలవుతుంది. ఈ 'అహం', 'మమ' అనే రెండు భావాలే ఇరువైపులా నుండి వ్యక్తిని పతనం వైపుకు నెడతాయి. అహంతో నేనే కర్తను అని భావించుకుంటూ తమ పతనానికి తానే గోతిని తవ్వుకుంటూ ఉంటారు కనుక ఈ సృష్టిలో ఏది జరిగినా అంతా ప్రకృతి మయమనే, ప్రకృతే సర్వం, సర్వం ప్రకృతే అని భావించవలసి వస్తుంది. అందమైన ప్రకృతిని వీక్షించడం అంటే ఆ భగవంతుని చూడటమే. ప్రకృతికి మనం ఎంత దగ్గర అవుతామో అంత భగవంతునికి దగ్గర అయినట్లు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క ను నాటి దాని ఆవశ్యకతను తెలియజేస్తే మొక్కలు పట్ల అభిరుచి పెరుగుతుంది. విద్యార్థులలో కూడా ప్రకృతి అంటే జిజ్ఞాస కలుగుతుంది.

కనుమ ఎల్లారెడ్డి, పౌరశాస్త్ర ఉపన్యాసకులు.

## 137 టన్నుల బండ రాయి..

### పిల్లలు కూడా సింపుల్‌గా జరపగలరు.. కారణం తెలుసా?

తన చిటికెన వేలితో కృష్ణుడు గోవర్ధన గిరిని ఎత్తినట్లు.. మీరు కూడా వంద టన్నుల బరువైన ఓ బండరాయిని కదిలించగలరు. ఆశ్చర్యపోనక్కర్లేదు.. ఫ్యాక్టే ఇది. ఫ్రాన్స్‌లోని హుయెల్‌గోట్ అడవిలో 'షేకింగ్ రాక్' పేరుతో ఓ బండరాయి ఉంది. ఏడు మీటర్ల పొడవు, 137 టన్నుల బరువైన ఈ రాయిని ఈ మధ్యనే శాస్త్రవేత్తలు గుర్తించి, ఓ ఆశ్చర్యకరమైన విషయాన్ని కనుగొన్నారు.. ఈ రాయిని కదిలించడానికి కండలు తిరిగిన శరీరం ఉండాల్సిన పనిలేదు.. పిల్లలు కూడా కదలించవచ్చు అని. కేవలం రాయి ఉండే కోణం, ప్రదేశం కారణంగానే ఇది సాధ్యమవుతోందని, అడవి నుంచి బయటకు తీసుకొస్తే ఆ ప్రత్యేకత పోతుందని బండరాయిని అక్కడే ఉంచారు. అప్పటి నుంచి రోజూ ఈ రాయిని చూడ్డానికి ఎంతోమంది వస్తున్నారు. మ్యాజిక్ చేసేవారు చిన్న చిన్న లాజిక్స్ ఉపయోగించి అసాధ్యాన్ని సుసాధ్యంగా భ్రమింప చేస్తున్నట్లు... మీరెప్పుడైనా ఫ్రాన్స్‌కు ప్రయాణమైతే అ అడవికి వెళ్లి చిన్న లాజిక్‌ను వాడి ఆ బండరాయిని కదిలించి ఆత్మవిశ్వాసాన్ని ఇనుమడింపచేసుకోండి.





## మగువల మనసు దోచుకుంటున్న 'తంగ్కా' డిజైన్

జానపదుల కళారూపాల్లో ఆత్మ ఉంటుంది. బౌద్ధ కళలో ఆధ్యాత్మికత కూడా తోడవుతుంది. వేడుకలకు కాంతిమంతమైన రంగుల రంగేళీ జతగా చేరుతుంది. వీటి మేళవింపుతో చేసే పెయింటింగ్.. దారపు పోగులతో అల్లే అల్లికలు.. అద్దకం పనితనం.. ముత్యాల అలంకరణ.. గోటా ఆప్లిక్ వర్క్‌ల మెరుపుదనం అన్నీ ఈ డిజైన్లలో చూపితే అవి శీతాకాలపు ఫ్యాషన్‌గా ఇలా మన కళ్లముందు నిలుస్తాయి.


జానపద కళల వేడుకకు వేదికైన ఫ్యాషన్ హౌజ్ 'సౌంద్' విడుదల చేసిన కలెక్షన్ ఇది. సంప్రదాయ ఎంబ్రాయిడరీలు, మోటిఫ్‌లు, చేతితో చేసిన ఇతర అలంకరణలు, డిజిటల్ ప్రింట్లు ఈ డిజైన్లకు పండగల కళను తీసుకు వచ్చాయి. దుపట్టా, అనార్కలీ, లాంగ్ కుర్తా, చీర కొంగు.. బౌద్ధ కళకు కాన్వాస్‌లు అవుతున్నాయి. వీటికి దేశమంతటా గల జానపద సంస్కృతిని ప్రతిఫలింపజేసే ఎంబ్రాయిడరీ, కచ్ వర్క్, గోటా పట్టీ, టాజిల్స్.. వంటి హంగులు అమరితే ఈ సీజన్‌ని మరింత కాంతిమంతంగా మార్చే స్తాయి. 'తంగ్కా' అనేది టిబెటన్ బౌద్ధ కళ. ఈ నమూనాలతో కనువిందు చేసే డిజైన్లు ఇప్పుడు అంతటా మగువలను ఆకట్టుకుంటున్నాయి.



# తెలంగాణలోని నిగూఢ రత్నాలు..

## ఈ 8 దర్శనీయ ప్రాంతాలు..!

హైదరాబాద్: కరోనా మహమ్మారి కారణంగా గత రెండేండ్ల నుంచి సరదాగా విహారయాత్రలు, తీర్థయాత్రలు చేసేవాళ్ల సంఖ్య తగ్గిపోయింది. అయితే, ప్రస్తుతం వైరస్ కట్టడి కోసం వ్యాక్సిన్‌లు సమృద్ధిగా అందుబాటులోకి రావడంతో మళ్లీ పర్యటనలు ఊపందుకుంటున్నాయి. కానీ, మునుపటికి ఇప్పటికి ప్రాధాన్యతలు మారాయి. కరోనా భయాల నేపథ్యంలో జనం గతంలోలా సుధూర ప్రాంతాలకు వెళ్లేందుకు ఇష్టపడటంలేదు. దగ్గరి ప్రాంతాలనే ఎంచుకుంటున్నారు. కాబట్టి తెలంగాణలో ఇప్పటికీ చాలామందికి తెలియని రత్నాలవంటి 8 దర్శనీయ ప్రాంతాల గురించి ఇక్కడ తెలియజేస్తున్నాం.



మల్లారం ఫారెస్టులోని 145 కోట్ల ఏండ్ల నాటి అతిపురాతన శిల..

### మల్లారం ఫారెస్ట్



ఇది ఉరుకులు, పరుగుల పట్టణజీవనశైలికి దూరంగా నిజామాబాద్ జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో ఉన్నది. అనువైన రవాణా సౌకర్యం కూడా కలిగిన ఈ ప్రాంతానికి హైదరాబాద్ నగరం నుంచి కేవలం 200 కిలోమీటర్ల దూరం మాత్రమే. ఫారెస్ట్ ట్రెక్కులు, ప్రసిద్ధ బౌద్ధ దేవాలయాలు, వ్యూపాయింట్ టవర్ ఇక్కడి ప్రత్యేక ఆకర్షణలు. అంతేగాక వలస పక్షులు, జంతువులు 145 కోట్ల సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతన శిల మనలను ప్రకృతి ఒడిలోకి తీసుకెళ్తాయి. ఆదిమకాలపు పరిసరాలు, స్వచ్ఛమైన గాలి, పక్షుల కిలకిలారావాలు మనలను మంత్రముగ్ధులను చేస్తాయి. ప్రకృతి ప్రేమికులకు ఇంతకంటే ఇంకేం కావాలి%ా?

### యెల్లేశ్వరగట్టు ద్వీపం

ఈ చూడచక్కని యెల్లేశ్వరగట్టు ద్వీపం నాగార్జునసాగర్ డ్యామ్ బ్యాక్ వాటర్‌లో ఉన్నది. ఈ ద్వీపం మర్మ ద్వీపంగా ప్రసిద్ధి చెందింది. నాగార్జునసాగర్ డ్యామ్ బ్యాక్ వాటర్స్ మధ్యలో ఉన్న ఈ ద్వీపం చూపరులను ఆకట్టుకుంటున్నది. చాలాకాలంగా మరుగునపడిన ఈ ద్వీపానికి హైదరాబాద్ నుంచి మూడు గంటల్లో చేరుకోవచ్చు. దూరం 169 కిలోమీటర్లు. ఈ ద్వీప శిఖరానికి బోటు సౌకర్యం ఉంటుంది. అక్కడ ఒకరాత్రి బసచేయడం వర్ణించలేని అనుభూతి. రూ. 1500 చెల్లిస్తే మత్స్యకారులు అక్కడికి తీసుకెళ్తారు. రాత్రి బస అక్కర్లేదనుకునేవారు రూ. 200 టికెట్‌తో వెళ్లిరావచ్చు.

### జన్నారం ఫారెస్ట్

ప్రకృతి రమణీయమైన ఈ అభయారణ్యాన్ని సందర్శించేందుకు శీతాకాలం అనువైనది. ఇక్కడ అటవీ జీవరాశులను వీక్షించడానికి జీప్ సఫారీల వంటి సౌకర్యాలు ఉంటాయి. అడవుల్లోని అరుదైన జంతువులను చూడటానికి బస వసతి కూడా ఉంటుంది. హైదరాబాద్ నుంచి 290 కి.మీ దూరం, నిర్మల్ నుంచి 80 కి.మీ. దూరం ఉంటుంది. అక్కడి నుంచి 50 కి.మీల దూరంలో కడెం ప్రాజెక్టు ఉంటుంది. కడెం నుంచి మరో మరో 30 కి.మీ.లు ప్రయాణిస్తే జన్నారానికి చేరుకోవచ్చు.

### దేవరకొండ కోట



రాష్ట్రంలో అద్భుతమైన నిర్మాణ సౌందర్యంగల, నిగూఢ రత్నాలు కలిగిన అపురూప కట్టడంగా దేవరకొండ కోటను చెప్పవచ్చు. నల్గొండలోని దేవరకొండ అనే చిన్న గ్రామంలో ఉన్న ఈ కోట ఉన్నది. కోటలోని ప్రతి మూలలో అక్కడి పాలకుల ధైర్యసాహసాలు, పోరాట పటిమలు, విజయాలకు సంబంధించిన గాథలు కనిపిస్తాయి. ఇవన్నీ సందర్శకులను చారిత్రిక పుటల్లోకి తీసుకెళ్తాయి. ఈ కోటపై నుంచి పరిసరాల్లోని ఏడు కొండలను, భారీ బండరాళ్లను, దట్టమైన అడవిని దర్శించవచ్చు. హైదరాబాద్ నుంచి 117 కిలోమీటర్ల దూరంలో ఈ కోట ఉన్నది. నాగార్జునసాగర్ దారిగుండా మూడు గంటల్లో చేరుకోవచ్చు. నల్లగొండ టౌన్ నుంచి కేవలం గంట సమయం మాత్రమే పడుతుంది.

### నగునూరు కోట

రాష్ట్రంలోని కాకతీయ రాజవంశానికి చెందిన అత్యంత ముఖ్యమైన కోటలలో నగునూరు కోట కూడా ఒకటి. ఈ కోట 12వ, 13వ శతాబ్దాలకు చెందిన పలు ఆలయాలకు నిలయం. కోట లోపల కల్యాణి, చాళుక్య, కాకతీయుల కాలం నాటి అనేక శిథిలమైన దేవాలయాలు ఉన్నాయి. మధ్యయుగకాలంలో ఈ కోట రాజకీయ, మతపరమైన కార్యక్రమాలకు కేంద్రంగా విలసిల్లినదని ఇక్కడ లభించిన శాసనాలను బట్టి తెలుస్తున్నది. ఈ నగునూరు కోట జగిత్యాల పట్టణానికి సమీపంలో ఉన్నది. కరీంనగర్ జిల్లా కేంద్రానికి 61 కిలోమీటర్ల దూరంలో, జగిత్యాల దాదాపు 11 కి.మీ దూరంలో ఉన్న ఈ కోటకు రోడ్డు మార్గంలో చేరుకోవచ్చు.

### ఖిలా ఘన్‌పూర్

ఖిలా ఘన్‌పూర్ రాష్ట్రంలోని అత్యంత చారిత్రకత కలిగిన ప్రదేశాలలో ఒకటి. మహబూబ్‌నగర్ సమీపంలో ఉన్న ఈ కోట గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. మీరు మీ విలువైన సమయాన్ని ప్రకృతి అందాల నడుమ ప్రశాంతంగా గడుపాలని చూస్తున్నట్లయితే.. తప్పక అన్వేషించాల్సిన ప్రదేశం ఇదే. కింద నుంచి ఈ కోటపైకి వెళ్లడానికి రెండు గంటల సమయం పడుతుంది. కోటపైకి ఎక్కేసరికి బాగా అలసిపోయినప్పటికీ.. దానిపై నుంచి అందమైన ప్రకృతిని వీక్షించగానే మీ అలసట మటుమాయం అవుతుంది. కోటపై నుంచి ఘన్‌పూర్ చెరువు కడు సుందర దృశ్యంగా కనిపిస్తుంది.

### గౌతమేశ్వరాలయం



మంథనిలోని ఈ గౌతమేశ్వర ఆలయం గొప్ప చారిత్రకమైన పురావస్తు, మతపరమైన ఆధారాలకు సాక్షీభూతంగా నిలిచింది. ఈ ఆలయం వేద అభ్యాసానికి పురాతన ఉదాహరణగా పరిగణించబడుతున్నది. నాడు అందంగా చెక్కబడిన ఈ ఆలయం ఇప్పుడు శిథిలావస్థకు చేరిన గోడలు, చెట్ల పొదలు కమ్మిన శిల్పాలతో శిథిలావస్థలో ఉన్నది.

### పాకాల చెరువు

పాకాల చెరువు క్రీ.శ. 1213 నాటిది. ఇది పూర్తిగా ఈ మానవ నిర్మిత సరస్సు. అభయారణ్యం లోపల ఉన్నది. ఈ చెరువు వీక్షణం ఒక కొత్త అనుభూతినిస్తుంది. అక్కడికి చేరుకోగానే మీకు ప్రకృతి రమణీయమైన మలుపుల రోడ్లు, అంతులేని విశాలమైన పచ్చని ప్రదేశాలు, రోడ్‌సైడ్ స్టాల్స్, స్నేహపూర్వక మనుషులు స్వాగతం పలుకుతారు. ఈ చెరువును పూర్తిగా వీక్షించాలంటే రూ. 300 ఇచ్చి బోట్‌లో వెళ్లవచ్చు. అక్కడి వెళ్లేవారికి పాకాలలోని హరిత హోటల్‌లో వసతి సౌకర్యం కూడా ఉన్నది. ఈ చెరువుకు చేరుకోవడానికి హైదరాబాద్ నుంచి నాలుగు గంటలు, వరంగల్ నుంచి 30 నిమిషాల సమయం పడుతుంది.



# పెయింటింగ్ లెహంగా.. కొంచెం వెస్ట్రన్ స్టైల్‌లో..!

వేడుక అయినా అమ్మాయిలకు వెంటనే గుర్తుకు వచ్చేది లెహంగా! పూర్తి సంప్రదాయంగా కాకుండా... కొంచెం వెస్ట్రన్ స్టైల్ కూడా మిక్స్ అవాలని కోరుకుంటారు. అందుకు సరైన ఎంపిక ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌తో ముస్తాబు చేసిన ముచ్చటైన లెహంగా!! దినచర్యలో భాగంగా ఉదయాన్నే పూలను సేకరించే చేతులు, అందంగా అలంకరించుకుంటున్న అతివలు, ఆనంద నృత్యకేళీ, అంబారీ యాత్ర... బొమ్మలా కనిపించే అమ్మాయిల లెహంగా పైన రూపుదిద్దుకున్న అందమైన ఈ బొమ్మలు మరింత ఆకర్షణీయంగా చూపులను కొల్లగొడుతున్నాయి. సంప్రదాయ వేడుకలకు, వెస్ట్రన్ గెట్ టు గెదర్‌లకు మరిన్ని వన్నెలను అద్దుతున్నాయి. ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌లో వచ్చిన కొత్త నైపుణ్యాలు, మరిన్ని డిజైన్లు లెహంగాలను మరింత వైభవంగా అలంకరిస్తున్నాయి. ఎంబ్రాయిడరీ-పెయింటింగ్ కాంబినేషన్‌లోనూ వచ్చే డిజైన్లు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.





# రూ.99కే గూగుల్ ప్లే పాస్.. దీని వల్ల ఏంటి ఉపయోగం?

ఈరోజుల్లో స్మార్ట్‌ఫోన్లు వాడనివాళ్లు చాలా తక్కువ. రోజురోజుకూ స్మార్ట్‌ఫోన్ల వినియోగం విపరీతంగా పెరిగిపోతోంది. మన దేశంలో ఆండ్రాయిడ్ ఫోన్లనే ఎక్కువగా జనాలు వాడుతారు. ఎందుకంటే ఆ ఫోన్లే చీప్ అండ్ బెస్ట్. ఐఫోన్ కొనాలంటే వేలకు వేలు వెచ్చించాల్సిందే. ఐఫోన్ ఐవోఎస్‌తో పని చేస్తుంది. ఇతర స్మార్ట్‌ఫోన్లన్నీ ఆండ్రాయిడ్ ఓఎస్‌తో నడుస్తాయి. ఆండ్రాయిడ్ యాప్స్‌ను గూగుల్ ప్లేస్టోర్ ద్వారా ఇన్‌స్టాల్ చేసుకోవాల్సి ఉంటుంది.అందులో కొన్ని ఫ్రీ యాప్స్ ఉంటాయి. మరికొన్ని ప్రీమియం యాప్స్ ఉంటాయి. ప్రీమియం యాప్స్ కొనుగోలు చేయాలంటే కొంత డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. మరికొన్ని యాడ్స్ ఫ్రీ యాప్స్ కూడా ఉంటాయి. దానికోసమే.. గూగుల్ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను తీసుకొచ్చింది. 2019లోనే యూఎస్‌లో ఈ సర్వీస్ అందుబాటులోకి రాగా.. భారత్‌లో తాజాగా ఈ సర్వీస్ అందుబాటులోకి వచ్చింది.దాన్నే గూగుల్ ప్లే పాస్‌గా పిలుస్తారు. దీనికి సబ్‌స్క్రైబ్ చేసుకోవడానికి నెల వారీ ప్లాన్స్ ఉంటాయి.. వార్షిక ప్లాన్స్ ఉంటాయి. నెలకు రూ. 99 లేదా.. సంవత్సరానికి రూ. 889 చెల్లించాల్సి ఉంటుంది. గూగుల్ ప్లే పాస్‌కు సబ్‌స్క్రైబ్ చేసుకున్నాక.. వివిధ యాప్స్, గేమ్స్‌కు కేవలం ఈ పాస్ ఉన్నవాళ్లకే యాక్సెస్ ఉంటుంది. స్పోర్ట్స్, పజిల్స్, యాక్షన్ గేమ్స్ లాంటి వాటి యాక్సెస్ ఉంటుంది. పాపులర్ గేమ్స్ అయిన జంగిల్ అడ్వెంచర్స్, వరల్డ్ క్రికెట్ బ్యాటిల్ 2, మాన్యుమెంట్ వ్యాలీ లాంటి యాప్స్‌ను ఈ పాస్ ద్వారా యాక్సెస్ చేసుకోవచ్చు.

# కాసులు కురిపిస్తున్న కరివేపాకు


### ఏడాదికి రూ.1.60 లక్షల ఆదాయం

### తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ లాభం

### ఒకటిన్నర ఎకరాల్లో కరివేపాకు, కొత్తిమీర, మెంతెం కూర సాగు

### ఆదర్శంగా నిలుస్తున్న జంగం జగదీశ్

**బొంరాస్‌పేట:** తక్కువ నీటితో ఎక్కువ సాగు చేయొచ్చన్న ఆలోచన తక్కువ మంది రైతుల్లో ఉంటుంది. మండలంలోని రేగడిమైలారం గ్రామానికి చెందిన ఎంపీటీసీ జంగం జగదీశ్ తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ సాగు చేస్తూ లాభాలను గడిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. జగదీశ్‌కు హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారికి పక్కన రెండున్నర ఎకరాల పొలం ఉన్నది. 2019 మే నెలలో బోరు వేస్తే ఐదు అంగుళాల నీళ్లు పడ్డాయి. సమృద్ధిగా ఉన్న నీటితో రెండున్నర ఎకరాల్లో లాభాలు వచ్చే కరివేపాకు పంటను సాగు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఆ ఏడాది జూలై నెలలో రూ. 15 వేలతో 40 కిలోల కరివేపాకు విత్తనాలను కొనుగోలు చేసి 30 గుంటల పొలంలో విత్తాడు. పొలం దున్ని విత్తనాలు వేసే వరకు రూ. 50 వేలు ఖర్చయ్యాయి. సంకరజాతి విత్తనాలు కావడంతో ఆరు నెలల తరువాత 2020 జనవరిలో కరివేపాకు చెట్లు పెరిగాయి. జనవరి నుంచి నేటి వరకు కరివేపాకుతో రోజుకు రూ.వెయ్యి సంపాదిస్తున్నాడు. కరివేపాకు రెమ్మలను కట్టలుగా కట్టి తాండూరు, కొడంగల్, పరిగి పట్టణాలకు వెళ్లి రూ. 2లకు ఒక కట్ట చొప్పున వ్యాపారులకు అమ్మి వస్తున్నాడు. కరివేపాకుతో ఏడాదికి రూ. 1.60 లక్షల ఆదాయం వచ్చిందని జగదీశ్ తెలిపాడు. ఒకసారి విత్తనాలను నాటితే 25 సంవత్సరాల వరకు చెట్ల నుంచి కరివేపాకు తీసుకోవచ్చని పేర్కొంటున్నాడు. నీటి వినియోగం కూడా చాలా తక్కువని, వేసవి, చలి కాలంలో పదిహేను రోజులకు ఒకసారి నీళ్లు పెడితే సరిపోతుందని చెప్పాడు. వర్షాకాలంలో కురిసే వర్షంతోనే కరివేపాకు పెరుగుతుందని తెలిపాడు. తరుచూ కలుపు తీస్తూ, పురుగు రాకుండా మందులు పిచికారీ చేస్తూ మొక్కలను జాగ్రత్తగా కాపాడుతున్నానని వివరించాడు.



# లవ్ మ్యారేజి చేసుకోవాలని అనుకుంటున్నారా?

## ఇక్కడి అమ్మాయిల ఓపెన్ ఆఫర్

'మా గ్రామంలోని అందమైన, చలాకీ అమ్మాయిలకు పనిమంతులైన పెండ్లి కొడుకులు కావలెను. మీ నైపుణ్యం, తెలివితేటలు ఉపయోగించి ఇక్కడి అమ్మాయిలను ప్రేమించి పెండ్లి చేసుకునే సదుపాయం కూడా కలదు. ఏదో పేరుకు మాత్రమే ప్రేమిస్తే సరిపోదు.. ఇరుపక్షాలు ఒప్పుకొంటేనే వివాహం. అయితే, ఆ తర్వాత మా గ్రామంలో ఉండేందుకు మాత్రం అబ్బాయిలకు కొన్ని నియమ నిబంధనలు ఉంటాయి' అంటూ ఆ మధ్య ఓ ప్రకటన హోరెత్తింది. ఆసక్తికరంగా ఉంది కదూ! అయితే, చదవండి.

ఉదయం పదింటికి నిద్రలేచి, బెడ్ కాఫీ తాగి, స్నానం చేసి.. ఆ తర్వాత పనులు చూసుకునే రకం కాదు అక్కడి అమ్మాయిలు. కోడి కూతతో మేల్కొంటారు. పలుగూ పార పట్టుకొని పొలానికెళ్తారు. ఉదయమంతా పొలం పనులు చూసుకొని, మధ్యాహ్నం చదువుకుంటారు. సాయంత్రం మళ్లీ చిన్నచిన్న పనులుంటే పూర్తిచేసుకొని చర్చికి వెళ్తారు. 'మదర్ హౌస్'లో తోటి యువతులతో పాటలు పాడుతూ, కథలు చెప్పుకొంటూ సరదాగా కాలక్షేపం చేస్తారు. మంచీచెడ్డ మాట్లాడుకుంటారు. కుటుంబానికి, బంధాలకు, బంధుత్వాలకు చాలా మర్యాద ఇస్తారు. పొలం పనికి వెళ్తారు కదా.. నల్లగా, చామనఛాయతో ఉంటారేమో అనుకోకండి. అప్సరసలకు తీసిపోరు. దేవకన్యలను తలపించే దేహాలు వారివి. ముట్టుకుంటే కందిపోయే రకం. అలాంటి అమ్మాయిలు సరైన జోడీ కోసం వెతుకుతున్నారు. మీరింకా బ్రహ్మచారులా? పెండ్లీడు వచ్చిందా? విదేశీ అమ్మాయిలను ప్రేమించి సంప్రదాయబద్ధంగా పెండ్లి చేసుకునే కోరిక ఉందా? అయితే బ్రెజిల్‌లోని నోయివా డొ కోర్డెరో వెళ్లండి.



### ఇదీ ఆ ఊరి కథ..

బ్రెజిల్‌కు చెందిన మారియా సెన్హోరిన్హా 1891లో ఓ వ్యక్తిని ప్రేమించింది. అయితే అతనికి అప్పుడే పెండ్లి చేసుకునే ఉద్దేశం లేదు. అయినా బలవంతంగా మనువాడింది. ఆ చర్యతో మారియాను బంధువులు, చర్చి పెద్దలు బహిష్కరించారు. డొ కోర్డెరో గ్రామానికి వచ్చింది నోయివా. అక్కడే స్థిరపడింది. అనంతరం పురుషాధిక్యత లేని సమాజాన్ని ఏర్పాటు చేయాలనుకుంది. ఆ ప్రయత్నంలో విజయవంతం అయింది. అయితే, 1940లో వారి విధానాలు నచ్చని ఓ పాస్టర్ అక్కడ ఓ చర్చిని స్థాపించాడు. తర్వాత ఓ సొసైటీని ఏర్పాటుచేశాడు. ఆ గ్రామ మహిళలకు కొన్ని పరిమితులు విధించాడు. వాటివల్ల వారు మరింత పేదవారిగా మారారు. దీంతో ఆ చర్చిని కూలగొట్టి, తమకు నచ్చిన విధంగా మరో చర్చిని నిర్మించారు అక్కడి మహిళలు. తమకంటూ కొన్ని ఆచారాలు, పద్ధతులు, నిబంధనలు పెట్టుకున్నారు. వాటిని అతిక్రమించడానికి వీలు లేదు.

### మూడు షరతులు..

ఇక్కడి అమ్మాయిలను పెండ్లి చేసుకోవాలంటే.. ముఖ్యంగా మూడు షరతులు. ఏ ఒక్కటి అతిక్రమించినా మళ్లీ ఇంటిబాట పట్టాల్సిందే. ఇంతకీ ఆ కండిషన్లు ఏమిటంటే? ఒకటి.. వంట. రెండు.. అంట్లు తోమడం, బట్టలు ఉతకడం. మూడు.. టాయిలెట్ కడగడం. 'ఓసోస్! అదెంత పని. అవన్నీ మాకు వచ్చు కదా' అంటారేమో.. ఆ మూడింటినీ మీ ఒంట్లో సత్తువ ఉన్నంత కాలం చేయాలి. అక్కడి అమ్మాయిలు స్వతంత్రులు. ఏ పనిచేసినా ఆలూమగలు కలిసే చేయాలి. లింగ భేదం ఉండదు. ఏ బాధ్యతైనా సమానంగా పంచుకోవాల్సిందే. అమ్మాయి వంట చేస్తే, అబ్బాయి కూరగాయలు తరగాలి. అబ్బాయి వంట చేస్తే అమ్మాయిలు స్వచ్ఛందంగా కాయగూరలు తరుగుతారు. ఎన్ని బట్టలున్నా ఇద్దరూ కలిసే ఉతకాలి. టాయిలెట్ క్లీనింగ్ బాధ్యత మాత్రం అబ్బాయిలదే. స్వేచ్ఛగా బతకడం వారికి పుట్టుకతో వచ్చిన హక్కు. అలా అని విశృంఖలత్వం ఉండదు. ఎవరికి ఎవరూ యజమాని కాదు. మరొకరికి బానిసలు కానేకారు. సమానత్వం వారి నినాదం.


### శ్రమైక జీవనం..

నోయివా డొ కోర్డెరో గ్రామంలోని అమ్మాయిలు స్వేచ్ఛాజీవులు. వారి జీవన విధానంఆసక్తికరం. అక్కడ ఏ అమ్మాయి ఇల్లు కట్టుకోవాలనుకున్నా.. మిగతావారంతా ఆ పనిలో పాల్గొంటారు. వ్యవసాయమే వీరి జీవనాధారం. పొలంలో తలో పనిచేస్తారు. పంట పండించడం మొదలు, ఫలసాయాన్ని 60 మైళ్ల దూరంలోని మార్కెట్‌కు తరలించడం వరకూ ఒకరికొకరు సాయపడుతుంటారు. ఉపాధి కోసం సొంత వ్యాపారాలూ ప్రారంభించారు. అయినా సరే, వేకువజామునే లేచి పొలాలకు వెళ్తారు. స్వీట్‌కార్న్, మిరియాలు, బెండకాయలు, చింత పండు ప్రధాన పంటలు. పరస్పర ప్రేమ, గౌరవం, అందమైన కుటుంబం.. ఆ మగువల ఆశలు! ఆ కలల్ని నిజం చేస్తామని మాటివ్వగలిగితే.. కల్యాణ ప్రాప్తిరస్తు!

# గుంపులో గోవిందకు కాలం చెల్లింది..
# అంతా క్రేజీ క్రియేటివ్స్ మాయ

నలుగురితో నారాయణ.. గుంపులో గోవింద.. ఇప్పుడు వర్కవుట్ అయ్యే కాన్సెప్ట్ కాదు! సాంకేతిక, సమాచార విప్లవం వచ్చాక.. కొత్తదనమనేది పాతబడి.. అర్థం మార్చుకున్నాక..కొంచెం క్రేజీ ఆలోచనే సృజనగా పబ్లిక్ డొమైన్‌లో గుర్తింపు పొందాక.. నలుగురితో నారాయణలకు గుంపులో గోవిందులకు కాలం చెల్లిపోయింది! క్రియేటివిటీ ఎంత హద్దులు దాటితే అంత యూనిక్‌గా మన్ననలందుకుంటోంది! ఈ ధోరణి పబ్లిసిటీ రంగంలో పోస్టరేసినట్టు కనపడుతోంది.. అలాంటి కొన్ని ప్రచారాలు.. ప్రకటనలు మీ 'ఫన్'డే కోసం పులిరాజా గుర్తున్నాడా? 'పులిరాజాకు ఏమైంది?' అంటూ పెద్ద పెద్ద అక్షరాలతో వెలసిన హొర్డింగ్స్ గుర్తుకొచ్చాయా? దాదాపు రెండు దశాబ్దాల కిందటి విషయం. ఈ ఏకవాక్య ప్రకటన అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలందరిలో ఎక్కడలేని కుతూహలాన్ని కలిగించింది. ఒక్క ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏంటి.. దేశవ్యాప్తంగానే (ఆయా భాషల్లో) సంచలనం సృష్టించింది. ఆ తర్వాత దానికి కొనసాగింపుగా మరో ప్రకటన వచ్చింది.. 'పులిరాజాకు ఎయిడ్స్ వస్తుందా?' అంటూ.ఇదీ అంతే ఆసక్తిని.. సెన్సేషన్‌ను రేకెత్తించింది. ఎయిడ్స్ ఉనికిలోకి వచ్చిన కొత్తలో దాని మీద ప్రజలకు అవగాహన కల్పించేందుకు చేసిన ప్రయత్నమే ఆ ప్రచారం. ప్రధానంగా లైంగిక (అపరిచిత వ్యక్తులు, అసురక్షిత ) సంపర్కం ద్వారా సంక్రమించే ఈ వ్యాధి గురించి ఎంత చర్చిస్తే అంత అవగాహన పెరుగుతుంది.. గుట్టుగా ఉంటే వ్యాధి బారిన పడే ప్రమాదం ఉంటుంది అనే చైతన్యాన్ని పెంపొందిచండం కోసం ఈ ప్రకటనను అలా డిజైన్ చేశారు. అందుకే 'ఎయిడ్స్ గురించి మాట్లాండి.. నిశ్శబ్దాన్ని ఛేదించండి' అనే ట్యాగ్‌లైన్‌నూ జోడించారు. ఆ ఉద్దేశం నెరవేరింది. దీని మీద పెద్ద చర్చే జరిగింది. ఎలాగోలా ఎయిడ్స్ అనే మాట జనాల మస్తిష్కాల్లో ముద్రపడిపోయింది. అది స్పృహను పెంచింది. ఎయిడ్స్‌పై అప్పటి వరకు చేసిన ప్రచారమంతా ఒకెత్తు పులిరాజా ఒక్కడు ఒకెత్తు అనేట్టుగా నిలిచిపోయింది.ఇలాంటి ప్రకటనలు చాలానే ప్రజల మెదళ్లను వశపరచుకున్నాయి. ఆ జాబితాలో కరపత్రాల నుంచి కమర్షియల్ యాడ్స్ దాకా చాలానే ఉన్నాయి. ఇంకా చెప్పాలంటే కళలూ అందులో చేరాయి. దానికి ఉదాహరణ పాప్ లెజెండ్ మైకేల్ జాక్సన్. నిజానికి ఇలాంటి చిత్రమైన స్టంట్‌తోనే పాప్ అభిమాన ప్రపంచం ఒక్కసారిగా ఆయన వైపు తలతిప్పింది. మైకేల్ జాక్సన్ 'థ్రిల్లర్' ఆల్బమ్ తెలుసు కదా! లవ్, మ్యూజిక్, డ్యాన్స్ అనే ఎవర్‌గ్రీన్ ఫార్ములాకు మనిషిని పీక్కుతినే జాంబీని జోడించి శ్మశానంలో చిత్రీకరించిన పాట. అప్పటి వరకు అతని ఏ పాటకు, డాన్స్‌కు రాని స్పందన, అభిమాన వెల్లువ థ్రిల్లర్‌తో వచ్చింది. అతనికంటూ ఓ ఫ్యాన్ బేస్‌ను ఏర్పాటు చేసింది. ఆ టైమ్‌లో ఎవరి ఊహకూ అందని ప్రయోగం అది.ఆ విజయం మైకేల్‌ను మళ్లీ వెనక్కి తిరిగి చూసుకోనివ్వలేదు. ఇలా తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో ఎక్కువ మంది దృష్టిని ఆకట్టుకోవాలంటే అందరూ నడిచే దారిలో నడిస్తే కుదరదు. ఔట్ ఆఫ్ ది బాక్స్ ఆలోచించాలి. ఎవ్వరూ చేయనిది చేయాలి. బడా స్టార్ల పరిమితుల్లో లేనిది, బిగ్‌షాట్స్‌కు సాధ్యం కానిది, కార్పొరేట్స్‌కు చిక్కని మ్యాజిక్ ఒకటి క్రియేట్ చేయాలి. అది నలుగురి నోళ్లల్లో నానుతుంది. ఆ ప్రచారమే వ్యాపారాన్నయినా.. సినిమానైనా లాభాల్లో నడిపిస్తుంది. అందుకే పబ్లిసిటీ కొత్త పద్ధతుల్లో కనిపిస్తోంది.

**చెరిగిపోదులే..** ఈ సమ్‌థింగ్ డిఫరెంట్ ధ్యాసలోని కొన్ని ఆలోచనలు.. ప్రగతిపథాన్ని స్పీడ్ బ్రేకర్లలా స్లో చేస్తున్నాయి అప్పుడప్పుడు. ముఖ్యంగా మహిళలకు సంబంధించి. ఉదాహరణకు కెమ్లిన్ మార్కర్ పెన్ యాడ్. ఇందులో భార్యకు సిందూరం బదులు మార్కర్ పెన్నుతో బొట్టు పెడతాడు భర్త. అనారోగ్యంతో మంచాన పడి అతను చనిపోతాడు. ఆమె బొట్టును చెరిపేందుకు ప్రయత్నిస్తుంటారు ఇతర స్త్రీలు. మార్కర్‌తో భర్త దిద్దిన ఆ బొట్టు చెరిగిపోదు. దీంతో ఆ భర్త ప్రాణాలతో లేచి కూర్చుంటాడు. ఇంచుమించు ఇది సతీ సావిత్రి కాన్సెప్ట్‌ను తలపిస్తుంది. అయినా ఆ యాడ్‌లో ఉన్న యూనిక్‌నెస్‌తో అది సక్సెస్ అయింది.లైటర్‌వీన్‌లో సుతిమెత్తగా కాస్త హాస్యరస ప్రధానంగా తీశారు కాబట్టి కొంచెం లోతుగా చూస్తే తప్ప దీని వెనుకున్న ముత్తయిదువ సెంటిమెంట్ అర్థంకాదు. క్రియెటివిటీకి పరాకాష్టగా కనిపించే ఇంకో యాడ్ హాథీ సిమెంట్స్ యాడ్. ఆత్మలు కూడా దూరలేనంత దృఢంగా తమ సిమెంట్‌తో కట్టిన నిర్మాణాలుం టాయని శ్మశానం, దెయ్యాలు, ఆత్మలు నేపథ్యంగా రూపొందించిన ఆ యాడ్ ద్వారా తన ప్రోడక్ట్‌ను ప్రమోట్ చేసుకుందీ కంపెనీ.



**ఛోటేమియా బడేమియా:** ఈ కామర్స్ బూమ్ మొదలైన కొత్తలో అది వ్యాపార ప్రకటనలకు ప్లాట్‌ఫామ్‌గా మారింది. కానీ ఆ ప్రకటనలు ఇలా స్టార్ట్‌కాగానే అలా రిమోట్ నొక్కే వాళ్లు లేదా స్కిప్ బటన్ మీదకు కర్సర్‌ను తీసుకె ళ్లేవాళ్లు. అలాంటిది ఆ రిమోట్‌నే స్కిప్ చేశాయి ఫ్లిప్‌కార్ట్ యాడ్స్. చిన్న పిల్లలను పెద్ద వాళ్ల గెటప్‌లో చూపిస్తూ రొటీన్‌కు భిన్నంగా ఫ్లిప్‌కార్ట్ చేసిన ప్రయత్నం ఫ్లాష్‌సేల్‌లా సక్సెస్ అయ్యింది. అమెజాన్ దెబ్బకు అప్పటి వరకు ఉన్న ఈ కామర్స్ సైట్స్ చతికిలబడుతున్న సమయంలో ఈ యాడ్స్ .. మార్కెట్‌లో ఫ్లిప్‌కార్ట్ నిలదొక్కుకునేందుకు సాయపడ్డాయి.

**చూడక తప్పదు:** విలక్షణమైన ప్రకటనల ఫ్రేమ్‌లో సినిమా పబ్లిసిటీ, ట్రైలర్స్ కూడా ఇముడుతాయి. సినిమా అంటేనే లార్జర్ దాన్ లైఫ్ కలలకి దృశ్యరూపం. సినిమాకే కాదు వాటి ట్రైలర్లకూ లార్జెర్ దాన్ లైఫ్ ఉంటుందని నిరూపించి బాక్సాఫీస్‌ను ఫుల్ చేసుకుంది లక్ష్మీ గణపతి ఫిల్మ్స్. హాలీవుడ్ సినిమాలను తెలుగులోకి డబ్ చేసేది ఈ సంస్థ. పెక్యూలియర్.. హై పిచ్ వాయిస్‌తో 'లక్ష్మీ గణపతి ఫిల్మ్స్ 'సముద్రపుత్రుడు'.., 'దెయ్యాల కోట'.., 'వింత ప్రపంచం' అంటూ టీవీ, రేడియో ప్రకటనల్లో చెబుతుంటే.. వినే వాళ్లకు ఈ సినిమా చూడకపోతే తమ కళ్లు దండగ అనే భావన కలిగేది.

**జూ జూ..**వైవిధ్యమైన ప్రకటనల ట్రెండ్‌లో టెలికమ్ సేవల కంపెనీలూ తమ ఐడియాలను నమోదు చేసుకున్నాయి. వీటిల్లో వొడాఫోన్ క్రియేట్ చేసిన జూ జూలది చెప్పుకోదగ్గ పాత్ర. వీటితో పండించిన ప్రకటనలే ఆ కంపెనీ బిజినెస్‌కు కాసుల సిగ్నల్స్ అందించాయి. అంతేనా ఐపీఎల్ (ఇండియన్ ప్రీమియర్ లీగ్)ను ఐఎఫ్ఎఫ్(ఇండియన్ ఫ్యామిలీస్ ఫేవరెట్)గా మార్చలేదూ! నిజానికి వొడాఫోన్ జూ జూలు దేశంలోకి ఎంట్రీ ఇచ్చింది కూడా ఐపీఎల్ ద్వారానే. ఈ మ్యాచ్‌ల మధ్యలోనే కదా వీటిని పెట్టి వొడాఫోన్ తన ప్రచార ప్రకటనలను ప్రసారం చేసింది. క్రికెట్ అభిమానులు ఐపీఎల్ కోసం టీవీ ముందు కూర్చుంటే వాళ్ల కుటుంబ సభ్యులు ఈ జూ జూల యాడ్స్ కోసం టీవీ ముందు ఆసీనులయ్యేవారు. అలా వారూ ఐపీఎల్‌కు అడిక్ట్ అయ్యారు. ఏలియన్స్ రూపంలో మాటల్లేకుండా జూజూలు చేసే అల్లరి వొడాఫోన్‌కు ఎంతటి పబ్లిసిటీనిచ్చిందో ఐపీఎల్‌కూ అంతటి క్రేజ్‌ను తెచ్చింది. అయితే ఇంచుమించు ఓ దశాబ్దం కిందట మిరిండా కూల్ డ్రింక్ కూడా ఇలాగే మాటల్లేని జూ జూలను పోలిన గుండు క్యారెక్టర్లతో మార్కెట్లోకి వచ్చింది. డ్రింక్ సంగతేమో కానీ ప్రచారంతో మాత్రం జనాల్ని చిల్ చేసింది.

**స్మార్ట్ కాకి:** ఇది హార్డ్ వర్క్ కాలం కాదు.. స్మార్ట్ వర్క్ కాలం. అందుకే నాటి కథల్లోని క్యారెక్టర్స్ కూడా నేటి కాలానికి అప్ డేట్ అవుతున్నాయి. మనందరి చిన్నప్పటి కాకి కథలోని కాకి కూడా. విపరీతంగా దాహమేసిన ఆ కాకి కూజాలో ఉన్న కాసిన్ని నీళ్లల్లో రాళ్లు వేసి.. ఆ నీళ్లను పైకి తెప్పించి దాహం తీర్చుకుని ఎంచక్కా ఎగిరిపోతుంది. కాలం మారినా దాహం మారదు కదా. అందుకే అప్‌డేటెడ్ నేటి కాకికీ దాహం వేస్తుంది. ఆ పక్కనే నాటి చాదస్తపు కాకీ ఉంటుంది తన ముక్కు దూరని చిన్న పాత్రలో ఉన్న కొంచెం నీళ్లల్లో రాళ్లు వేస్తూ. అప్‌డేటెడ్ కాకి దాన్ని వింతగా చూసి తన ముందున్న స్ప్రైట్ బాటిల్‌ను ముక్కుతో పొడిచి.. పౌంటెన్‌గా చిమ్మిన స్ప్రైట్‌తో దాహం తీర్చుకుని కులాసాగా ఫ్లై అవుతుంది. ఇది స్ప్రైట్ యాడ్ క్రియేటివిటీ. వావ్.. వాటేన్ ఐడియా అనిపించక మానదు.. స్ప్రైట్‌ను కొనిపించక మానదు. ఈ వరుసలోకే చేరుతుంది ఫెవికాల్ ప్రకటన కూడా. ఫాంటసీతో వీక్షకుడిని కట్టిపడేయడంలో దానిది ప్రత్యేక శైలి. ఫెవికాల్ నుంచి ఏదైనా యాడ్ వస్తే చూసి వదిలేయకుండా దాని మీద మిత్రబృందంతో చర్చపెట్టేలా చేస్తుంది. చేపలు పట్టడం మొదలు కలలో హీరోయిన్ యాడ్ వరకు థీమ్ ఒక్కటే అయినా దేనికదే భిన్నంగా కనువిందు చేసి జనాలను ఆ బ్రాండ్‌కి అతుక్కుపోయేలా చేస్తుంది.

**పోస్టర్సే స్టార్స్‌గా:** యాడ్ ఫిల్మ్ మేకర్‌గా కెరీర్‌ను ప్రారంభించిన రవిబాబు సినిమా డైరెక్టర్‌గా మారాక తనదైన శైలిని విడిచి పెట్టలేదు. పెద్ద పెద్ద స్టార్ కాస్ట్ లేకుండా కొత్తవాళ్లతో సినిమాలు తీసే రవిబాబు.. తన సినిమాలపై ప్రేక్షకుల అటెన్షన్‌ను సాధించేందుకు డిఫరెంట్‌గా పోస్టర్స్‌ను డిజైన్ చేస్తాడు. కేవలం వెరైటీ పోస్టర్ పబ్లిసిటీ ద్వారానే ప్రేక్షకులను థియేటర్‌కు రప్పిస్తాడు. 'అల్లరి' మొదలు 'నచ్చావులే', 'మనసారా', 'అవును'.. ఇలా తన ప్రతి సినిమాకు రవిబాబు క్రియేట్ చేసిన పోస్టర్లు సినిమా లవర్స్‌నే కాదు సాధారణ ప్రజలనూ ఆకట్టుకున్నాయి. అంతకు ముందు తరంలో వంశీ సినిమా పోస్టర్లు సైతం ఆయనదైన సిగ్నేచర్‌తో ఇట్టే జనాల్లోకి వెళ్లేవి.

**...తిని చూడు:** న్యూవేవ్ పబ్లిసిటీ మెథడ్స్‌లో హొటల్ బిజినెస్ టాప్‌లో ఉంది. తమ ఫుడ్ సెంటర్లకు సమాపక, అసమాపక క్రియలనే నామాలుగా పెట్టి ఈ రకమైన ప్రచారానికి తాలింపేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో స్ట్రీట్ ఫుడ్ కల్చర్ ఊపందుకున్నాక.. అప్పటి వరకు ఉన్న టిఫిన్ సెంటర్లు కాస్తా ఫుడ్‌కోర్ట్, దోసా ఆన్ వీల్స్ ఎట్సెట్రాగా మారాయి. ఈ కొత్త ట్రెండ్ కొత్త పేర్లను తీసుకొచ్చింది. ఇంగ్లిష్ పేర్ల స్థానంలో 'రా.. తిని పో','రా బావ తిని చూడు', 'భలేబావుంది', 'ఉప్పు కారం', 'దిబ్బరొట్టె', 'అద్భుతః', 'కోడికూర చిట్టిగారె', 'దా తిను' వంటి పేర్లు వచ్చి చేరాయి. ఈ ఐడియా బాగా వర్కవుట్ అవడంతో కర్రీ పాయింట్లు, హొటళ్లు కూడా తమ సెంటర్లకు పునః నామకరణం చేసి ఈ కొత్త ఒరవడిలోకి ఎంటర్ అయ్యాయి. 'సెకండ్ వైఫ్ రెస్టారెంట్', 'తిను బకాసుర', 'పొట్ట పెంచుదాం', వంటి పేర్లతో, 'మాయాబజార్', 'వివాహ భోజనంబు' వంటి ఎవర్‌గ్రీన్ హిట్ సినిమాల పేర్లతోనూ రెస్టారెంట్లు తెరచుకున్నాయి. ఫుడీలకే కాదు మీమర్లకూ ఫీడ్ అందించాయి.

**షాకింగ్? సర్‌ప్రైజ్?!** కాన్యే వెస్ట్.. అమెరికన్ సింగర్. అక్కడి యూత్‌కి ఫ్యాషన్ ఐకాన్. రెండేళ్ల కిందట అతను ఇచ్చిన ఓ సర్‌ప్రైజ్‌ను ప్రపంచం ఈనాటికీ మరిచిపోలేదు. అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో నిలబడుతున్నానని, అదీ ట్రంప్‌తో ఉన్న మంచి స్నేహాన్ని చెడగొట్టుకుని మరీ అంటూ ప్రకటించడంతో అంతా షాక్ తిన్నారు. తమ ఫేవరెట్ సెలబ్రిటీ అధ్యక్ష ఎన్నికల్లోనా? అంటూ ఆశ్చర్యానికిలోనైంది అక్కడి యువత. కట్ చేస్తే.. తన కొత్త ఆల్బమ్ కోసం అతను చేసిన పబ్లిసిటీ స్టంట్ అని తేలడంతో.. తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టారు కాన్యే వెస్ట్‌ను.


**అయ్యో వద్దమ్మా..** ఓ వర్షపు వేళ.. సిగ్నల్ పడి ట్రాఫిక్ ఆగిపోతుంది. ఒక కారు వెనుక సీట్ దగ్గరకు ఓ ట్రాన్స్ జెండర్ వచ్చి కారు అద్దాన్ని తడుతుంది మునివేళ్లతో. ఆ ట్రాన్స్‌జెండర్ డబ్బుల కోసం వచ్చిందేమో అనుకుని కార్లో ఉన్న పెద్దావిడ అద్దాలు దించి డబ్బులివ్వబోతుంది. 'అయ్యో వద్దమ్మ టీ ఇవ్వడానికి వచ్చాను' అంటూ తన చేతిలో ఉన్న టీ గ్లాస్‌ను ఆమెకు అందిస్తుంది. టీ తీసుకుని నిండు మనసుతో ఆ ట్రాన్స్‌జెండర్‌ను ఆశీర్వదిస్తుంది ఆ పెద్దావిడ. పేరున్న ఓ టీ బ్రాండ్ యాడ్ ఇది. ఆత్మగౌరవానికి ప్రతీకగా ఈ యాడ్ చాలా పాపులర్ అయింది. ఈ యాడ్ పాపులారిటీని మన పోలీసులూ వాడుకున్నారు.. 'అమ్మో వద్దమ్మా' అంటూ ట్రాఫిక్ మీద ప్రజలకు అవగాహన కల్పించేందుకు. దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు.. ఆ యాడ్ చూపిన ప్రభావం ఎంతటిదో! ఇలా సామాన్యులను ప్రభావితం చేసిన ఎన్నో ప్రకటనలు మీమ్స్‌గా.. రీల్స్‌గా నెట్టింట వెల్లువెత్తుతున్నాయి.

**డాక్టర్లు..స్టాక్ మార్కెట్ ట్రేడర్లు..**

వ్యాపార ప్రమోషన్లకే కాదు ఆఖరికి వెడ్డింగ్ కార్డుల్లోనూ వెరైటీకి పెద్ద పీట వేస్తున్నాయి క్రియేటివ్ మైండ్స్. ఇటీవలి కాలంలో తెలంగాణ యాసలో వెడ్డింగ్ కార్డ్స్ ప్రింట్ చేయడం ఫ్యాషన్‌గా మారింది. దీనికి అదనంగా డాక్టర్లయితే వారి టెర్మినాలజీలో, స్టాక్ మార్కెట్ ట్రేడర్లయితే ఐపీవో, పబ్లిక్ ఇష్యూ, ప్రమోటర్ వంటి పదాలు వాడుతూ శుభలేఖలకు కొత్త శోభను అద్దుతున్నారు. రియల్ లైఫ్ సరే.. రీల్ లైఫ్ పబ్లిసిటీకి సంబంధించి ఇక్కడొక సంగతి చెప్పుకోవాలి. ప్రకటనలతో తన ప్రోడక్ట్‌పై నమ్మకాన్ని.. ఆసక్తిని పెంచేలా చేయడంలో ఒకప్పుడు దేశంలోనే ఎవరూ చేయని సాహసం చేశాడు. కన్నడ దర్శక హీరో ఉపేంద్ర. కథకు.. సినిమాలో పాత్రలకు ఏ సంబంధం లేకుండా సినిమాకు టైటిల్ పెట్టే కొత్త ట్రెండ్‌ను క్రియేట్ చేశాడు. 'ష్', 'ఓం, 'ఏ' వంటి ఒకే అక్షరంతో కూడిన టైటిల్స్ కన్నడనాటే కాకుండా తెలుగులో కూడా సెన్సేషన్ అయ్యాయి. సినిమా టైటిల్స్ వేయడంలో దివంగత దర్శకుడు ఈవీవీది సపరేట్ స్టయిల్. ముఖ్యంగా టెక్నీషియన్స్ టైటిల్ కార్డ్స్ విషయంలో ఆయన పద్ధతే వేరప్పా! ఎడిటర్‌కి కత్తెరేసినోడు అని, కొరియోగ్రఫీకి చిందులేయించింది అని, సంగీతానికి వాయించింది అని.. వాడుక పదాలను వాడేవాడు. దీన్ని సినిమా ప్రమోషన్‌లో న్యూ వేగా భావించవచ్చు. లా చెప్పుకుంటూ పోతే కిరాణా కొట్టు నుంచి కాస్మిక్ ఎనర్జీ దాకా.. ఆయా రంగాలకు చెందిన ప్రోడక్ట్స్ ప్రమోషన్స్ అన్నీ ఒకదానితో ఒకటి సంబంధం లేకుండా పోటీ పడుతున్నాయి క్రియేటివిటీలో. ఆ సృజన కొనుగోళ్లను పెంచుతుందో లేదో తెలియదు కానీ కొనుగోలుదారుల మనసును మాత్రం గెలుచుకుంటోంది. అందుకే మార్కెట్‌లో గూడ్స్ కన్నా సృజనాత్మకమైన ఐడియాలకు మాత్రం పోటీ పెరిగింది. ఆ తిక్క ఉన్నవాళ్లదే గెలుపు మరి!

# మంచి మాట..: ఈ దరి... ఆ దరి


జీవితం ఒక నదిలాంటిది. దాని ఈవలి ఒడ్డు పుట్టుక. పుట్టిన ప్రతి మనిషి జీవనం సాగించాలి. తరువాత, ప్రతి ఒక్కరూ మరణించవలసిందే. ఈ మరణమే ఆవలి ఒడ్డు. అలా ఆవలి వైపుకు చేరుకున్నవారందరూ ఏమయ్యారు.. ఎక్కడికి వెళ్లారు.. తిరిగి మళ్ళీ పుడతారా ఇటువంటి విషయాల మీద భిన్నాభిప్రాయాలున్నాయి.సృష్టి.. సృష్టికర్త.. దేవుడు.. పరమాత్మ.. ఆత్మ.. ఆస్తికత్వం.. నాస్తికత్వం.. శాస్త్రీయావగాహన.. హేతుబద్ధత .. ఇలా ఎన్నో అంశాలు ఉంటాయి. వీటిని బట్టి మన ఆలోచన.. ఆలోచనా విధానం..విశ్వాసం.. నమ్మకం..వైఖరి ఏర్పడి చావు పుట్టుకలను అర్ధం చేసుకుని , వాటిని విశ్లేషించగల శక్తి వస్తుంది.మృత్యువు అంటే మనకు ఎన్ని విభిన్నమైన అభిప్రాయాలున్నా జనన, మరణాల మధ్య మనం గడపవలసిన.. గడిపే జీవితం పట్ల చాలామంది ఒకే ఉద్దేశాన్ని కలిగి ఉంటారు. అరుదుగా లభ్యమైన ఈ జన్మను అర్ధవంతం చేసుకోవాలని తపిస్తారు. సకల ప్రాణరాశిలో ఆలోచనలో.. మేధలో.. తార్కికత లో..నిరంతరం ఎదగగలిగే ఏకైక జీవి మానవుడే.ఇది గ్రహించాడు కనుకనే ఈ సృష్టి లో తన ఉనికికి ఒక సార్ధకత చేకూర్చాలని ఉవ్విళ్ళురుతాడు. ఇక్కడే అందరూ వర్గ వైరుధ్యాలను.. మత విశ్వాసాలను వీడి ఏకభావనులవుతారు. మనసా.. వాచా.. కర్మణా మంచి చేయటానికి ప్రయత్నిస్తారు. కరుణ, ప్రేమలను చూపుతారు. తాము చేసే పనులకు తమ మనస్సునే సాక్షిని చేసుకుంటారు. తోటివారికి శక్తి మేరకు సహాయం సహకారాలనందిస్తారు.ఇదే కేవలం నేను.. నా కుటుంబమే ..నా సంక్షేమమేనన్న సంకుచిత.. స్వార్ధ భావన, చింతనల నుండి మనిషిని వేరుచేసి.. అతణ్ణి ఉన్నతుడుగా.. విశ్వమానవుడిగా చేసి...మనీషి గా.. చేస్తుంది. ఇదే అర్ధవంతమైన జీవితమంటే. మనం కన్ను మూసే లోపు ఆ గొప్ప స్థితి కి చేరాలని.. కనీసం ప్రయత్నం చేయాలన్న సంకల్పం వుండాలి. దాన్ని మరింత బలోపేతం చేసే ధతిని జత చేయాలి. ' ఒక అర్ధరహితమైన జీవితాన్ని కన్నా ఒక అర్ధవంతమైన చావును కోరుకుంటాను. ' ఒక గొప్ప తాత్వికుడి మాటలు ఎంత అక్షర సత్యాలు!శరీరంలోని కణం, కణజాలంలోని ప్రాణాధారమైన శక్తి సమూలంగా, సంపూర్ణంగా నశించినపుడే మనిషి చనిపోవడం జరుగుతుంది. ఈ చావును ఒకొక్కరు ఒకొక్క రకంగా భావన చేస్తారు. చూసే వ్యక్తి దృష్టి.. దృక్పధం... అవగాహనా శక్తిని బట్టి అర్ధం గోచరిస్తూ ఉంటుంది. వేదాంతులు చావును ఈ శరీరమనే కారాగారంలోబందీ గా వున్న ఆత్మ స్వేచ్ఛను పొందే ఒక అద్భుత వరంగా చెపుతారు. ఆధ్యాత్మిక పరులు జీవాత్మ, పరమాత్మల కలయికగా అభివర్ణిస్తారు.శాస్త్రవేత్తలు.. భౌతిక శాస్తవేత్తలు .. నాస్తికులు ఒక సహజపరిణామంగా చూస్తారు. ప్రతి ఒక్కరి



పుట్టుక చావుతో అంతం కావాలి. ఇది తప్పనిది. తప్పించుకోలేనిది. చదువుకున్న వాడైనా.. చదువుకోనివాడైనా... ధనవంతుడైనా.. పేదవాడైనా.. జ్ఞానైనా, అజ్ఞానైనా మృత్యువాత పడక తప్పదు. జీవితాన్ని ఎవరెలా ఆస్వాదించారు.. ఉన్నంతలో ఎంత తృప్తిగా జీవించారు.. ఎంత చక్కగా భాషించారు.. పవిత్రమైన మనస్సుతో ఆలోచనలు చేసారు అన్న ఈ వివరాలు ఏ ఒక్కరి జీవితంలో ఉంటాయో ఈ జీవితం గొప్పది. వారే గొప్పవారు. కొందరికి చావంటే భయం. ఇది వారికి సహజాతం. ఇది వారిని జీవించనీయదు. దానికి వారిని సమాయత్తం చేయదు. ఈ భయంతో వారు జీవితాన్ని హాయిగా.. ఆహ్లాదంగా.. ఆనందంగా గడపనేలేరు. ఇది ఆధార రహితమే కాదు అర్ధరహితం కూడ. ఎందుకని..? వారికి ప్రపంచంలోవారొక్కరే చనిపోతున్నారేమో నన్న ఆలోచన. కాని ప్రతి ఒక్కరూ మరణిస్తున్నారు కదా! ఇది వారి మనసుకు.. బుద్ధికి తట్టదు. ఒకవేళ తట్టినా చావకుండా ఉంటే బావుండునన్న కోరిక. ఎంత అసంబద్ధ మైనది..! ఎంత అసాధ్యమైనది..!ఎంత మంది మృత్యువు నుండి తప్పించుకునే ప్రయత్నం రకరకాలుగా చేసి... తార్కిక శక్తిని వినియోగించక అసాధ్యమైన కోరికలడిగి ఎలా భంగపడ్డారోచెప్పే ఉదాహరణలు పురాణాలలో ఎన్నో వున్నాయి. ఎవ్వరినీ వదలని మత్యువు తనను విడిచిపెట్టదని, తను చావక తప్పదన్న నిజాన్ని బోధపరచుకోవాలి. ధైర్యం తెచ్చుకోవాలి. జీవితాన్ని చక్కగా గడపాలి. ఈ సహజ భయానికి తోడు .. మహమ్మారి అంటువ్యాధులు.. విపత్తులు సంభవించిన వేళలో మానసిక స్థైర్యాన్ని కోల్పోయి, భయ విహ్వలురై చనిపోయేవారుంటారు. ఇది కూడా కూడదు. చావనేది కష్టం కాదు. నష్టమూ కాదు. మనం బతికున్నప్పుడే మనలో ఆలోచనలో చనిపోయేవి.. అంటే మాయమయ్యేవి.. కొన్ని ఉంటాయి. వాటివల్ల మనం ఎన్నో కోల్పోతాం. ఎంతో నష్టపోతాం. ఏమిటవి..? కరుణ.. ప్రేమ.. పరోపకారం.. సహకారం..! వీటివల్ల మానవత్వానికి దూరమవుతాం. నిజానికి దీనికి మనం భయపడాలి. జీవితాన్ని గడపటం వేరు. జీవించటం వేరు. మొదటిది యాంత్రికం. రసవిహీనం. ఇది ఒక రకమైన మృత్యువే. ఇక రెండవది జీవించటమంటే ఉన్నంతలో తృప్తిగా, చెడు ఆలోచన మొగ్గలోనే చిదిమేస్తూ చేయగలిగిన సాయం నలుగురికి చేస్తూ, కష్టాలనుండి పాఠాలు నేర్చుకుంటూ, ఆనందంగా ఉండటం. మనిషి ఎలా మరణించాడన్నది ముఖ్యం కాదు. ఎలా జీవించాడన్నది చాలా ముఖ్యం. దీనికి ధనానికి సంబంధమేమి లేదు.జీవిత వైఖరి.. విలువలు.. మానసిక స్థితి.. ధైర్య, స్థైర్యాలు.. వీటివల్లే మనిషి జీవితం గొప్పదా.. కాదా అన్నది నిర్ణయ మవుతుంది. జీవాత్మ పరమాత్మలో లీనమవుతుందని కొందరు.. ఆత్మ ఈ శరీరమనే చెరసాల నుండి స్వేచ్ఛ పొందుతుందని ఇంకొందరు, ఇవేమీ కావని చావు ఒక ఒక సహజ సంఘటనని మరికొందరనచ్చు. ఈ భావనలో భేదాలున్నా జీవితాన్ని ఆదర్శంగా, మంచిగా, విలువైనదిగా చేసుకోవాలన్న విషయంలో అందరిదీ ఒకే అభిప్రాయం. 'పిరికివాళ్ళు తమ మరణానికి ముందే చాలాసార్లు చనిపోతారు. కాని స్థైర్యవంతుడు ఒక్కసారే మృత్యువును రుచి చూస్తాడు. అన్న షేక్స్పియర్ మాటలు మనస్సులో పెట్టుకుంటే మృత్యువుకు భయపడకుండా జీవితాన్ని ఎలా జీవించాలో వస్తుంది. మనం పొందిన ఈ జీవితం అపురూపం. మళ్లీ లభిస్తుందో లేదో తెలియదు. ఇది మరల తిరిగి రాదని కొందరు భావిస్తారు. అందుకే ఈ జీవితాన్ని మంచితనంతో, మంచిపనులతో సుగంధ భరితం చేసుకోవాలి. ఇక్కడ.. సరిగా ఇక్కడే మనిషి తన తెలివితేటలను.. యోచనను..వివేచన విచక్షణలను ఉపయోగించాలి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. తను బుద్ధిశాలని నిరూపించుకోవాలి.


## ఏ బోల్ట్ ఫ్రమ్ ది బ్లూ.. ఏ సందర్భంలో వాడతారో తెలుసా?

తనకు బుకర్‌ప్రైజ్ వచ్చిన సందర్భంగా రచయిత్రి గీతాంజలి శ్రీ తొలి స్పందనగా ఇలా అన్నారు... ఏ బోల్ట్ ఫ్రమ్ ది బ్లూ! అనుకోని సంఘటన, ఊహించని ఫలితం...మొదలైన సందర్భాలలో ఉపయోగించే ఇడియమ్ ఇది.ఇక దీని మూలాల విషయానికి వస్తే... ప్రశాంతమైన ఆకాశం ఉన్నట్టుండి ఉరుముతుంది. ఎక్కడో పిడుగుపడుతుంది...ఇదంతా ఊహకు అందనిది. మరొకటి ఏమిటంటే... మధ్యయుగాల కాలంలో యుద్ధాలలో 'క్రాస్‌బో'(అడ్డవిల్లు)ను ఉపయో గించేవారు.సాధారణ విల్లుతో పోల్చితే ఇందులో నుంచి ప్రయోగించే 'బోల్ట్' ఎక్కువ దూరం దూసుకువెళుతుంది. టార్గెట్‌పర్సన్‌కు షూటర్ కనిపించడు. ఇది ఊహించనిది. 'బోల్డ్ ఫ్రమ్ ది బ్లూ' థామస్ కార్లైల్ ది ఫ్రెంచ్ రెవల్యూషన్ (1857) పుస్తకంలో మొదటిసారిగా కనిపిస్తుంది.



## సముద్రంలో తేలియాడే నగరం.. పంటలు కూడా.. ఎక్కడో తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా సాగరతీరాల్లో ఉన్న నగరాలు తక్కువేమీ కాదు గాని, సాగరంలోని అలలపై తేలియాడే నగరం ఎక్కడైనా ఉందంటే అది వింతే! అలాంటి వింతనే దక్షిణ కొరియా ఆవిష్కరించింది. ప్రపంచంలోనే తొలి తేలియాడే నగరాన్ని బ్యూసన్ సాగరతీరానికి ఆవల సముద్రం అలలపై నిర్మించింది. 'ఓషియానిక్స్' పేరిట పూర్తి జనావాసానికి అనుకూలమైన నగరాన్ని దక్షిణ కొరియా ప్రభుత్వం ఐక్యరాజ్య సమితి సహకారంతో నిర్మించింది.త్వరలోనే ఇది పర్యాటకుల రాకపోకలకు, నౌకల రవాణాలకు అనువుగా సిద్ధం కానుంది. సముద్రంలో తేలియాడే ఈ నగరంలో రకరకాల ఆహార పంటలను పండిస్తుండటం, పండ్ల తోటలను పెంచుతుండటం కూడా విశేషం.



# మెస్సి ఢిల్లీ టూర్ హ్యాండ్ షేక్‌కి




అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ ప్లేయర్ లియోనల్ మెస్సి భారత పర్యటన కొనసాగుతోంది. 'గోట్ ఇండియా టూర్'లో ఇండియాకి వచ్చిన మెస్సి.. ఇక్కడ ప్రధాన నగరాల్లో సందడి చేస్తున్నారు. తొలిరోజు కోల్‌కతా, హైదరాబాద్ నగరాలను సందర్శించిన మెస్సి.. రెండో రోజు ముంబైలో సందడి చేశారు. ఇవాళ దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లనున్నారు. ఇవాళ ఉదయం 10:45 గంటలకు ఢిల్లీలో ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే, ప్రస్తుతం అక్కడ పొగమంచు కారణంగా విమానం ఆలస్యమైనట్లు తెలుస్తోంది.ఇక మెస్సి రాక సందర్భంగా నగరంలో అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. మెస్సి, అతని టీం కోసం చాణక్యపురిలోని ది లీలా ప్యాలెస్ లో ప్రత్యేకంగా ఓ అంతస్తు మొత్తాన్ని రిజర్వ్ చేశారు. అర్జెంటీనా జట్టు హోటల్‌లోని ప్రెసిడెన్షియల్ సూట్స్‌లో బస చేయనుంది. ఇక్కడ ఒక్క రాత్రికి రూ. 3.5 లక్షల నుంచి రూ. 7 లక్షల వరకూ ఖర్చవుతుందని సమాచారం. ఇక మెస్సి బస గురించి ఎలాంటి వివరాలను పంచుకో వద్దని అక్కడి హోటల్ సిబ్బందికి నిర్వాహకులు కఠినమైన ఆదేశాలు జారీ చేసినట్లు సంబంధిత వర్గాలు తాజాగా తెలిపాయి. ఇక ఈ స్టార్ ప్లేయర్ బస చేసే హోటల్ చుట్టూ భద్రతను పెంచారు.ఇక హోటల్‌లో నిర్వాహకులు 'మీట్ అండ్ గ్రీట్'ను ఏర్పాటు చేశారు. పలువురు కార్పొరేట్లు, వీఐపీలు మెస్సిని కలవనున్నారు. పలు నివేదికల ప్రకారం.. మెస్సిని కలిసేందుకు పలువురు భారీగా ఖర్చు పెట్టేందుకు కూడా సిద్ధమైనట్లు తెలుస్తోంది. కొందరు కార్పొరేట్లు ఫుట్‌బాల్ ఐకాన్‌ను కలిసి హ్యాండ్ షేక్ కోసం రూ.కోటి వరకూ ఖర్చు చేస్తున్నట్లు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి.ఢిల్లీ పర్యటనలో మెస్సి.. భారత ప్రధాన న్యాయమూర్తి, పలువురు ఎంపీలు, క్రికెటర్లు, ఒలింపిక్, పారాలింపిక్ పతక విజేతలను కలవనున్నారు. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియాన్ని సందర్శించనున్నారు మెస్సి. అక్కడే భారత క్రికెట్ బృందంతో సంభాషించనున్నట్లు తెలిసింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, పారాలింపిక్‌లో బంగారు పతక విజేత సుమిత్ అంటిల్, బాక్సింగ్ ప్రపంచ చాంపియన్ నిఖత్ జరీన్, ఒలింపిక్ హైజంప్ పతక విజేత నిషాద్ కుమార్ సహా పలువురిని మీట్ అవ్వనున్నారు. ఇవాళ సాయంత్రం 6 గంటలకు మెస్సి ఇండియా టూర్ ముగియనుంది. రాత్రి 8 గంటలకు ఢిల్లీ పర్యటన ముగించుకొని మెస్సి వెళ్లిపోనున్నారు. తన పర్యటనలో ప్రధాని మోదీతో కూడా మెస్సి భేటీ అవుతారని ముందుగా వార్తలు వచ్చాయి. అయితే, ప్రధాని ఇవాళ ఉదయమే మూడు దేశాల పర్యటన నిమిత్తం బయల్దేరి వెళ్లారు.

# వారం రోజుల్లో బంగారం వెండి ధర ఎంత పెరిగిందో తెలుసా




బంగారం ధరలు గత వారం (డిసెంబర్ 8 నుండి డిసెంబర్ 15, 2025 వరకు) గణనీయమైన హెచ్చుతగ్గులను చూశాయి. ప్రపంచ ఆర్థిక సంకేతాలు, కరెన్సీ మార్కెట్ హెచ్చుతగ్గులు, దేశీయ డిమాండ్-సరఫరా ఒత్తిళ్ల మధ్య, బంగారం ధరలు తగ్గుదల, పదునైన పెరుగుదల రెండింటినీ ఎదుర్కొన్నాయి. బంగారం తరచుగా పెట్టుబడిదారులకు సురక్షితమైన స్వర్గధామంగా పరిగణిస్తారు. అలాగే మార్కెట్ అనిశ్చితి ఉన్నప్పుడు దాని ధరలు తరచుగా గణనీయమైన కదలికలను చూస్తాయి .వారం రోజులలో బంగారం ధరల్లో ఎంతో మార్పు వచ్చిందిడిసెంబర్ 8న 10 గ్రాముల బంగారం ధర రూ. 1,28,691 వద్ద ప్రారంభమై సాయంత్రం రూ. 1,28,257 వద్ద ముగిసింది. మరుసటి రోజు డిసెంబర్ 9న ధరలు మరింత పడిపోయి, ఉదయం రూ. 1,27,409, సాయంత్రం 10 గ్రాముల బంగారం ధర రూ. 1,27,974కు చేరుకున్నాయి. ఇది వారంలో అత్యల్ప స్థాయి. డిసెంబర్ 10న స్వల్పంగా కోలుకుంది. ఉదయం ధరలు మళ్లీ రూ. 1,28,090కి పెరిగి సాయంత్రం రూ. 1,27,788 వద్ద ముగిశాయి.డిసెంబర్ 11న స్థిరత్వంగా ఉంది. ధరలు రూ. 1,28,596 వద్ద ఉన్నాయి. చివరగా, డిసెంబర్ 12న గణనీయమైన పెరుగుదల ఉంది. ఉదయం రూ. 1,30,569 వద్ద ప్రారంభమైన బంగారం సాయంత్రం రూ. 1,32,710కి చేరుకుంది. ఇది వారంలో రికార్డు స్థాయి దూసుకెళ్తోంది. ప్రస్తుతం అంటే డిసెంబర్ 15న తులంపై 820 రూపాయలు పెరిగి రూ. 1,34,730 వద్ద ట్రేడవుతోంది.డిసెంబర్ 9న వారంలో అతిపెద్ద పతనం సంభవించింది. ఆ రోజు బంగారం ధరలు దాదాపు రూ. 1,27,400కి పడిపోయాయి. దీని తరువాత స్థిరమైన రికవరీ కనిపించింది. వారం చివరి నాటికి ధరలు బాగా పెరిగాయి. మొత్తంమీద వారం ప్రారంభం నుండి చివరి వరకు బంగారం ధరలు సుమారు రూ. 5,300 పెరిగాయి. డిసెంబర్ 9న వారం మధ్యలో అతిపెద్ద తగ్గుదల సంభవించింది, ఆ సమయంలో ధరలు గంటకు ?1,27,400కి పడిపోయాయి. దీని తర్వాత వారం చివరి వరకు స్థిరమైన పెరుగుదల కొనసాగింది, డిసెంబర్ 12న ధరలు వారంలో అత్యధిక స్థాయికి చేరుకున్నాయి. అదే డిసెంబర్ 15 వరకు చూస్తే.. 7 వేల రూపాయలకుపైగా పెరిగింది. ఇది పెట్టుబడిదారులకు సానుకూల సంకేతం. బంగారం ధరలు దేశీయ డిమాండ్, సరఫరా ద్వారా మాత్రమే నిర్ణయించరు. కానీ అనేక ప్రపంచ, ఆర్థిక అంశాలు కూడా దీని వెనుక ఉన్నాయి.వారం వెండి ధరల ట్రెండ్:వారంలో 999 వెండి (1 కిలోలు) ధర కూడా హెచ్చుతగ్గులను చూసింది. డిసెంబర్ 08న ఉదయం వెండి రూ. 1,79,100, సాయంత్రం రూ. 1,79,088 వద్ద ముగిసింది. మరుసటి రోజు డిసెంబర్ 09న, ఉదయం రూ. 1,77,054, సాయంత్రం రూ. 1,78,893కి పడిపోయింది. డిసెంబర్ 10న వెండి ధర ఉదయం రూ. 1,86,350, సాయంత్రం రూ. 1,85,488కి పెరిగింది. డిసెంబర్ 11న ధర దాదాపు స్థిరంగా ఉంది, ఉదయం రూ. 1,92,781, సాయంత్రం రూ. 1,88,281 వద్ద ముగిసింది.డిసెంబర్ 12న వారపు గరిష్ట స్థాయికి చేరుకుంది. ఉదయం వెండి రూ. 1,92,781, సాయంత్రం రూ. 1,95,180కి చేరుకుంది. డిసెంబర్ 15న రూ. 2900 పెరిగి రూ2 లక్షల 9 వేల వద్ద ట్రేడవుతోంది. వారం అంతటా వెండి ప్రారంభ రోజుతో పోలిస్తే సుమారు 21,800 వరకు పెరిగింది.


# వాళ్లిద్దరికీ ఆ సత్తా ఉంది సూర్య, గిల్‌కు అభిషేక్ శర్మ మద్దతు



టీమిండియా టీ20 కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గత కొంత కాలంగా పేలవ ప్రదర్శన చేస్తున్నారు. సౌతాఫ్రికాతో జరిగిన మూడో టీ20లోనూ వీరిద్దరూ విఫలమయ్యారు. ఇప్పటికే సూర్య, గిల్‌పై క్రికెట్ అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టీమిండియా స్టార్ బ్యాటర్ అభిషేక్ శర్మ వీరిద్దరికీ మద్దతుగా నిలిచాడు. మూడో టీ20లో గెలిచిన అనంతరం అభిషేక్‌ప్రెస్‌మీట్‌లో మాట్లాడాడు.

'నన్ను నమ్మండి.. సూర్యకుమార్ యాదవ్ శుభ్‌మన్ గిల్ ఇద్దరూ టీ20 ప్రపంచ కప్‌లో భారత్ మ్యాచులను గెలిపిస్తారు. వారికి ఆ సత్తా ఉంది. ప్రపంచ కప్‌కు ముందు కూడా కీలక ఇన్నింగ్స్ ఆడతారు. గిల్‌తో చాలాకాలంగా కలిసి ఆడుతున్నాను. అతను ఏ పరిస్థితుల్లో, ఎలాంటి పిచ్‌లపై రాణించగలడో నాకు బాగా తెలుసు. అతనిపై నాకు పూర్తి నమ్మకం ఉంది. త్వరలోనే అందరికీ అతడిపై నమ్మకం కలుగుతుంది' అని అభిషేక్ శర్మ వెల్లడించాడు.టీ20ల్లో ప్రస్తుతం సూర్య, గిల్ ఇద్దరూ గడ్డ పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారు. ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్నారు. ఈ ఏడాది సూర్య కేవలం 213 పరుగులు మాత్రమే చేశాడు. గిల్ కూడా ఈ ఏడాది 291 పరుగులే చేశాడు. గత సెప్టెంబర్‌లో ఓపెనర్‌గా వచ్చినప్పట్నుంచి ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేకపోయాడు.దక్షిణాఫ్రికాతో మూడో టీ20లో కూడా గిల్ దూకుడుగా ఆడలేకపోయాడు. బ్యాటింగ్ చేయడంలో ఇబ్బందిపడినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. ఎంతోసేపు క్రీజులో ఉన్నా 28 పరుగులకే ఔటయ్యాడు. ఇక సూర్యకుమార్(12) ఎప్పటిలాగే బౌండరీలు కొట్టి పెవిలియన్‌కు చేరాడు. తొలి రెండు మ్యాచ్‌ల్లోనూ వీరిద్దరూ విఫలమవ్వడం, స్వదేశంలో త్వరలోనే టీ20 ప్రపంచకప్ ప్రారంభమవుతుండటంతో వీరిపై ఒత్తిడి పెరుగుతోంది.

# ఐపీఎల్ 2026 వేలంలో కోట్లు పలికే అన్‌క్యాప్డ్ ప్లేయర్స్ వీళ్లేనన్న అశ్విన్




ఐపీఎల్ 2026 మినీ వేలానికి ఇంకొక్క రోజు మాత్రమే సమయం ఉంది. ఇప్పటికే స్టార్ ఆటగాళ్ల కోసం అన్ని ఫ్రాంఛైజీలు తమ ప్లాన్స్ రెడీ చేసుకున్నాయి. అయితే, ఈ వేలంలో స్టార్ ఆటగాళ్లను పక్కనబెడితే అన్‌క్యాప్డ్ వికెట్ కీపర్ల కోట్ల రూపాయలు పలుకుతారని టీమిండియా మాజీ ప్లేయర్ రవిచంద్రన్ అశ్విన్ జోస్యం చెప్పాడు. అన్‌క్యాప్డ్ భారత ప్లేయర్లకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని చెప్పాడు.డిసెంబర్ 16న అబుదాబిలో జరగనున్న ఐపీఎల్ 2026 మినీ వేలాన్ని దృష్టిలో పెట్టుకుని, తన యూట్యూబ్ షో అశ్విన్‌కి బాత్‌లో సీనియర్ జర్నలిస్ట్ విమల్ కుమార్‌తో మాట్లాడిన అశ్విన్.. కార్తిక్ శర్మ, సలీల్ అరోరా పేర్లను ప్రత్యేకంగా ప్రస్తావించాడు. ఈ ఇద్దరిలో కనీసం ఒక్కరు అయినా ఊహించని రేంజ్‌లో ధర పలికే అవకాశం ఉందని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. వేలంలో టీమ్‌లు ప్లేయర్‌ను కాదు, సమస్యకు పరిష్కారాన్ని కొనుగోలు చేస్తాయని అశ్విన్ వివరించాడు. ఒక ఫ్రాంచైజీకి మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేయగల భారత వికెట్‌కీపర్ అవసరం ఉంటే, మొదటి ఆప్షన్ మిస్ అయితే వెంటనే రెండో ఆప్షన్ కోసం తీవ్రంగా బిడ్ చేస్తుందని చెప్పాడు.'ఎవరైనా కార్తిక్ శర్మను మిస్ అయితే, వెంటనే సలీల్ అరోరా వెనుకపడతారు. లేదా సలీల్ ముందుగా వస్తే, అతడిని మిస్ చేసిన టీమ్ కార్తిక్ శర్మ కోసం బిడ్ పెంచుతుంది. ఈసారి అన్‌క్యాప్డ్ ప్లేయర్లకు మంచి గిరాకీ ఉంటుంది" అని అశ్విన్ వివరించాడు.


పంజాబ్ వికెట్‌కీపర్ బ్యాటర్ సలీల్ అరోరా ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సంచలన ఇన్నింగ్స్‌తో తన పేరు మార్మోగేలా చేశాడు. కేవలం 45 బంతుల్లో 11 సిక్సర్లు, 9 ఫోర్లతో 125 పరుగులు చేశాడు. సలీల్ ఇన్నింగ్స్ ఫ్రాంచైజీ ఓనర్లను కూడా అలర్ట్ చేసింది.కార్తిక్ శర్మ, సలీల్ అరోరా, తమిళనాడు ఆటగాడు తుషార్ రహేజా ఈ ముగ్గురూ అన్‌క్యాప్డ్ వికెట్ కీపర్ల జాబితాలో ఉన్నారు. వీరి బేస్ ప్రైస్ కేవలం రూ. 30 లక్షలు మాత్రమే. కానీ డిమాండ్ పెరిగితే అదే ధర కోట్లలోకి దూసుకెళ్లే అవకాశం ఉందని అశ్విన్ సూచించాడు. తుషార్ రహేజాను కూడా సరైన ఛాన్స్ దొరికితే టీమ్‌కు కీలక ఆటగాడిగా మారగలడని అభిప్రాయపడ్డాడు.ఈసారి వేలంలో మొత్తం 77 స్లాట్లు ఉండటంతో, ఫ్రాంచైజీలు తక్కువ ధరలో ఎక్కువ విలువ ఇచ్చే ప్లేయర్ల కోసం వెతుకుతాయి. అందుకే అన్‌క్యాప్డ్ భారత ఆటగాళ్లకు ఇది సరైన సమయం అని అశ్విన్ అభిప్రాయం. ఈ వేలంలో ఒకటి కాదు, ఒకటి కంటే ఎక్కువ డార్క్ హార్స్‌లు కోటీశ్వరులయ్యే అవకాశం ఉందన్నది అశ్విన్ సంకేతాలు ఇస్తున్నాడు.

# పీఎఫ్ ఖాతాదారులకు గుడ్‌న్యూస్ ఇకపై కంపెనీ మారినా నో టెన్షన్




మంచి భవిష్యత్తు కోసం చాలా మంది కంపెనీలు మారుతూ ఉంటారు. అలాంటి సమయంలో వారు తమ పాత ఖాతా నుండి కొత్త ఖాతాకు నిధులను బదిలీ చేయడానికి చాలా పేపర్ వర్క్ చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు దాదాపు 80 మిలియన్ల మంది సభ్యులకు ప్రయోజనం చేకూర నుంది. సంస్థ కొత్త ఆటోమేటిక్ ట్రాన్స్‌ఫర్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టింది. ఇది త్వరలో పూర్తిగా పనిచేయడం ప్రారంభిస్తుందని భావిస్తున్నారు.ఈ కొత్త నిబంధన అమలుతో ఉద్యోగులు తమ బ్యాలెన్స్‌ను బదిలీ చేయడానికి ఇకపై ఎటువంటి ఆన్‌లైన్ క్లెయిమ్‌లు లేదా దరఖాస్తులను సమర్పించాల్సిన అవసరం లేదు. ప్రస్తుత వ్యవస్థ ప్రకారం ఒక ఉద్యోగి ఒక సంస్థను విడిచిపెట్టి మరొక సంస్థలో చేరినప్పుడు, వారు బదిలీ కోసం వారి మునుపటి యజమానిపై ఆధారపడవలసి ఉంటుంది. కానీ ఇప్పుడు ఆ అవసరం లేదు.కొత్త నిబంధనల ప్రకారం.. యజమాని జోక్యం తొలగించారు. మీరు కొత్త కంపెనీలో చేరిన వెంటనే, సిస్టమ్ మీ పాత బ్యాలెన్స్‌ను మీ కొత్త ఖాతాకు ఆటోమేటిక్‌గా బదిలీ చేస్తుంది. ఈ మొత్తం ప్రక్రియ ఆటోమేటెడ్ అవుతుంది, అంటే మీ పాత కంపెనీ క్లెయిమ్‌ను ఆమోదించిందా లేదా అనే దాని గురించి మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.ఫారం-13 నింపే ఇబ్బంది నుండి విముక్తిఇప్పటి వరకు బదిలీ ప్రక్రియ క్లిష్టంగా ఉండేది. ఉద్యోగులు ఫారమ్ 13 ని పూరించి, దానిని ధృవీకరించడానికి వారాల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. సాంకేతిక లోపాలు లేదా పత్రాల సరిపోలిక కారణంగా క్లెయిమ్‌లు తరచుగా తిరస్కరించబడ్డాయి. ఇది సమయం వృధా చేయడమే కాకుండా మానసిక ఒత్తిడికి కూడా కారణమైంది. కొత్త వ్యవస్థ కింద, ఇకపై ఎలాంటి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిన అవసరం ఉండదు. గతంలో, బదిలీలకు నెలలు పట్టే అవకాశం ఉండగా, ఇప్పుడు అవి కేవలం 3 నుండి 5 రోజుల్లో పూర్తవుతాయి. ఉద్యోగులు సమస్యలపై కాకుండా, వారి పనిపై మాత్రమే దృష్టి పెట్టగలిగేలా ప్రక్రియను సులభతరం చేయడమే లక్ష్యం.

# మీ ఫిర్యాదును బ్యాంకులు విస్మరిస్తున్నాయా అయితే ఇలా చేయండి




మీరు నెలల తరబడి బ్యాంకు సంబంధిత సమస్యతో తిరుగుతూ ఉంటే, ప్రతిసారీ హామీలు మాత్రమే అందుకుంటూ ఉంటే, ఈ పరిస్థితి నిజంగా నిరాశ కలిగిస్తుంది. తప్పుడు ఛార్జీలు, %యూపీ% ఉపసంహరణలు కానీ ఖాతా నుండి డబ్బు డెబిట్ కాకపోవడం, లోన్ లేదా క్రెడిట్ కార్డ్ లోపాలు వంటి సమస్యలు సర్వసాధారణం. కస్టమర్లు తరచుగా ముందుగా సంబంధిత బ్యాంక్ బ్రాంచ్‌ను వెళ్తుంటారు.తరువాత వారు వివిధ బ్యాంక్ అధికారులను కలుస్తుంటారు. చివరికి ఈ విషయం బ్రాంచ్ మేనేజర్ వద్దకు చేరుతుంది. కానీ పరిష్కారం దొరకదు. అటువంటి పరిస్థితిలో, చాలా మంది తమకు వేరే మార్గం లేదని భావిస్తారు. కాబట్టి, మేము మీకు చెప్పాలి, బ్యాంకు చివరి మార్గం కాదు. బ్యాంకు మీ మాట వినకపోతే, మీరు నేరుగా అధికారిక వేదికకు ఫిర్యాదు చేయవచ్చు. అక్కడ మీ సమస్యను తీవ్రంగా పరిగణించి చర్య తీసుకుంటారు.కస్టమర్ల సౌలభ్యం కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిర్యాదు నిర్వహణ వ్యవస్థ (%జమీ%)ను ఏర్పాటు చేసింది. బ్యాంకింగ్, డిజిటల్ చెల్లింపులకు సంబంధించిన ఫిర్యాదులను దాఖలు చేయగల ఆన్‌లైన్ పోర్టల్ ఇది. దీని ప్రత్యేక లక్షణం ఏమిటంటే ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులపై ఫిర్యాదులు దాఖలు చేయవచ్చు. %జమీ%లో దాఖలు చేసిన ఫిర్యాదులను నేరుగా పర్యవేక్షిస్తుంది.అందువల్ల, బ్యాంకులు దీనిని తేలికగా తీసుకోలేవు. తప్పుడు ఛార్జీలు, పెండింగ్ లావాదేవీలు, లోన్ లేదా కార్డ్ ఫిర్యాదులు, నిర్లక్ష్యం వంటి ఫిర్యాదులకు ఈ ప్లాట్‌ఫామ్ చాలా ప్రభావవంతంగా ఉంటుంది. బ్యాంకు నిర్ణీత సమయంలోపు స్పందించడంలో విఫలమైతే లేదా సంతృప్తికరమైన పరిష్కారాన్ని అందించకపోతే, %=దీ×% స్వయంగా ఈ విషయాన్ని ఎత్తి చూపవచ్చు. అందుకే సాధారణ కస్టమర్లకు శక్తివంతమైన సాధనంగా మారింది.ఫిర్యాదు ఎలా నమోదు చేయాలి వారి లో ఫిర్యాదు దాఖలు చేసే ప్రక్రియ చాలా సులభం. మీరు వెబ్‌సైట్‌ను సందర్శించాలి. లాగిన్ అయిన తర్వాత, ఫైల్ ఎ కంప్లైంట్ ఎంపికపై క్లిక్ చేయండి. తరువాత, క్యాప్చా కోడ్, మీ పేరు, మొబైల్ నంబర్‌ను నమోదు చేయండి. మీ మొబైల్‌లో వచ్చిన ధృవీకరించిన తర్వాత, తదుపరి దశ తెరవబడుతుంది. ఇక్కడ, మీరు సంబంధిత బ్యాంక్ పేరును ఎంచుకుని, మీ ఫిర్యాదు, పూర్తి వివరాలను స్పష్టంగా పేర్కొనాలి.మీరు కోరుకుంటే, మీరు పరిహారం కోసం క్లెయిమ్ కూడా దాఖలు చేయవచ్చు. అన్ని వివరాలను పూరించిన తర్వాత, సమీక్షించి సమర్పించుపై క్లిక్ చేయండి. సమర్పించిన తర్వాత, మీకు ఫిర్యాదు నంబర్ అందుతుంది. మీరు దానితో మీ ఫిర్యాదు స్థితిని ట్రాక్ చేయవచ్చు. ఈ విధంగా, మీరు బ్యాంకును సందర్శించాల్సిన అవసరం లేకుండానే మీ సమస్యను పరిష్కరించుకోవచ్చు.

మంగళవారం, డిసెంబర్ 16, 2025

చర్చ
తెలుగు దిన పత్రిక



# బాస్ వచ్చేస్తోండు చిరంజీవి, అనిల్ రావిపూడి సినిమా రిలీజ్ డేట్ ఇదే



మెగాస్టార్ చిరంజీవి నటిస్తోన్న మాస్ అండ్-ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మన శంకర వర ప్రసాద్ గారు'. బ్లాక్‌బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెంట్, దూకుడుగా సాగుతున్న ప్రచార కార్యక్రమాలతో సంచలనం సృష్టిస్తోంది. విక్టరీ వెంకటేష్ కీలకమైన ప్రత్యేక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తుండగా, శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. ఈ రోజు చిత్ర నిర్మాతలు సినిమా విడుదల తేదీని ప్రకటించడానికి ఒక గ్రాండ్ ఈవెంట్ ని నిర్వహించారు. 'మన శంకర వర ప్రసాద్ గారు' పూర్తి షూటింగ్ షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసుకుని, ప్రస్తుతం పోస్ట్-ప్రొడక్షన్ పనులను వేగంగా జరుపుకుంటోంది. ఈ చిత్రం సంక్రాంతికి కేవలం 2 రోజుల ముందు, జనవరి 12న థియేటర్లలో విడుదల కానుంది. సోమవారం విడుదల కావడం వల్ల, ఈ చిత్రం ఏడు రోజుల లాంగ్ వీకెండ్ బెనిఫిట్ పొందుతుంది. పండుగ సెలవుల పూర్తిగా కలిసిరానున్నాయి. మంచి ప్లానింగ్ తో చేసిన రిలీజ్ టైం సంక్రాంతి సీజన్‌లో బాక్సాఫీస్ వద్ద సినిమాకు బలమైన వసూళ్లను అందించి, ప్రేక్షకుల రష్ ని గరిష్ఠంగా పెంచుతుందని భావిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి యంగ్ అండ్ డైమనిక్ గా కనిపించిన రిలీజ్ డేట్ పోస్టర్ అదిరిపోయింది. రెడ్ కార్ పై బ్లాక్ సూట్ లో కాఫీ సిప్ చేస్తూ మెగా స్వాగ్ తో మెస్మరైజ్ చేశారు చిరంజీవి. అనిల్ రావిపూడి, చిరు కలయికే ఇప్పటికే చాలా ఎక్సయిట్మెంట్ ని క్రియేట్ చేసింది, రెండు చార్ట్‌బస్టర్ పాటలు సంచలనం సృష్టించాయి. వెంకటేష్ ప్రత్యేక పాత్ర తోడవడంతో సినిమాపై అంచనాలు మరో స్థాయికి చేరాయి. నయనతార కథానాయికగా నటిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో బలమైన తారాగణం ఉండటంతో అంచనాలు గణనీయంగా పెరిగాయి. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని, తమ్మిరాజు ఎడిటింగ్‌ను, ఏఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైన్‌ను చూసుకుంటున్నారు. కథను ఎస్. కృష్ణ, జి. ఆది నారాయణ సంయుక్తంగా రాశారు.మేకర్స్ రిలీజ్ డేట్ అనౌన్స్ చేయడంతో ప్రమోషనల్ యాక్టివిటీస్ ని మరింత జోరుగా చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. గ్రాండ్ ప్రెస్ మీట్ లో డైరెక్టర్ అని అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. "మెగాస్టార్ చిరంజీవి గారితో ఓపెనింగ్ ముహూర్తంతో స్టార్ట్ చేశాం. అక్కడ్నుంచి ఈ ఏడు ఎనిమిది నెలలో జర్నీ నాకు చాలా మెమొరబుల్. నిన్న ఆయనతో లాస్ట్ వర్కింగ్ డే. నేను ఇంకా ఆ ఎమోషన్ లోనే ఉన్నాను. మేమిద్దరం కూడా ఒక మంచి మెమోరియల్ జర్నీగా షేర్ చేసుకున్నాం. ఒకరినొకరు మిస్ అవుతున్నామనే ఫీలింగ్ ఇద్దరిలో ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన చిరంజీవి గారికి థాంక్యూ సో మచ్. సంక్రాంతి అనగానే నాకు ఒక కనెక్షన్. ఎఫ్2, సరిలేరు నీకెవ్వరు, సంక్రాంతికి వస్తున్నాం.. ఇప్పుడు ఇది నా నాలుగో సంక్రాంతి. నాకెప్పుడూ సంక్రాంతి అంటే ఒత్తిడి ఉండదు . హాలిడేస్ లో సరదాగా ఇంటికి వెళ్లి పండగ పూట థియేటర్స్ కి వెళ్లి ఒక మంచి ఎంటర్టైన్నర్ ని చూసే ఒక ఎనర్జీ లాగా ఫీల్ అవుతాను. అందుకే సంక్రాంతి ఎప్పుడు కూడా నా కెరియర్లో చాలా ప్రత్యేకం. లాస్ట్ సంక్రాంతికి మీరు ఎంత ఎనర్జీ ఎంజాయ్ చేశారో, అలాంటి ఎంజాయ్మెంట్ ఈ సంక్రాంతి కూడా మీకు దొరకపోతుంది.రంజీవి గారి ఫన్ టైమింగ్ ఏంటో ఒక జనరేషన్ విట్నెస్ చేసింది. ఈ జనరేషన్ కి ఒక అప్డేటెడ్ వెర్షన్ తో చిరంజీవి గారు మన ముందుకు రాబోతున్నారు. చాలా ఫన్, డాన్సులు యాక్షన్ అన్నీ చాలా బాగా కుదిరాయి. ఈ సంక్రాంతికి సూపర్ ఎంటర్టైనర్ ఇది. వెంకటేష్ గారు నాకు చాలా ప్రత్యేకమైన హీరో. ఆయన నా గురువు, మెంటర్. చిరంజీవి గారు వెంకటేష్ గారిని దశాబ్దాలుగా వారిని మనం చూస్తూ వస్తున్నాం. అలాంటి ఇద్దరినీ ఒక ఫ్రేమ్ లో చూడాలనేది సినీ లవర్స్ కి ఒక డ్రీమ్ ఉంటుంది. అలాంటి అవకాశం నాకు దొరికింది. చిరంజీవి గారు వెంకటేష్ గారు ఎలా ఎంటర్టైన్ చేయబోతున్నారనేది మీకు చూపించడానికి చాలా ఎక్సయిటెడ్ గా ఉన్నాను. ఈ సినిమాలో చేసిన వెంకటేష్ గారికి థాంక్యూ. చిరంజీవి గారిని ఆడియన్స్, ఫ్యాన్స్ ఎలా కోరుకుంటారో అలా చూపించడానికి 100% ఎఫర్ట్ పెట్టాను. ఆడియన్స్ కి ఆయన విపరీతంగా నచ్చుతారు" అని అన్నారు.

# బాలయ్య తాండవం థియేటర్‌లో అఖండ 2 క్లైమాక్స్ చూస్తూ మహిళకు పూనకం



నందమూరి బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన భారీ పాన్ ఇండియా మువీ అఖండ 2. సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటించింది. ఈ మువీ డిసెంబర్ 12న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదలైన సంగతి తెలిసిందే. రామ్ ఆచంట, గోపి ఆచంట సంయుక్తంగా నిర్మించిన మువీ డే1 నుంచే హిట్ టాక్‌ను సొంతం చేసు కుంది. తొలి రోజే ప్రపంచ వ్యాప్తంగా రూ.59 కోట్లు వసూలు చేసిన బాలయ్య మువీ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తుంది. బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ తో హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో దూసుకుపోతుంది. కుటుంబ కథా చిత్రం కావడంతో జనాలు థియేటర్లకు క్యూ కడుతున్నారు. అఖండ 2 మువీ చూస్తున్నంత సేపూ భక్తి, ఆధ్యాత్మికత వాతావరణంలో ఉన్న అను భూతి కలుగుతుంది. ఇందులో బాలయ్య అఘోర అవతారంలో కనిపించే సన్నివేశాలు, డైలాగులు, తమన్ అందించిన పవర్‌ఫుల్ నేపథ్య సంగీతం సినిమాకు ప్రధాన బలంగా మారాయి. అఖండ 2పై పలు హిందూ సంఘాలు, స్వామీజీలు కూడా ప్రశంసలు కురిపించడం విశేషం.ఇక థియేటర్లలో స్క్రీన్‌పై బాలయ్య కనిపించగానే అభిమానులు లేచి నిలబడి విజిల్స్, చప్పట్లతో హంగామా చేస్తున్నారు. క్లైమాక్స్ దగ్గరయ్యే కొద్దీ బ్యాక్‌గ్రౌండ్‌లో వినిపించే శివ స్తోత్రాలు ప్రేక్షకులను ఉర్రూత లూగిస్తున్నాయి. పూర్తిగా ఆధ్యాత్మిక లోకంలో విహరిస్తున్న అభిప్రాయం కలుగుతుంది. పిల్లలు, పెద్దలు అంతా ఈ మువీని ఎంజాయ్ చేస్తున్నారు. దీంతో కొందరు అభిమానులు థియేటర్‌ల వద్ద ఏకంగా పూజలు, అభిషేకాలు కూడా చేస్తున్నారు. తాజాగా ఓ థియేటర్‌లో ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ప్రకాశం జిల్లా ఒంగోలులోని ఓ థియేటర్‌లో అఖండ మువీ చూస్తూ ఓ మహిళ పూనకంతో ఊగిపోయింది.మువీ క్లైమాక్స్‌లో శివుడు తాండవం ఆడే సీన్‌ను చూస్తూ ఆయనకు దండం పెడుతూ పూనకంతో ఊగిపోయింది. క్లైమాక్స్ సీన్‌లో పూర్తిగా లీనమైపోయిన సదరు మహిళ చేతులు ఊపుతూ, శరీరం కంపిస్తూ కనిపించింది. దీంతో పక్కనే ఉన్న ఆమె భర్త ఆమెను అదుపు చేసే ప్రయత్నం చేశాడు. దీంతో థియేటర్‌లోని ఇతర ప్రేక్షకులు ఆశ్చర్యంతో ఆమెను చూస్తూ ఉండిపోయారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో చర్చకు దారి తీసింది.

# టాలీవుడ్‌లో ఐక్యత లేదు నాకు చాన్సులు కష్టమే




మ్యూజిక్ అందిస్తే బాక్సులు బద్దలవుతాయి. ఫ్యాన్స్‌కు పూనకాలే. ఫైట్స్, సాంగ్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్.. సెగ్మెంట్ ఏదైనా, క్లాస్, మాస్ ఆడియన్స్‌కు గూస్‌బంప్స్ తెప్పించే మ్యూజిక్ అందిస్తారు థమన్. భారతీయ సినీ పరిశ్రమలో ప్రాంతీయ భేదాలు, అవకాశాల విషయంలో వ్యత్యాసం చాలాకాలంగా చర్చనీయాంశంగా ఉంది. ముఖ్యంగా, టాలీవుడ్, కోలీవుడ్ మధ్య ఉన్న ఈ అవకాశాల తేడాపై తాజాగా ఒక ప్రముఖ సంగీత దర్శకుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. ఎవరా మ్యూజిక్ డైరెక్టర్‌తెలుగు సినిమాకు విజయాలు అందిస్తూ, ప్రస్తుతం టాలీవుడ్‌లో టాప్ మ్యూజిక్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు ఎస్.ఎస్. థమన్. తెలుగు తమిళ సినీ పరిశ్రమల మధ్య అవకాశాల తేడాలపై థమన్ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశాడు. తమిళులకు ప్రాంతీయాభిమానం ఎక్కువగా ఉంటుందనే మాట తరచూ వినిపిస్తూనే ఉంటుందని, అదే సమయంలో తెలుగువాళ్లకు అలాంటి ఐక్యత లేదన్న విమర్శలు కూడా ఉన్నాయని ఆయన పేర్కొన్నాడు. ఈ వ్యత్యాసం హీరోల విషయంలో స్పష్టంగా కనబడుతుంది. తెలుగులో కార్తీ, సూర్య వంటి తమిళ హీరోలకు భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. తమిళనాట పెద్ద స్టార్ ఇమేజ్ లేని విజయ్ సేతుపతి సినిమాలు కూడా తెలుగులో మంచి వసూళ్లు రాబడుతున్నాయి. కానీ అదే సమయంలో తెలుగులో సూపర్ స్టార్లుగా పేరొందిన మహేష్ బాబు, ఎన్టీఆర్ వంటి హీరోల సినిమాలకు తమిళనాడులో కనీస స్థాయి కలెక్షన్లు కూడా రావడం లేదన్నది వాస్తవం.ఈ వ్యత్యాసమే తమిళుల ప్రాంతీయాభిమానానికి నిదర్శనమని సినీ వర్గాలు అంటున్నాయి. హీరోలకే కాదు, తమిళ సంగీత దర్శకులకు కూడా తెలుగులో మంచి డిమాండ్ ఉంది. జీవీ ప్రకాశ్ కుమార్, అనిరుధ్ రవిచందర్ వంటి కోలీవుడ్ సంగీత దర్శకులు వరుసగా టాలీవుడ్ ప్రాజెక్టులు చేస్తున్నారు. అయితే దీనికి భిన్నంగా, తెలుగు మ్యూజిక్ డైరెక్టర్లకు తమిళనాడులో అదే స్థాయిలో అవకాశాలు రావడం లేదన్నది చర్చనీయాంశంగా మారింది.ఈ విషయంపై తమన్ స్పందిస్తూ.. "అనిరుధ్‌కు తెలుగులో చాలా ఈజీగా అవకాశాలు వస్తాయి. కానీ నాకు మాత్రం తమిళ సినిమాల్లో అవకాశం రావడం చాలా కష్టం. కారణం తమిళ ఇండస్ట్రీలో ఉన్న ఐక్యత. అక్కడ వాళ్లు తమవాళ్లకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలో అలాంటి ఐక్యత అస్సలు లేదు" అంటూ వ్యాఖ్యానించారు.తమన్ వ్యాఖ్యలు నిజమని చెప్పడానికి అనిరుధ్ పారితోషికంపై వస్తున్న పుకార్లు ఒక ఉదాహరణ. తమిళంలో ఒక సినిమాకు సుమారు రూ.4 కోట్ల వరకు తీసుకునే అనిరుధ్, తెలుగులో మాత్రం రూ.10 కోట్ల వరకు డిమాండ్ చేస్తాడనే ప్రచారం ఉంది. మొత్తంగా చూస్తే, తమిళ ఇండస్ట్రీలో కనిపించే ఐక్యత, ప్రాంతీయాభిమానం వల్ల అక్కడి టెక్నీషియన్లు, కళాకారులు బలంగా నిలబడుతున్నారని, తెలుగులో మాత్రం అలాంటి సమైక్యత లేకపోవడం వల్ల మనవాళ్లకే నష్టం జరుగుతోందన్న అభిప్రాయం బలపడుతోంది. తమన్ వ్యాఖ్యలతో ఈ అంశం ఇప్పుడు సినీ వర్గాల్లో మరోసారి పెద్ద చర్చగా మారింది.

# పాపరాజీ హంగామా వెనుక అసలు నిజం



ముంబై అంటే కేవలం బాలీవుడ్ సినిమా హంగామా మాత్రమే కాదు, సెలబ్రిటీలను ఎక్కడికైనా వెంటాడే 'పాపరాజీ' కల్చర్ కూడా! ఏ నటుడు, నటి పబ్లిక్‌లోకి వచ్చినా, ఎయిర్‌పోర్ట్‌లో కనిపించినా, వారిని వెంబడించి ఫోటోలు, వీడియోలు తీయడం అక్కడ సర్వసాధారణం. ఈ హడావిడి చూసిన నెటిజన్లు 'వామ్మో ఈ సెలబ్రిటీలకు ఇంత క్రేజ్ ఉందా!' అని ఆశ్చర్యపోతుంటారు. అయితే, ఈ పాపరాజీ హంగామా వెనుక ఉన్న ఒక షాకింగ్ రియాలిటీని ప్రముఖ నటి ప్రియమణి బయటపెట్టి అందరినీ ఆశ్చర్యపరిచారు. డబ్బులిచ్చి నియమించుకుంటున్నారు!ముంబైలో సెలబ్రిటీలను వెంటాడే పాపరాజీల వెనుక ఉన్న అసలు కారణాన్ని ప్రియమణి ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. 'ముంబైలో సెలబ్రిటీలు తమకు పబ్లిసిటీ పెంచుకోవడం కోసం, ఆయా పాపరాజీలను డబ్బులు ఇచ్చి మరీ నియమించుకుంటారు!' అంటూ ప్రియమణి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీస్తున్నాయి. సినిమా ప్రమోషన్స్, సోషల్ మీడియాలో తమ ఉనికిని పెంచుకోవడం కోసం స్టార్స్ ఈ 'పెయిడ్ పాపరాజీ' ట్రెండ్‌ను నడుపుతున్నా రనేది ఆమె అభిప్రాయం.బర్త్‌డే సర్‌ప్రైజ్ ట్రెండ్‌లో రుక్మిణి వసంత్ ప్రియమణి వ్యాఖ్యలు నిజమో కాదో పక్కన పెడితే, ఇటీవల పాపరాజీలు సెలబ్రిటీలతో మరింత ప్రత్యేకమైన అనుబంధాన్ని పెంచుకుంటున్నారు. పబ్లిక్ ప్లేస్‌లలో సెలబ్రిటీలకు సడన్ బర్త్ డే సర్‌ప్రైజ్‌లు ఇవ్వడం ఇప్పుడు కొత్త ట్రెండ్‌గా మారింది. మొన్నామధ్య ముంబై ఎయిర్‌పోర్ట్‌లో హీరోయిన్ పూజా హెగ్డే పుట్టినరోజు సందర్భంగా పాపరాజీలు ఆమె చేత కేక్ కట్ చేయించిన విషయం తెలిసిందే. ఆ సర్ ప్రైజ్‌కు పూజా ఉప్పొంగిపోయింది. తాజాగా ఈ జాబితాలో చేరిన నటి రుక్మిణి వసంత్.యంగ్ టైగర్ ఎన్టీఆర్‌తో కలిసి 'డ్రాగన్' (వర్కింగ్ టైటిల్) అనే భారీ ప్రాజెక్టులో నటిస్తున్న రుక్మిణి వసంత్.. 'కాంతార చాప్టర్-1' లో యువరాణి పాత్రలో నటించి దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల పుట్టినరోజు జరుపుకున్న రుక్మిణిని ముంబైలోని బాంద్రాలో కలిసిన పాపరాజీలు హఠాత్తుగా కేక్ తీసుకొచ్చి ఆమె చేత కట్ చేయించారు. ఈ సర్‌ప్రైజ్‌కు మురిసిపోయిన రుక్మిణి వారికి ధన్యవాదాలు తెలిపింది. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రియమణి వ్యాఖ్యలు ఏమైనప్పటికీ, పాపరాజీల సడన్ బర్త్‌డే సర్‌ప్రైజ్‌ల ట్రెండ్ మాత్రం సెలబ్రిటీలకు మరింత పాపులారిటీని తెచ్చిపెడుతోంది అనడంలో సందేహం లేదు.

# నాన్న నాన్న నాన్న నీ మనసెంత మంచిదో నాన్న




బిగ్ బాస్ సీజన్ మరో వారంలో ముగిసిపోనుంది. ప్రస్తుతం చివరి వారం బిగ్ బాస్ ఎపిసోడ్ మొదలైంది.. నిన్నటి ఎపిసోడ్ లో భరణి ఎలిమినేషన్ జరిగింది. దాంతో హౌస్ లో టాప్ 5 మిగిలారు. భరణి ఎలిమినేట్ అవ్వడంతో హౌస్ లో ఐదుగురు మిగిలారు.. ఇమ్మాన్యుయేల్, తనూజ, డీమన్ పవన్, కళ్యాణ్, సంజన టాప్ 5లో ఉన్నారు. ఇక గతవారం డబుల్ ఎలిమినేషన్ జరిగింది. ఇద్దరు బెస్ట్ ఫ్రెండ్స్ ను ఎలిమినేట్ చేసి హౌస్ నుంచి పంపించేశారు. శనివారం జరిగిన ఎపిసోడ్ లో సుమన్ శెట్టి హౌస్ నుంచి బయటకు వచ్చేశారు. అలాగే ఆదివారం భరణి ఎలిమినేట్ అయ్యాడు.హౌస్ నుంచి భరణి ఎలిమినేట్ అవ్వడంతో తనూజ షాక్ అయ్యింది. హౌస్ లో నాన్న, నాన్న అంటూ భరణి చుట్టూ తిరిగిన తనూజ.. భరణి ఎలిమినేట్ అనగానే అతని కాళ్లమీద పడిపోయింది. ఇక ఇమ్మాన్యుయేల్ ఆనందంతో చప్పట్లు కొట్టాడు. నా వల్ల ఎవరైనా ఇబ్బంది పడితే క్షమించండి.. నేనూ టాప్ 5లో ఉండాలని కోరుకున్నాను. బట్ మీరు టాప్ 5కి అర్హులే. మీ అందరికీ ఆల్ ది బెస్ట్ అని బయటకు వచ్చేశాడు. కాళ్లమీద పడ్డ తనుజను ఆశీర్వదించాడు భరణి.. మీరు అనుకున్నది సాధించే వస్తాను బయటకి. మీకు, మా నాన్నకి అదే చెప్తున్నా అని ఎమోషనల్ అయ్యింది తనూజ.ఇక హౌస్ నుంచి స్టేజ్ పైకి వచ్చిన భరణికి తన జర్నీని చూపించారు నాగ్. ఆ జర్నీ వీడియోలో తనూజ, దివ్య, సుమన్ శెట్టి తప్ప ఎవ్వరూ లేరు. ఆతర్వాత ఒకొక్కరి గురించి చెప్పాడు భరణి. ఇమ్మానుయేల్ తో నాలుగు వారాలు బాగానే ఉన్నాను.. మధ్యలో కాస్త గ్యాప్ వచ్చింది కానీ.. అతనిపై నాకు ఎలాంటి దురుద్దేశం లేదని చెప్పాడు భరణి, కళ్యాణ్ పడాల.. కప్ కొట్టే సామర్థ్యం ఉంది. ఆల్ ది బెస్ట్ అన్నాడు భరణి. సంజనా గారు కూడా.. ఫైటింగ్ స్పిరిట్ ఉంది కాబట్టే అక్కడున్నారు. డెమాన్ పవన్.. చాలా స్ట్రాంగ్. అతని డ్రీమ్స్ తీరాలని కోరుకుంటున్నా.. అని చెప్పుకొచ్చాడు భరణి. తనూజా నీ ఫ్యూచర్ బాగుండాలి. నీ పెళ్లికి నన్ను పిలు. తప్పకుండా వస్తాను. నువ్వు ట్రోఫీ ఎత్తాలి అని తెలిపాడు. ఇక ఆదివారం నాడు గ్రాండ్ ఫినాలే జరగబోతుంది. మరి ఎవరు విన్నర్ అవుతారో చూడాలి

# చీరలో అందంగా అనసూయ



అందాల ముద్దుగుమ్మ అనసూయ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ బ్యూటీ యాంకర్‌గా బుల్లితెరపైకి అడుగు పెట్టి ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాల్లో కీలక పాత్రల్లో నటిస్తూ, అందరిచే ప్రశంసలు అందుకుంది. జబర్దస్త్ షో ద్వారా మంచి పాపులారిటీ సంపాదించుకొని, సిల్వర్ స్క్రీన్ పై సందడి చేస్తుంది.యాంకర్‌గా బుల్లితెరపై సందడి చేసి తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్న చిన్నది అనసూయ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన అందచందాలతో ఈ ముద్దుగుమ్మ ప్రతి ఒక్కరి మనసు దోచుకుంది. తన క్యూట్ నెస్‌తో అందరినీ ఆకట్టుకుంది.యాంకర్‌గా బుల్లితెరపై సందడి చేసి తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్న చిన్నది అనసూయ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన అందచందాలతో ఈ ముద్దుగుమ్మ ప్రతి ఒక్కరి మనసు దోచుకుంది. తన క్యూట్ నెస్‌తో అందరినీ ఆకట్టుకుంది.యాంకర్‌గా బుల్లితెరపై సందడి చేసి తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్న చిన్నది అనసూయ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన అందచందాలతో ఈ ముద్దుగుమ్మ ప్రతి ఒక్కరి మనసు దోచుకుంది. తన క్యూట్ నెస్‌తో అందరినీ ఆకట్టుకుంది.యాంకర్‌గా బుల్లితెరపై సందడి చేసి తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్న చిన్నది అనసూయ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన అందచందాలతో ఈ ముద్దుగుమ్మ ప్రతి ఒక్కరి మనసు దోచుకుంది. తన క్యూట్ నెస్‌తో అందరినీ ఆకట్టుకుంది.అంతే కాకుండా ఈ మూవీలో రంగమ్మత్త పాత్రకు అనేక అవార్డ్స్ కూడా అందుకుంది. ఇక తర్వాత పుష్ప, పుష్ప2 వంటి భారీ చిత్రాలే కాకుండా చాలా సినిమాల్లో నటించి, మంచి ఫేమ్ సంపాదించుకుంది. చాలా సినిమాల్లో కీలక పాత్రల్లో నటించి, మెప్పించి, ప్రస్తుతం ఈ బ్యూటీ పలు షోలకు జడ్జీగా వ్యవహరిస్తుంది.అంతే కాకుండా ఈ మూవీలో రంగమ్మత్త పాత్రకు అనేక అవార్డ్స్ కూడా అందుకుంది. ఇక తర్వాత పుష్ప, పుష్ప2 వంటి భారీ చిత్రాలే కాకుండా చాలా సినిమాల్లో నటించి, మంచి ఫేమ్ సంపాదించుకుంది. చాలా సినిమాల్లో కీలక పాత్రల్లో నటించి, మెప్పించి, ప్రస్తుతం ఈ బ్యూటీ పలు షోలకు జడ్జీగా వ్యవహరిస్తుంది.క ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ అమ్మడు తాజాగా చీర కట్టులో తన అందంతో ప్రతి ఒక్కరి మనసు దోచుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ అమ్మడు తాజాగా చీర కట్టులో తన అందంతో ప్రతి ఒక్కరి మనసు దోచుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com